తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

8-1-2025 బుధవారం సంపుటి: 30 సంచిక: 341 పేజీలు: 14 వెల: 6.50









# ప్రగతి ప్రదాతకు స్వాగతం

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఇంధన, రైల్వే, రోడ్లు, ఔషధ & పారిశ్రామిక రంగాలకు సంబంధించి **రూ. 2 లక్షల కోట్లకు పైగా** విలువైన ప్రాజెక్టుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు & జాతికి అంకితం చేస్తున్న కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఈరోజు విశాఖకు విచ్చేస్తున్న...

## గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారికి

## ఆంధ్రప్రదేశ్ ప్రజలందరి తరపున స్వాగతం!... సుస్వాగతం!!

### శంకుస్థాపన ప్రాజెక్టులు - అంచనా వ్యయం




పూడిమడక దగ్గర NTPC గ్రీన్ హైడ్రోజన్ హబ్
రూ. 1,85,000 కోట్లు



విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాన కార్యాలయ నిర్మాణం - రూ. 149 కోట్లు



రోడ్ల నిర్మాణం/విస్తరణ (10 ప్రాజెక్టులు)
రూ. 4,593 కోట్లు




కృష్ణపట్నం పారిశ్రామిక పార్క్
రూ. 2,139 కోట్లు

### ప్రారంభోత్సవం/జాతికి అంకితం



6 రైల్వే ప్రాజెక్టులు
రూ. 6,028 కోట్లు



నక్కపల్లి దగ్గర బల్క్ డ్రగ్ పార్క్
రూ. 1,877 కోట్లు



234.28 కి.మీ.ల రోడ్లు (7 ప్రాజెక్టులు)
రూ. 3,044 కోట్లు




323 కి.మీ.ల - 3 రైల్వే లైన్లు (2 రాయలసీమ ప్రాజెక్టులు)
రూ. 5,718 కోట్లు

**సాయంత్రం 4:45 గంటలకు**

విశాఖపట్నంలోని వేంకటాద్రి వంటిల్లు రెస్టారెంట్ నుండి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల వరకు **రోడ్ షో**

**సాయంత్రం 5:30 గంటలకు**

ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో **భారీ బహిరంగ సభ**



**ప్రగతి బాటలో కలిసి నడుద్దాం... స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలను చేరుకుందాం**

8-1pg2exHMNWJQE.qxd:8-1pg2exHMNWJQE.qxd 1/1/02 7:22 AM Page 1





మంగళవారం ఇంటర్మీడియట్, ఉన్నత విద్యపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి నారా లోకేష్

# పుస్తకాల బరువు తగ్గించండి..నాణ్యత పెంచండి!

## రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** పాఠశాల విద్య స్థాయిలో బాలలకు పుస్తకాల భారం తగ్గించి నాణ్యత పెంచేలా నూతన పాఠ్య ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. 2025-26 విద్యాసంవత్సరంలో కెజి నుంచి పిజివరకు పాఠ్యప్రణాళిక సమూల ప్రక్షాళనపై పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, ఉన్నత విద్య శాఖాధికారులతో మంత్రి లోకేష్ ఉండవల్లి నివాసంలో 4గంటలకుపైగా సుదీర్ఘంగా సమీక్షించారు. ఎపి మోడల్ ఎడ్యుకేషన్ లక్ష్యాలకనుగుణంగా సంస్కరణలు చేపట్టాలని అన్నారు. యూనివర్సిటీల్లో క్యూ ఎస్ వరల్డ్ ర్యాంకింగ్స్ లక్ష్యంగా, క్రెడిట్ ఫ్రేమ్ వర్క్, ఇంటర్న్ షిప్ లు ఉండాలన్నారు. యూనివర్సిటీల విసిల నియామకంలో అకడమిక్ ఎచీవ్ మెంట్స్, కరిక్యులమ్ డెవలప్ మెంట్, ఫైనాన్షియల్ ప్లానింగ్, ఇంటర్నేషనల్ కొలాబరేషన్ స్ట్రాటజీ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో ఏర్పాటయ్యే అడ్వయిజరీ కౌన్సిల్ సభ్యుల ఎంపికలో విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, స్టేక్ హోల్డర్లు, పాలసీ ఎక్స్ పర్ట్స్, రీసెర్చి నిపుణులకు స్థానం కల్పించాలన్నారు. విసిలు, అడ్వయిజరీ కౌన్సిల్ నియామకాలను మార్చినాటికి పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కరిక్యులమ్ రీస్ట్రక్చర్ సమయంలో సమర్థ ప్లాట్ ఫాం సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.

వర్సిటీల్లో హాస్టళ్ల పనితీరును మెరుగుపర్చేందుకు వెబ్ బేస్డ్ మెనూ, సజెషన్ బాక్సులను ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఎఐ యూనివర్సిటీ, ఇన్నోవేషన్ యూనివర్సిటీ, ఐఐయుఎల్ఇఆర్ ల ఏర్పాటుపై చర్చ జరిగింది. యూనివర్సిటీల్లో ప్రస్తుతం 36శాతంగా ఉన్న గ్రాస్ ఎన్ రోల్ మెంట్ రేషియను 50శాతానికి పెంచేలా చర్యలు చేపట్టాలని, చెలెనింగ్ స్కాలర్ షిప్ లకోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల నుంచి విద్యార్థులను ఎంపికచేయాలని అన్నారు. ఇంటర్మీడియట్ లో అకడమిక్ రోడ్ మ్యాప్, రివైజ్డ్ సిలబస్ - టెక్స్ట్ బుక్స్, అకడమి క్యాలండర్ రూపకల్పన న్యూ సబ్జెక్ట్ కాంబినేషన్, మార్కింగ్ ప్యాట్రన్ పై మంత్రి లోకేష్ సమీక్షించారు. ఇంటర్మీడియట్ విద్యలో గత పదేళ్లుగా ఎటువంటి సంస్కరణలు చేపట్టలేదన్నారు. మ్యాథ్స్ లో ఒకే పేపర్, బాటనీ, జువాలజీలు కలిపి ఒకేపేపర్ ఉండేలా మార్పులు చేయడంపై చర్చ సాగింది.

అదేవిధంగా సిబిఎస్ఇలో మాదిరి ఇంటర్నల్ మార్కుల విధానం అమలుపై చర్చించారు. అదేవిధంగా ప్రిఫైనల్ ఎగ్జామ్స్ ను జనవరికల్లా పూర్తిచేసేలా క్యాలండర్ రూపొందించాలన్నారు. సంస్కరణలు తెచ్చేటప్పుడు రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటుచేసి విద్యారంగ నిపుణులు, ప్రజాప్రజాప్రతినిధులు, అధ్యాపకులు, తల్లిదండ్రుల సలహాలు, సూచనలు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. స్కూలు ఎడ్యుకేషన్ లో ఇప్పటివరకు అమలుచేస్తున్న ఒఎంఆర్ షీట్స్ ద్వారా కాకుండా డిజిటల్ ఎసెస్ మెంట్ విధానం అమలుకు అవకాశాలపై మంత్రి లోకేష్ సమీక్షించారు.

దీనివల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత పెరగడమేగాక ఖర్చు కూడా తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. జిఓ నెం. 117కు ప్రత్యామ్నాయం విషయంలో ఎమ్మెల్యేలు, స్కూలు మేనేజ్ మెంట్ కమిటీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.

ప్లేస్కూలు పాలసీపై కూడా సమావేశంలో చర్చసాగింది. పాఠ్యాంశాల్లో నైతికవిలువల అంశాలను ప్రవేశపెట్టడంతోపాటు సెమిస్టర్ వైజ్ గా వేర్వేరు టెక్స్ట్ బుక్స్ కాకుండా ఒకే పుస్తకాలు రెండుసెమిస్టర్ల పాఠ్యాంశాలు ఉండేలా రూపొందించే అంశాన్ని పరిశీలించాలన్నారు. దీనివల్ల పాఠశాల విద్యార్థులకు పుస్తకాల భారం తగ్గించవచ్చని సూచించారు.

ఎటువంటి విమర్శలకు తావీయకుండా పారదర్శకంగా డిఎస్సీని నిర్వహించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల విషయంలో విధివిధానాలపై సమావేశంలో చర్చించారు.

ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర పాఠశాల, ఉన్నత విద్య కార్యదర్శి కోన శశిధర్, కాలేజి ఎడ్యుకేషన్ డైరక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరక్టర్ కృతికా శుక్లా, పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు, ఉన్నత విద్యామండలి చైర్మన్ కొత్త మధుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులూ! తప్పు చేయొద్దు

>> సోమశిల, కండలేరు జలాశయాలకు సైతం నీరు చేరుతుందన్నారు. తద్వారా రాష్ట్రంలో కరువు ఉ ండదని పేర్కొ న్నారు. ఒకప్పటి కరువు ప్రాంతంగా ఉన్న అనంతపురం నేడు కోనసీమ కంటే మెరుగ్గా ఉందని చెప్పారు.

**పార్టీకి సేవ చేసిన వారికే పదవులు :** తెలుగుదేశం పార్టీకి సేవ చేసిన వారికే తాను పదవులు కేటా యిస్తానని సిఎం చంద్రబాబునాయుడు సుస్పష్టం చేశారు. కార్యకర్తలకు ఆమోదయోగ్యమైన వారికే ప్రాధాన్యత ఇస్తామన్నారు.పార్టీకోసం కష్టపడిన కార్యకర్తలకు న్యాయం చేయడం తన బాధ్యత అన్నారు. పార్టీ పరంగా క్యాబ్స్ విధానం అమలు చేశామని వారిలో బాగా పనిచేసిన వారికి తగు గుర్తింపు ఇవ్వడంతో పాటు కార్యకర్తలు ఆర్థికంగా బలోపేతం చెంది పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తెలుగుదేశంపార్టీ చరిత్రలో తొలిసారి కోటి సభ్యత్వాలు తీసు కు న్నారన్నారు.వీరందరికీ 5లక్షల రూపాయల భీమా సౌకర్య ం కల్పించినట్లు తెలిపారు. తాను కూడా పార్టీ అధినేతగా ఓ పక్కపార్టీని,మరోపక్క ముఖ్యమంత్రిగా పాలనను బ్యాలెన్స్ చేస్తున్నానని పేర్కొన్నారు.

**ప్రజలు ప్రయోగాలు చేయరాదు :**

రాష్ట్ర ప్రజలు బాగా పనిచేసే నాయకుడిని అట్టిపెట్టుకోవాలని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. అలా కాకుండా ప్రయోగాలు చేయరాదని సూచించారు. ప్రజలు ప్రయోగం చేసాక వైఎస్సార్సీ పాలనలో ఎలా విధ్వంసం జరిగిందో చూశారన్నారు. గుజరాత్, హర్యానా, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలలో రెండుసార్లు ముఖ్యమంత్రులను, దేశ ప్రధాని మోడీని సైతం ప్రజలు మూడోసారి గెలిపించారని గుర్తు చేశారు.

**కుప్పంపై ప్రత్యేక బాధ్యత :**

ఎనిమిదిసార్లు తనను గెలిపించిన కుప్పంపై తనకు ప్రత్యేక బాధ్యత ఉందని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. కుప్పాన్ని దేశంలోనే మోడల్ చేయాలనేది తన లక్ష్యమన్నారు.కుప్పం అభివృద్ధికి విజన్ 2029కు శ్రీకారం చుట్టామన్నారు. కుప్పం ప్రజల సమస్యల పరిష్కారంకై జన నాయకుడు పోర్టల్‌కు శ్రీకారం చుట్టామన్నారు. ప్రజలు, కార్యకర్తలు, నేతలు ఎవరైనా సరే ఈ పోర్టల్‌కు సమస్యలు తీసుకొస్తే నమోదు చేసుకుని ఏ అర్జీని ఎన్నిరోజుల్లో పరిష్కరిస్తామో చెప్పేలా టెక్నాలజీ ద్వారా వినూత్నంగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. తాము చేయగలిగిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. కుప్పం ప్రజలకు విద్య, ఆరోగ్యంకై సాయం అందిస్తున్నామన్నారు. ప్రతి కుటుంబంతోను మంచి సంబంధాలు పెట్టుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై పార్టీల వివక్షత చూపమని స్పష్టం చేశారు. సమావేశంలో ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, చిత్తూరు ఎంపి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు,ఆర్టీసీవైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేత డా॥ సురేష్‌బాబు పాల్గొన్నారు.

# 'కృత్రిమ మేథ'లో కోటిమందికి శిక్షణ

>>ఇచ్చే శిక్షణ అడ్వాంటేజ్ ఇండియా పథకంలో రెండో విడతగా ఉంటుందని సత్యానాదెళ్ల స్పష్టం చేసారు. గత ఏడాదే కంపెనీ అడ్వాంటేజ్‌ను ప్రారంభించింది. 20 లక్షలమందికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై 2025 కల్లా శిక్షణ ఇచ్చే లక్ష్యంతో ఈ సీనకంప్రారంభించింది. ఇప్పటివరకూ 2.4 మిలియన్లమందికి శిక్షణ పూర్తిచేసామని, మిగిలినవారికి కూడా ఏడాదిలోపే శిక్షణ పూర్తిచేస్తామన్నారు. 65 శాతం శిక్షణ పొందినవారు మహిలలే ఉన్నారని, 74శాతం రెండు,మూడోశ్రేణి నగరాలనుంచే వచ్చారన్నారు. భారత్‌లోని డేటాసెంటర్లలో మైక్రోసాఫ్ట్ క్లౌడ్, ఎఐ ఇన్‌ఫ్రాను అభివృద్ధిచేస్తుందని, మొత్తం మూడు డేటాసెంటర్ రీజియన్లు ఉన్నాయని 2026 నాటికి నాలుగో కేంద్రం కూడా వాడుకలోకి వస్తుందన్నారు.దేశడిమాండ్‌ను బట్టి కంపెనీ ఎఐ కంప్యూటింగ్ వ్యవస్థను కూడా అభివృద్ధి చేస్తున్న దన్నారు. గిట్‌హబ్ ప్లాట్‌ఫామ్‌పై మాట్లాడుతూ ఈ హబ్‌లో 2028 నాటికి అతిపెద్ద డెవలపర్ కమ్యూనిటీని ఏర్పాటుచేసుకుంటామన్నారు. జెన్‌ఎఐ ప్రాజెక్టులు ఇప్పటివరకూ 30,594ప్రాజెక్టులకు సేవలందించామని,అమెరికా తర్వాత భారత్ మాకు అతిపెద్దప్రాజెక్టులున్న దేశం అని సత్యనాదెళ్ల అన్నారు.

# 10 నుంచి 19దాకా బడులకు సెలవులు

>> ఇతరకార్యక్రమాల హుషారు వాతావరణం ఉంటుంది.దేవాలయాలన్ని భక్తజనంతో కోలాహలం ఉంటాయి.ఊరూ, వాడా పండుగ సందడి కన్పిస్తుంది.ఈ వాతావరణంలో స్కూల్ పిల్లలు తన్మయం చెందుతారు.అందుకే సంక్రాంతి శెలవుల కోసం ఎదురు చేసారు.అయితే ఈ ఏడాది సంక్రాంతి 10 రోజుల సెలవులు ఇచ్చారని,అందులో సాధారణ శెలువులున్నాయని విద్యార్దులు అంటున్నారు.వీటిని మరో రెండు,మూడు రోజులు పెంచాలని విద్యార్ది సంఘాలు కోరుతున్నాయి.మరో పక్క ఈ నెల 20న బడులు తెరుచుకుంటాయి.2025 విద్యా సంవత్సరం సెలవుల జాబితాను ఎస్సీఈఆర్టీ డైరక్టర్ కృష్ణారెడ్డి ఇటీవలే విడుదల చేశారు. ఆ ప్రకారం 2025లో మొత్తం 23 సాధారణ, 21 ఆప్షనల్ (ఐచ్చిక) సెలవులు ఉన్నాయి. అవన్నీ కలిపితే మెత్తం ఈ ఏడాది 44 రోజులు సెలవులు రానున్నాయి. ఇదిలా ఉంటే ప్రభుత్వం ప్రకటించిన సెలవుల్లో 4 ఆదివారం కావడం గమనార్హం. గణతంత్ర్య దినోత్సవంతో పాటు ఉగాది, శ్రీరామనవమి, మొహ్రరం పండుగలు ఆదివారం వస్తుండడం విశేషం.



టిబెట్ సరిహద్దులో నేలమట్టమైన నిర్మాణాలు

# నేపాల్-టిబెట్ సరిహద్దులో వణికించిన భూకంపం

**కఠ్మాండు, జనవరి 7:** హిమాలయ దేశాలు నేపాల్-టిబెట్ సరిహద్దులను భారీ భూకంపం వణికించింది. మంగళవారం ఉదయం ఇక్కడ 7.1 తీవ్రతతో సంభవించిన భూకంపంలో మృతుల సంఖ్య అంత కంతకూ పెరుగుతోంది. ఈ విపత్తు కారణంగా టిబెట్‌లో ఇప్పటివరకు కనీసం 126 మంది మరణించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు చైనా అధికారిక మీడియా వెల్లడించింది. మరో 130 మంది గాయపడినట్లు తెలిపింది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. నేపాల్-టిబెట్ సరిహద్దుకు 93 కిమీ దూరంలో ఉన్న లబుచె ప్రాంతంలో మంగళవారం ఉదయం 6.35 గంటలకు ఈ భూకంపం సంభవించింది. టిబెట్‌లోని షిజాంగ్‌లో 10 కిమీ లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు నేపాల్ అధికారులు వెల్లడించారు. కొన్ని క్షణాలుపాటు తీవ్రస్థాయిలో ప్రకంపనలు రావడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు.ఈ భూకంపం తర్వాత టిబెట్ రీజియన్‌లో మరో రెండుసార్లు ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. వీటి తీవ్రత 4.7, 4.9గా నమోదనట్లు అధికారులు వెల్లడించారు. భూకంప కేంద్రం ఉన్న టిబెట్ ప్రాంతంలో పలు భవనాలు నేలమట్టమయ్యాయి. శిథిలాల కింద పలువురు చిక్కుకున్నట్లు సమాచారం. ఈ ప్రకంపనల ప్రభావం భారత్‌లోని ఉత్తరాది రాష్ట్రాలపైనా కనిపించింది. ఢిల్లీ-ఎన్‌సిఆర్, పశ్చిమబెంగాల్, బీహార్‌సహా పలు ప్రాంతాల్లో భూమి కంపించినట్లు సమాచారం. అటు చైనా, భూటాన్, బంగ్లాదేశ్‌లోని పలు ప్రాంతాల్లోనూ ప్రకంపనలు సంభవించాయి.చైనాలో భూకంప తీవ్రత 6.8గా నమోదయింది. నేపాల్‌లో భారీ భూకంపాలు తరచూసంభవిస్తాయి. 2015ఏప్రిల్‌లో ఇక్కడ 7.8 తీవ్రతతో సంభవించిన భూకంపం కారణంగా సుమారు 9 వేలమందిప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుత భూకంప తీవ్రత రిక్టర్‌స్కేలుపై 7.1గా ఉందని అమెరికా జియాలాజికల్‌సర్వే సెంటర్ వెల్లడించింది. భూకంపం ఉదయం స్థానిక కాలమానంప్రకారం 9.5 గంటలకు సంభవించింది. 6.2 మైళ్లలోతున వచ్చిందని అంచనావేసారు. నేపాల్ రాజధాని ఖాట్మండుతోపాటు ఉత్తరభారతావనిలోని పలు ప్రాంతాల్లోప్రత్యేకించి బీహార్‌లోపలు ప్రాంతాలు వణికాయి. బీహార్‌లోని పాట్నా, మధుబని, షియోహార్, ముంగేర్, సమస్తిపూర్, ముజఫరాపూర్, కటిహార్, దర్భంగా, పశ్చిమ చెంపారన్, తూర్పు చంపారన్, మరికొన్ని జిల్లాలో భారత్‌నేపాల్ సరిహద్దుల్లో ఉన్న ప్రాంతాల్లో తీవ్రస్థాయి ప్రకంపనలు సంభవించాయి. ప్రత్యేకించి కతిహార్, పూర్నియా, షియోహార్, దర్భంగా సమస్తిపూర్‌లలోని ప్రజలు వీధుల్లోకి పరుగులు తీసారు. ఎవరెస్ట్ పర్వత ప్రాంతాలకు సంబందించి ఉన్న టిబెట్‌ప్రాంతంలోని అత్యున్నతస్థాయిలో ఇక్కడ 62 వేలమంది నివసిస్తున్నారు. ఇది చైనావైపునకు ఉంది. మంగళవారం సంభవించిన భూకంపం 200 కిలోమీటర్లమేర ప్రభావంచూపించింది. ఈభూకంపంపై చైనా అద్యక్షుడు జిన్‌పింగ్ పూర్తిస్థాయిలో అన్వేషణ, రక్షణ చర్యలు జరగాలని ఆదేశించారు.

# నేడు ప్రధాని మోడీ విశాఖకు రాక

>> విశాఖ విమానాశ్రయానికి చేరుకొని రాత్రి 7.15గంటలకు విశాఖ నుండి విమానంలో భువనేశ్వర్ బయలుదేరి వెళతారని సీఎస్ పేర్కొన్నారు.విశాఖలో సుమారు 3గంటల పాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని ముఖ్యంగా వెంకటాద్రి వంటిళ్ళు రెస్టారెంగ్ ప్రాంతం నుండి సుమారు కిలోమీటర్ పొడవునా రోడ్డుషోలో పాల్గొని ఆం ధ్రా యూనివర్సిటి ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన సభావేదిక వరకు చేరుకుంటారని సిఎస్ తెలిపారు.అక్కడినుండే వర్చువల్‌గా విశాఖపట్నం రైల్వే జోన్ ప్రధాన కేంద్రం సహా పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ హబ్,నక్కపల్లి బల్క్ డ్రగ్ పారు ్క,కృష్ణపట్నం ఇండస్ట్రియల్ నోడ్,గుంటూరు-బిబినగర్, గుత్తి -పెండేకళ్ళు రైల్వే లైన్ల డబ్లింగ్ పనులకు ప్రధాని శంకుస్థాపన చేస్తారన్నారు.16వ నంబర్ జాతీయ రహదారిలో చిలకలూరిపేట 6లైన్ల బైపాస్‌ను జాతికి అంకితం చేయడంతోపాటు పలుజాతీయ రహదార్లు,రైల్వే లైన్లను వర్చువల్‌గా ప్రారంభించడం జరుగుతుందని సిఎస్ విజయానంద్ వెల్లడించారు.వీడియో సమావేశంలో వర్చువల్‌గా పాల్గొన్న డిజిపి ద్వారకా తిరుమల రావు మాట్లాడుతూ ప్రధాని పర్యటనకు సంబంధించి ఎస్పీజి సమన్వయంతో పోలీసు శాఖ తరపున కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు ్ల చేస్తున్నట్లు వివరించారు.విశాఖపట ్నం జిల్లా కలెక్టర్ హరీంద్రప్రసాద్ వర్చువల ్‌గా పాల్గొని మాట్లాడుతూ విశాఖనగరంలో ప్రధాని రోడ్డు షోలో సుమారు 80వేల మంది పాల్గొనేలా ఏర్పాటుచేసు ్తన్నట్లు తెలిపారు.అదేవిధంగా సభలో లక్షా 80వేల మంది పాల్గొనేలా ఏరా ్పట్లు చేస్తున్నట్లు వివరించారు.విశాఖ పోలీస్ కమీషనర్ ఎస్.బాగ్చి మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యల తలెత్తకుండా వివిధ ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు.సమావేశంలో రాష్ట్ర సాధారణ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్, ఇంటెలి జన్స్ ఐజి పిహెచ్‌డి రామకృష్ణ పాల్గొనగా వర్చువల్‌గా పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/01/2025
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:28
1st Prize Rs.100000/- 769407
2nd Prize Rs.7000/- 02059
3rd Prize Rs.3500/-
07088 16968 18114 18663 45664
46873 57778 78346 82667 83060
4th Prize Rs.200/-
1819 2459 2831 3721 4523
5588 7171 8957 9154 9892
5th Prize Rs.100/-
0810 1193 1562 5052 5574
6306 6784 7960 8428 8474
6th Prize Rs.50/-
0162 1563 4345 5598 7439 9183
0171 1836 4392 5783 7499 9219
0176 1948 4439 5822 7537 9295
0181 2150 4502 5843 7553 9421
0182 2159 4515 6003 7901 9438
0277 2541 4598 6212 7907 9454
0382 2702 4614 6255 7924 9518
0716 2857 4738 6345 8033 9639
0767 2924 4896 6428 8044 9680
0783 2945 4938 6664 8087 9710
0831 3115 4969 6748 8127 9723
1042 3295 5180 6756 8142 9792
1290 3401 5221 6757 8691 9805
1411 3515 5242 6822 8699 9904
1421 3591 5301 7028 8733 9973
1480 3642 5329 7210 8811
1560 3752 5490 7265 8894

SINGAM SERIES Dr No:28
1st Prize Rs.100000/- 735130
2nd Prize Rs.7000/- 68879
3rd Prize Rs.3500/-
03418 04283 16417 19558 28495
48421 55873 71827 81619 93396
4th Prize Rs.200/-
0547 1633 2520 3047 4071
5268 6132 8549 9525 9686
5th Prize Rs.100/-
0186 0574 1051 3915 4344
4365 4579 6900 7344 9783
6th Prize Rs.50/-
0085 1281 3206 4609 6268 8337
0165 1364 3370 4711 6284 8354
0259 1413 3521 4986 6322 8419
0338 1461 3563 5146 6484 8576
0369 1498 3760 5181 6603 8842
0416 1602 3788 5206 6680 9038
0451 1656 3819 5290 6875 9049
0476 1750 3837 5637 6908 9064
0504 1887 3879 5713 7311 9142
0759 1896 3966 5739 7376 9201
0847 2242 4021 5743 7459 9249
0852 2552 4087 5866 7846 9347
0856 2606 4092 5912 7948 9487
0985 2654 4176 6116 7964 9875
1023 2769 4264 6128 7974 9889
1122 3169 4339 6187 8035
1171 3174 4511 6236 8064

KUIL SERIES Dr No:28
1st Prize Rs.100000/- 339162
2nd Prize Rs.7000/- 00356
3rd Prize Rs.3500/-
33137 43444 44967 46054 54382
65819 70981 79886 90070 93206
4th Prize Rs.200/-
0014 0952 1130 1182 1234
1299 3064 3364 4979 5417
5th Prize Rs.100/-
0005 1712 2346 4817 4944
6306 6310 7457 8301 8777
6th Prize Rs.50/-
0139 1691 3171 4847 6241 8367
0239 1694 3201 4916 6319 8729
0317 1795 3384 4989 6779 8762
0495 1837 3433 4994 6845 8960
0535 1869 3596 5047 6855 9102
0555 1969 3617 5061 6859 9126
0703 2312 3747 5115 6972 9198
0744 2500 3882 5157 7119 9334
0835 2581 4075 5206 7131 9582
0908 2627 4100 5299 7501 9591
0956 2635 4132 5307 7615 9669
1122 2646 4154 5397 7683 9757
1345 2689 4424 5457 7871 9812
1558 2882 4450 5625 8030 9856
1634 2980 4465 5878 8079 9906
1655 3125 4501 5880 8197
1656 3145 4523 6045 8223

ROSA SERIES Dr No:28
1st Prize Rs.100000/- 477240
2nd Prize Rs.7000/- 71767
3rd Prize Rs.3500/-
03562 10650 17251 26452 27539
49528 58308 72190 90261 93710
4th Prize Rs.200/-
0456 1102 3096 3545 4874
5033 5535 5729 6746 7659
5th Prize Rs.100/-
0823 2608 2684 3856 5582
7198 7664 8860 9658 9740
6th Prize Rs.50/-
0108 1973 3732 5688 6936 8311
0137 2082 3769 5749 6957 8318
0174 2157 3791 5806 6964 8341
0277 2244 3915 5885 7224 8560
0352 2524 3943 6021 7256 8572
0494 2537 4061 6026 7303 8669
0495 2658 4155 6041 7391 8992
0626 2758 4379 6060 7418 9321
0940 2864 4475 6064 7519 9484
1287 3006 4651 6113 7533 9592
1448 3287 4784 6131 7572 9651
1520 3291 5068 6139 7583 9690
1562 3295 5104 6211 7668 9710
1674 3484 5110 6244 7839 9782
1825 3616 5223 6340 7871 9944
1848 3628 5300 6501 8109
1874 3722 5660 6755 8200

DEAR SERIES Dr No:28
1st Prize Rs.100000/- 982462
2nd Prize Rs.7000/- 81629
3rd Prize Rs.3500/-
05026 29494 38104 38282 43442
66186 78028 85739 99135 99572
4th Prize Rs.200/-
0184 1111 1727 4003 4877
7135 7143 7408 7455 9529
5th Prize Rs.100/-
0046 3061 3671 3810 4074
6054 7973 7985 8075 8498
6th Prize Rs.50/-
0121 1967 3403 5139 7108 8904
0231 2079 3510 5147 7112 8948
0264 2130 3634 5184 7173 8958
0551 2222 3893 5236 7252 9019
0590 2434 4036 5467 7485 9198
0681 2436 4106 5503 7569 9242
0725 2507 4119 5552 7807 9385
0800 2520 4145 5724 7832 9422
0871 2622 4155 5750 7964 9534
0931 2804 4182 5844 7968 9540
0942 2855 4233 5963 8292 9605
1140 2914 4330 6245 8473 9612
1266 2958 4503 6538 8516 9726
1415 3099 4813 6680 8537 9982
1518 3105 4890 6797 8592 9988
1552 3172 4993 6805 8765
1564 3186 5030 6989 8791

THANGAM SERIES Dr No:28
1st Prize Rs.100000/- 314747
2nd Prize Rs.7000/- 50374
3rd Prize Rs.3500/-
05344 39965 43199 47362 73866
76413 79000 79195 89217 90241
4th Prize Rs.200/-
1657 1890 3000 3513 4915
5708 7690 8254 9107 9753
5th Prize Rs.100/-
0857 1231 2223 3672 3821
4831 5202 5358 7814 9689
6th Prize Rs.50/-
0103 1206 3552 4903 6402 7970
0208 1278 3585 4905 6460 7981
0273 1348 3942 5095 6492 8053
0347 2124 4085 5125 6574 8305
0422 2486 4139 5142 6684 8406
0446 2596 4225 5194 6732 8416
0470 2667 4315 5546 6803 8590
0512 2752 4378 5717 6816 8632
0552 3017 4404 5727 7033 9102
0554 3094 4436 5804 7288 9114
0612 3131 4537 6039 7289 9176
0805 3198 4588 6131 7291 9563
0919 3298 4596 6225 7454 9755
1020 3351 4654 6281 7701 9862
1069 3358 4666 6297 7719 9945
1134 3433 4687 6300 7740
1165 3539 4881 6372 7759

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/01/2025
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:28
1st Prize Rs.100000/- 843266
2nd Prize Rs.7000/- 47135
3rd Prize Rs.3500/-
02094 12372 15457 49340 51366
51919 58019 64120 76495 78620
4th Prize Rs.200/-
0000 0014 0874 1589 2024
2295 3009 8115 8659 8783
5th Prize Rs.100/-
0456 0502 1309 1838 5004
5015 5978 7080 7634 9273
6th Prize Rs.50/-
0035 1492 2968 4787 6691 7880
0147 1496 3011 4885 6694 7922
0294 1542 3065 5083 6780 8028
0296 1688 3355 5159 6830 8101
0361 1736 3380 5200 6961 8262
0378 1878 3440 5491 6964 8466
0471 2013 3563 5764 7226 8469
0647 2108 3602 5821 7351 8503
0683 2116 3620 5980 7395 8624
0738 2122 3858 5992 7432 8842
0915 2202 3921 6018 7441 9016
0927 2285 3937 6033 7470 9306
1134 2365 3947 6169 7650 9351
1172 2545 4071 6244 7690 9544
1301 2587 4206 6314 7784 9947
1397 2635 4310 6507 7854
1421 2891 4628 6598 7861

NALLANERAM SERIES Dr No:28
1st Prize Rs.100000/- 465717
2nd Prize Rs.7000/- 16771
3rd Prize Rs.3500/-
08972 29797 37587 43948 66727
68493 73179 77186 79600 92879
4th Prize Rs.200/-
0705 0736 1109 1672 2838
3459 5792 6230 6602 9211
5th Prize Rs.100/-
0918 1404 2663 5333 5353
5437 5790 6353 7232 9264
6th Prize Rs.50/-
0087 2212 3715 4889 6633 8440
0178 2368 3719 4944 6969 8548
0274 2375 4075 5080 7126 8751
0356 2404 4116 5151 7148 8892
0360 2505 4297 5287 7150 8897
0565 2572 4323 5317 7151 9015
0791 2578 4356 5563 7176 9027
0978 2652 4366 5672 7375 9225
1280 2931 4383 5744 7429 9435
1415 2968 4417 6007 7440 9477
1428 2980 4434 6044 7595 9729
1439 3107 4465 6206 7617 9747
1519 3480 4496 6293 7726 9817
1615 3523 4511 6344 7872 9884
1872 3526 4584 6435 8265 9958
1888 3607 4618 6455 8325
2122 3669 4786 6552 8344

KUMARAN SERIES Dr No:28
1st Prize Rs.100000/- 136671
2nd Prize Rs.7000/- 27191
3rd Prize Rs.3500/-
09954 19233 48281 49485 59168
59430 61880 75464 78883 99091
4th Prize Rs.200/-
0815 0983 1344 1450 1785
1812 4309 6214 7882 8372
5th Prize Rs.100/-
1933 2534 5179 6270 6884
7228 7719 8794 9796 9896
6th Prize Rs.50/-
0067 1502 2699 4434 6388 8102
0109 1592 2765 4607 6410 8157
0329 1611 2924 4751 6412 8199
0438 1614 2989 4791 6502 8217
0448 1705 3100 4828 6509 8229
0522 1710 3145 5012 6717 8390
0734 1958 3165 5071 6780 8632
0774 2021 3176 5121 7072 8679
0972 2122 3245 5339 7114 8716
0986 2133 3387 5401 7141 8726
1077 2154 3472 5506 7253 8896
1105 2402 3525 5673 7317 9256
1161 2404 3603 5818 7606 9833
1235 2418 3802 6049 7757 9863
1243 2419 3862 6145 7828 9965
1348 2603 4301 6250 7976
1495 2607 4407 6334 8066

VISHNU SERIES Dr No:28
1st Prize Rs.100000/- 642294
2nd Prize Rs.7000/- 53263
3rd Prize Rs.3500/-
06239 11751 14633 38402 54142
71523 74380 83120 93338 98089
4th Prize Rs.200/-
1109 1232 2194 3197 4386
4953 6050 7735 9676 9784
5th Prize Rs.100/-
0530 1266 1473 4679 4812
5684 8755 9183 9796 9828
6th Prize Rs.50/-
0006 1205 3735 5526 6817 8420
0035 1256 3826 5870 6820 8486
0243 1269 3847 5924 6959 8571
0253 1544 4005 6043 7115 8603
0264 1549 4075 6268 7243 8606
0273 1810 4233 6287 7451 8880
0312 1815 4260 6392 7499 8887
0399 2143 4359 6433 7651 8903
0402 2349 4550 6479 7656 9024
0532 2438 4593 6538 7721 9067
0635 2853 4598 6556 7733 9094
0774 2860 4630 6587 7751 9157
0799 2929 4839 6647 7901 9229
0878 3036 5202 6658 7956 9816
1054 3046 5207 6728 8248 9951
1071 3069 5250 6749 8285
1193 3730 5472 6761 8299

SWARNALAXMI SERIES Dr No:28
1st Prize Rs.100000/- 449243
2nd Prize Rs.7000/- 84310
3rd Prize Rs.3500/-
16424 27712 38299 49682 51483
62631 73359 84946 95294 95740
4th Prize Rs.200/-
0576 1571 4916 5565 6171
6272 7063 8579 9071 9585
5th Prize Rs.100/-
0021 0462 0562 2246 3346
4189 6358 6388 8028 9100
6th Prize Rs.50/-
0107 1789 3517 5080 6826 8433
0231 1811 3569 5222 6891 8582
0245 2042 3611 5311 6897 8618
0361 2440 3613 5393 6976 8815
0410 2509 3634 5446 7059 8929
0520 2608 3805 5559 7123 9067
0566 2678 3891 5755 7148 9089
0696 2751 3977 5949 7210 9286
0702 2899 3987 6140 7321 9363
1073 2953 4449 6187 7551 9378
1163 2970 4600 6194 7575 9529
1250 2985 4612 6280 7802 9535
1311 2988 4677 6339 7929 9580
1449 3116 4770 6447 7982 9872
1731 3129 4803 6543 8182 9878
1738 3167 4950 6551 8285
1748 3263 5055 6814 8292

LION SERIES Dr No:28
1st Prize Rs.100000/- 859797
2nd Prize Rs.7000/- 61532
3rd Prize Rs.3500/-
15535 26268 37788 48227 48784
59482 72635 83686 94500 94697
4th Prize Rs.200/-
1892 2146 2909 4265 4373
5361 5455 6627 9460 9748
5th Prize Rs.100/-
1780 2147 2227 2428 4790
4853 4921 5106 7610 8353
6th Prize Rs.50/-
0033 1400 3146 4364 6779 8534
0041 1426 3156 4616 7001 8541
0194 1576 3320 4634 7018 8559
0197 1684 3495 4766 7033 8906
0247 2066 3644 5069 7080 8913
0475 2100 3663 5138 7092 9168
0503 2176 3669 5215 7414 9184
0605 2253 3675 5317 7522 9236
0610 2629 3750 5544 7632 9467
0806 2703 3773 5704 7720 9489
1003 2727 3788 5729 7749 9690
1238 2812 4036 5943 8052 9741
1242 2910 4059 6040 8146 9907
1253 3015 4103 6078 8379 9947
1268 3019 4208 6363 8385 9959
1283 3068 4274 6593 8513
1344 3120 4341 6741 8519



# రాష్ట్రానికి కొత్తగా మరో రెండు వందేభారత్ రైళ్లు !

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి కొత్తగా మరో రెండు వందేభారత్ రైళ్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి.ఈ రెండు రైళ్ల ప్రతిపాదనలు ఇప్పటికే కేంద్ర మంత్రి పరిశీలనలో ఉన్నట్లు కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ " ఎక్స్"వేదికగా వెల్లడించారు. రాష్ట్రంలో కొత్త రైలు మార్గాల అంశంపై స్పందిస్తూ వచ్చే బడ్జెట్‌లో మచిలీపట్నం నరసాపురం, నరసాపురం కోటిపల్లి కొత్త రైల్వే లైన్లకు నిధులు కేటాయించే అవకాశం ఉందని పేర్కొన్నారు..వారణాసికి కొత్త రైలు ఏర్పాటు అవకాశం ఉందని కేంద్ర మంత్రి తెలిపారు. ఏపీలో ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల మీదుగా ఇప్పటికే వందేభారత్ రైళ్లు సేవలు అందిస్తున్నాయి. ప్రయాణికుల నుంచి స్పందన మేరకు ఇటీవల మరికొన్ని కొత్త వందేభారత్ రైళ్ల కోసం ఏపీకి చెందిన ఎంపీలు రైల్వేమంత్రికి విన్నవించారన్నారు. దీంతో కూడా ప్రతిపాదనల్ని పరిశీలిస్తామని ఎంపీలకు హామీ ఇచ్చిన నేపథ్యంలో తాజాగా కొత్తగా మరో రెండు వందేభారత్ రైళ్లు తెరపైకి వచ్చాయి. నరసాపురం వారణాశి మధ్య కొత్త రైలు వచ్చే అవకాశం ఉందంటూ కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ రైల్వే లైన్‌లతో పాటుగా వందేభారత్ రైళ్ల ప్రతిపాదనలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం నరసాపురం సికింద్రాబాద్ మధ్య వందేభారత్ రైలు ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు. త్వరలో భీమవరం -చెన్నై మధ్య మరో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును తీసుకొస్తామని ధీమా వ్యక్తం చేశారు. నరసాపురం మచిలీపట్నం మధ్య నడపనున్న కొత్త రైలు మార్గం పనులకు సంబంధించి డీపీఆర్ ఇప్పటికే సిద్ధంగా ఉందని వెల్లడించారు. పారిశ్రామిక అభివృద్ధి దిశగా దూసుకుపోతున్న ఆంధ్రప్రదేశ్‌కు కొత్తగా వందేభారత్ రైళ్లు నడపాలని రాష్ట్రానికి చెందిన ఎంపీలు రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి విన్నవించారు. విజయవాడ నుంచి బెంగళూరు, విశాఖపట్నం నుంచి చెన్నై నగరాలకు వందేభారత్ రైళ్లను నడపాలని కోరగా ఈ మేరకు రైల్వేశాఖ కూడా ఆలోచన చేస్తోందని, వందేభారత్ స్లీపర్ రైళ్లను కూడా ఏపీలో నడిపే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలో కొత్త రైలు మార్గాలకు నిధులు మంజూరు చేయడంతో పాటు ఇప్పటికే ప్రారంభమైన పనులు వేగవంతం చేయాలని రైల్వేమంత్రిని కోరారు. ఈ సారి బడ్జెట్‌లో మరికొన్ని రైలు మార్గాలకు నిధులు కేటాయించే అవకాశం ఉందంటున్నారు.

# ఫిబ్రవరి 5న ఢిల్లీ ఎన్నికలు

>> 2.08 లక్షలమంది తొలి ఓటర్లు ఉన్నారు. జనవరి 17వ తేదీ నామినేషన్ల దాఖలుకు చివరి తేదీగా నిర్ణయించిన ఎన్నికల సంఘం ఉపసంహరణకు జనవరి 20వ తేదీగా నిర్ణయించింది. మంగళవారం నుంచే దేశరాజధానిలో ఎన్నికల నియమావళి అమలులో ఉన్నట్లు తెలుస్తోంది. రెండులక్షల యువ ఓటర్లు మొదటిసారి ఢిల్లీ ఎన్నికల్లో పాల్గొంటున్నారని సిఇసి తెలిపారు. పోలింగ్ మొత్తం ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అనేక కార్యాచరణలు అమలుచేస్తున్నామన్నారు. వయోవృద్ధులకు, వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లుచేసామన్నారు. వారు ఎలాంటికష్టం లేకుండా ఓటు హక్కు వినియోగించుకోవచ్చున్నారు. 85 ఏళ్లకుపైబడిన వారు మాత్రం తమ ఓటు హక్కును ఇంటినుంచి వేసుకోవచ్చున్నారు. అప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తమ పార్టీ కార్యకర్తలందరినీ వారివారి ఏర్పాట్లలో ఉండాలని సూచించారు. కార్యకర్తలే మాకు కొండంత బలం అని ఇదే మనకు కీలకమైన సమయం అని ఆయన అన్నారు. ఈ ఎన్నికలు అభివృద్ధిపనులు, దూషణలకు మధ్య జరుగుతున్న ఎన్నికలని కేజ్రీవాల్‌పేర్కొన్నారు. బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా మాట్లాడుతూ పోలింగ్ తేదీలను ఆయన స్వాగతించారు. అభివృద్ధిచెందిన ఢిల్లీని సృష్టించే పార్టీకి వేస్తారని విశ్వసిస్తున్నట్లు తెలిపారు. ఢిల్లీ మహానగరం అన్నిరంగాల్లో అభివృద్ధిచెందేందుకు వీలుగా ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో శరవేగంగా కృషిజరుగుతున్నదన్నారు. కాగా కేంద్ర ఎన్నికల కమిషనర్ తన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈవీఎంలలో అవకతవకలు ఉండవని కొట్టిపారేసారు. ఈవీఎంలు హ్యాకింగ్‌చేయడం అసంభవమని స్పష్టంచేసారు. అవకతవకలు జరుగుతున్నాయన్న ప్రతి ఫిర్యాదుపైనా విచారణ జరిపామని అవన్నీ నిరాధారమైనవేనని తేలిందన్నారు.ఇప్పటికే కోర్టులు 42సార్లు తీర్పులు చెప్పాయని సిఇసి ఈ సందర్భంగా గుర్తుచేసారు. ఈవీఎంలకు ఉపయోగించిన టెక్నాలజీ హ్యాకింగ్‌కు వీలులేని టెకానలజీ అని ఆయన అన్నారు. అలాగే ఓటర్ల జాబితాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపైనా సిఇసి స్పందించారు. ఆప్ బిజెపిలు రెండూ కూడా ఓటర్ల జాబితాలపై విమర్శలుచేసుకున్న సంగతి తెలిసిందే. వారికిష్టమైనవారిపేర్లను జోడించి వ్యతిరేకించేవారి పేర్లను తొలగించారని ఒకరిపై ఒకరు ఫిర్యాదులుచేసుకున్నారు. వీటిపైనా వచ్చిన ఫిర్యాదుల్లో వాస్తవం లేదని సిఇసి స్పష్టంచేసారు. ఓటర్లజాబితాలపరంగా ఎన్నికలసంఘం అత్యంత సంక్లిష్టమైన విధానాలను ఆచరిస్తోందని అన్నారు. అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీపార్టీ మూడోసారి ఎన్నికయిపాలన పగ్గాలుచేపట్టేందుకు సిద్ధం అవుతుంటే కాంగ్రెస్, బిజెపిలు ఈసారి ఎలాగైనా పాగా వేయాలన్నలక్ష్యంతో ఎన్నికల్లో పోటీపడు తున్నారు. ఈఎన్నికల్లో ఇండియాకూటమి భాగస్వామే అయినప్పటికీ ఆప్, బిజెపిలపై కాంగ్రెస్ ఒంటరి పోరు చేస్తోంది.

## వారం - వర్జ్యం

తేది : 08-01-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
నవమి మ.2.26
అశ్వని సా.4.29
వర్జ్యం : మ.1.32-3.02
దు.ఉ.11.59-12.44
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** మీలో నిలకడ లోపించకుండా జాగ్రత్తలు తీసుకోండి. తనఖా వస్తువులను విడిపిస్తారు.

**వృషభం :** ఏది ఏమైనా చెప్పుకోదగిన స్థాయిలో ఇబ్బందులు ఏవీ ఏర్పడవు. ధనలాభం.

**మిథునం:** కొత్త కోర్సులను అభ్యసించాలనుకునే మీ అభిలాష నెరవేరుతుంది.

**కర్కాటకం :** చతురోక్తులతో సాగే కోర్సులను అభ్యసించాలనుకునే మీ అభిలాష నెరవేరుతుంది.

**సింహం:** కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఊహించని అవకాశాలు లాభిస్తాయి.

**కన్య :** కోర్టుకేసులు కీలకమైన మలుపు తిరుగుతాయి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది.

**తుల :** ప్రముఖులను కలుసుకుని ఉపలబ్ధిని పొందుతారు. ఆరోగ్యం మెరుగు అవుతుంది.

**వృశ్చికం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. అన్నివిధాలుగా ప్రోత్సాహకరంగా వుంటుంది.

**ధనుస్సు:** చేపట్టిన పనులు చాలా వరకు విజయవంతంగా పూర్తి చేస్తారు. వస్త్రాలు కొనుగోలు.

**మకరం:** ఆలోచనాధోరణిలో మంచి మార్పులు ఏర్పడుతాయి. వ్యాపారస్థులకు ఊరట లభిస్తుంది.

**కుంభం:** ఆధ్యాత్మిక కార్యక్రమాలలో సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు. శక్తికి మించి కష్టిస్తారు.

**మీనం :** అధిక ధనవ్యయం ఉన్నప్పటికీ ఉపయుక్తమైన ఖర్చులు కనబడుతున్నాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

8-1Pg3FV.qxd:8-1Pg3FV.qxd 1/1/02 7:29 AM Page 1

నామినేట్
గత వారం పుస్తకాలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
8-1-2025 బుధవారం సంపుటి: 30 సంచిక: 341 పేజీలు: 14 వెల: 6.50

భారత్ ఆర్థికవృద్ధి 6.4శాతం మాత్రమే 5లో

కెనడా ప్రధాని రేసులో భారత్ సంతతి నేతలు



# ఫిబ్రవరి 5న ఢిల్లీ ఎన్నికలు

## 8న ఓట్ల లెక్కింపు

### షెడ్యూలు నప్రకటించిన సిఇసి రాజీవ్ కుమార్

**న్యూఢిల్లీ, జనవరి 7:** ఢిల్లీఅసెంబ్లీకి ఎన్నికల షెడ్యూలును కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. బహుశా ఇవే నా చివరి ఎన్నికల నోటిఫికేషన్ అంటూ సిఇసి రాజీవ్‌కుమార్ ఛలోక్తులతో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూలును ప్రకటించారు. ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5వ తేదీ పోలింగ్ జరుగుతుందని, ఎనిమిదవ తేదీ ఓట్లలెక్కింపు జరుగుతుంది. ఫలితాలు కూడా వెనువెంటనే ప్రకటిస్తారు. మొత్తం 70 నియోజకవర్గాల్లో 12 నియోజకవర్గాలు రిజర్వ్‌కేటగిరీలో ఉన్నాయి. మొత్తం 13,033 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసారు. మొత్తం 1.55 కోట్లమంది ఓటర్లకు ఒకేదశలో పోలింగ్‌ను నిర్వహిస్తున్నారు. వీరిలో >>2

# అధికారులూ! తప్పు చేయొద్దు

## ప్రభుత్వ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు చేపడతా..

### రీసర్వేతో భూ సమస్యలకు పరిష్కారం, పార్టీకి సేవ చేసిన వారికే పదవులు

### మేలోగా సంస్థాగత ఎన్నికలు: సిఎం చంద్రబాబు



మంగళవారం కుప్పం ఎన్టీఆర్ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**కుప్పం, జనవరి 7 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలకు పారదర్శకమైన సుపరిపాలన అందిస్తానని ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. రెండు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా మంగళవారం కుప్పం ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రజల సమస్యలపై స్పందిస్తూ రియల్‌టైం గవర్నెన్స్ ద్వారా మెరుగైన సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల్లో తాము హామీలు ఇచ్చామని, కార్యకర్తలు తమకు ఓట్లు వేయించారని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతామని పేర్కొన్నారు. ఐదేళ్ల వైఎస్సార్సీ పాలన అరాచకాలు, విధ్వంసాలకు పరాకాష్టగా నిలిచిందన్నారు. ఒక్కొక్కరిపై ఇరవై నుంచి ముప్పై అక్రమ కేసులు పెట్టారన్నారు. రాష్ట్రంలో భూ సమస్యలు విపరీతంగా ఉన్నాయన్నారు. వైఎస్సార్సీ పాలనలో భూకబ్జాలు, 22ఎలో చేర్చడం, రికార్డులు తారుమారు చేశారన్నారు. తమ ప్రభుత్వం రీసర్వే ద్వారా రైతుల భూ సమస్యల కుపరిష్కారం చూపుతామని పేర్కొన్నారు. త్వరలోనే తాను ప్రభుత్వ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు చేపడ్తానని ప్రకటించారు. అధికారులు తప్పు చేయవద్దని సూచించారు. **నదుల అనుసంధానం గేమ్ ఛేంజర్ :** రాష్ట్రంలో నదుల అనుసంధానం గేమ్ ఛేంజర్‌గా మారబోతోందని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో నీళ్లు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నదుల అనుసంధానంతో వృధాగా సముద్రానికి వెళ్లే 300టిఎంసిల నీటిని అందుబాటులో తేవాలనేదిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. గోదావరి- పెన్నానదుల అనుసంధానం చేస్తే బలికచర్ల ద్వారా రాయలసీమలోని హంద్రీ-నీవా, గాలేరు-నగరి, నెల్లూరు జిల్లాలోని >>2

126మంది మృతి, 130 మందికిపైగా తీవ్ర గాయాలు

వందలాది ఇళ్లు నేలమట్టం

2లో

# నేపాల్-టిబెట్ సరిహద్దులో వణికించిన భూకంపం




# నేడు ప్రధాని మోడీ విశాఖకు రాక

## విశాఖ రైల్వేజోన్, గ్రీన్‌హైడ్రోజన్ హబ్ తదితర ప్రాజెక్టులకు శంకుస్థాపన

### ఎయు ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో సభ



**సచివాలయం, జనవరి 7,ప్రభాత వార్త :** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేడు విశాఖ పట్నం రానుండగా అందుకు సంబంధించి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అన్నారు.ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు మంగళవారం మరోసారి రాష్ట్ర సచివాలయం నుంచి ఆయన వీడియో సమావేశం ద్వారా సంబందిత శాఖాధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో ఏ చిన్న పొరపాటుకు ఆస్కారం లేని రీతిలో కట్టుదిట్టమైన పటిష్టమైన ఏరా ్పట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.విశాఖ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి వర్చువల్ గా సుమారు 20వరకు వివిధ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలను చేయనున్నారని కావున సంబంధిత శాఖాధికారులు వారి వారి శాఖకు సంబంధించిన ఏర్పాట్లన్నింటిని పటిష్టంగా నిర్వహించాలని సిఎస్ ఆదేశించారు.8వ తేది బుధవారం సాయంత్రం 4.15గంటలకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ విమానంలో విశాఖపట్నం చేరుకుని సాయంత్రం 4.45నుంచి 5.30గంటల వరక రోడ్డుషో లో పాల్గొంటారని సిఎస్ విజయానంద్ వెల్లడించారు.అనంతరం సాయంత్రం 5.30నుండి 6.45గంటల వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానం సభా వేదిక వద్దనుండి వర్చువల్‌గా పలు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేసి సభలో మాట్లాడతారని తెలిపారు.సాయంత్రం 6.50 గంటలకు సభావేదిక నుండి బయలుదేరి >>2



# 'కృత్రిమ మేధ'లో కోటిమందికి శిక్షణ

## భారత్‌లో భారీగా పెట్టుబడులు

### మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల

**బెంగళూరు, జనవరి 7:** భారత్‌లో టెక్నాలజీ రంగంలో కృత్రిమ మేధపై కోటిమందికి శిక్షణ ఇవ్వనున్నట్లు మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్యానాదెళ్ల స్పష్టంచేసారు. భారత్‌లో వచ్చే రెండేళ్లలో మూడు బిలియన్ డాలర్ల పెట్టుబడులుపెడతామని, అలాగే 2030 నాటికి కోటిమందికిపైగా కృత్రిమ మేధపై శిక్షణ ఇస్తామని అంతేకాకుండా క్లౌడ్, యెఐ ఇన్‌ఫ్రాలపైనే తమ పెట్టుబడులు ఉంటాయని ఆయన స్పష్టంచేసారు. స్థానికంగా కంపెనీ కృత్రిమ మేధపై నిర్వహించిన ఈవెంట్‌లో ఆయన మాట్లాడుతూ భారత్‌ఎఐ ఫస్ట్ అన్న లక్ష్యంతో ఈపెట్టుబడులతో ముందుకు వచ్చామన్నారు. దీనివల్లప్రజలు, సంస్థలు కూడా దేశవ్యాప్తంగా విస్తృత ప్రయోజనాలు పొందగలుగుతాయన్నారు. భారత్ ఇపుడు శరవేగంగా కృత్రిమ మేధలో అభివృద్ధి చెందుతోందన్నారు. కంపెనీ >>2

# జెత్వానీ కేసు.. ఐపిఎస్‌లకు హైకోర్టులో ఊరట



**విజయవాడ,జనవరి 7,ప్రభాతవార్తప్రతినిధి:** ముంబై హీరోయిన్ జెత్వానీ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐపీఎస్ అధికారులకు ఏపీ హైకోర్టు భారీ ఊరటను కల్పించింది. ఐపీఎస్ అధికారులు పీఎస్సార్ ఆంజనేయులు, కాంతి రాణా తాతా, విశాల్ గున్నీలతో పాటు ఇబ్రహీంపట్నం మాజీ సీఐ హనుమంతరావు, అడ్వొకేట్ వెంకటేశ్వర్లుకు షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.ఈ కేసులో ఐపిఎస్ అధికారుల ముందస్తు బెయిల్ పిటిషన్లు కొట్టివేయండి అని సీఐడీ న్యాయస్థానాన్ని కోరింది. జెత్వానీ కేసులో ముందస్తు బెయిల్ ఇస్తే నిందితులు తమ అధికార బలంతో కేసులో సాక్ష్యాధారాలను తారుమారు చేసే అవకాశం ఉందని సీఐడీ హైకోర్టులో వాదించింది,ఈ క్రమంలో కాంతిరాణా తాతా,పీఎస్సార్ ఆంజనేయులు తదితరులు వేసిన పిటిషన్లపై కౌంటర్ దాఖలు చేయాలని సీఐడీని ఆదేశించింది. దీంతో సీఐడీ ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఎస్పీ సరిత వేర్వేరుగా కౌంటర్లు దాఖలు చేశారు. దీనిపై మంగళవారం విచారణ జరిపిన హైకోర్టు నిందితులకు బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు ఇచ్చింది. ఈ ముగ్గురు ఐపీఎస్ లను ఇప్పటికే ఏపీ ప్రభుత్వం సస్పెండ్ చేసింది.

# 10 నుంచి 19దాకా బడులకు సెలవులు

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** పాఠశాలల విద్యార్థులకు సంక్రాంతి పండుగ సంతోషాన్ని రాష్ట్ర ప్రభుత్వంతీసుకుని వచ్చింది.విద్యాసంస్థలకు 10 రోజులు సెలవులు ప్రకటించింది. 10నుంచి 19 వరకు పండుగ సెలవులు ఉంటాయని , పదిరోజులపాటు సెలవులు ప్రకటిస్తూ జనవరి 20న సోమవారం తిరిగి స్కూళ్లు ప్రారంభం అవుతాయని ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలో అతి పెద్ద పండుగ కావడంతో దేశ విదేశాల్లో స్థిర పడిన వారంతా సంక్రాంతికి స్వస్థలానికి రావడం ఆనవాయితీ. ఉద్యోగం, ఉపాధి, వ్యాపార రీత్యా ఎక్కడెక్కడో స్థిర పడిన వారంతా తిరిగి ఒక్క చోట కలుసుకుంటుంటారు. అందుకు తగ్గట్లుగానే బంధుమిత్రులంతా దాదాపు పదిరోజుల పాటు ఇక్కడే ఉండేలా ప్రణాళిక సిద్దంచేసుకుంటారు. కోడిపందాలు, ఎడ్లపందాలు, గానభజనా >>2



వార్త

ప్రపంచాన్ని జయించిన వాడికంటె తన మనస్సును జయించినవాడు వీరుడు, ధైర్యవంతుడు.

-జార్జ్ ఎలియట్

# వైరస్ కలవరం!

జాగ్రత్తలు తీసుకోవడానికి భయపడడానికి చాలా వ్యత్యాసం ఉంది. ఏ వైరస్ ప్రజారోగ్యంపై దాడి చేసేందుకు వస్తుందన్నా దాన్ని నియంత్రించేందుకు, నిరోధించేందుకు చర్యలు తీసుకోవాల్సిందే. ప్రభుత్వంసహా వైద్యనిపుణులు ఇచ్చే సలహాలు, సూచనలు తప్పకుండా పాటించాల్సిందే. కానీ జాగ్రత్తల పేరుతో భయపెట్టడం, భయపడడం ఏమాత్రం సమంజసంకాదు. ప్రస్తుతం చైనాలో వెలుగులోకి వచ్చిన హెచ్ఎంపీవీ (హ్యూమన్ మెటాన్యూమో వైరస్) భారత్‌లోకి ప్రవేశించిందనే వార్తలు కలవరపరుస్తున్నాయి. చైనా పొరుగుననే ఉన్న మరికొన్ని దేశాలకు కూడా ఇది విస్తరిస్తున్నట్లు చెబుతున్నారు. శీతలప్రాంతం ఉన్న దేశాల్లో ఈ వైరస్ ఎక్కువగా విస్తరిస్తుందని, చైనాలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినప్పటికీ వైరస్ సోకుతూనే ఉన్నది. అదే వైరస్ తాజాగా భారత్‌లోకి విస్తరించింది. గుజరాత్, కర్ణాటక, తమిళనాడుల్లో తొలికేసులు గుర్తించారు. దీంతో దేశవ్యాప్తంగా చర్చకు తెరలేపింది. అయితే దీనిపైప్రజలు ఎంతమాత్రం ఆందోళన చెందవద్దని కేంద్రప్రభుత్వం చెప్పన్నది. బెంగళూరులోని ఇద్దరు చిన్నారులకు ఈ వైరస్ సోకినట్లు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో గుర్తించారు. వాస్తవంగా మూడు నెలల ఆడశిశువును తొమ్మిది నెలల మగశిశువును శ్వాసకోశ సంబంధిత సమస్యలతో కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్చారు. వీరిలో హెచ్ఎంపీవీ ఉన్నట్లు సాధారణ ఆరోగ్య పరీక్షల్లో వెలుగుచూసింది. అయితేఅందులో మూడు నెలల చిన్నారి అప్పటికే ఆస్పత్రి నుంచి డిశ్చార్జి కాగా మరొకరు కోలుకుంటున్నట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. దేశంలో తొలి హెచ్ఎంపీవీ కేసులు ఇవేనని భారతీయ వైద్య పరిశోధనామండలి (ఐసిఎంఆర్) ప్రకటించింది. చెన్నైలో మరో ఇద్దరు శిశువులకు ఈ వైరస్ సోకినట్లు గుర్తించారు. జలుబు, జ్వరం, దగ్గు, తదితర అస్వస్థతలతో ఆస్పత్రిలో చేరినావీరికి నమూనాలు సేకరించి పరీక్షించగా బయటపడింది. ఇక రాజస్థాన్‌కు సంబంధించిన రెండు నెలల శిశువును గుజరాత్, అహ్మదాబాద్‌లో గత నెల చివరి వారంలో ఆస్పత్రిలో చేర్చగా నిన్నసోమవారం ఈవ్యాధి ఆ శిశువుకు సోకినట్లు వెలుగు చూసింది. ఈ శిశువుల కుటుంబ సభ్యులు ఎవరూ విదేశాల్లో పర్యటించిన దాఖలాలు లేవు. అయితే వీరికి ఈ వ్యాధి ఎలా? ఎక్కడ నుంచి సోకిందనేది అంతుచిక్కని ప్రశ్నగా మిగిలిపోతున్నది. వైద్యనిపుణులు కూడా దీనిపై ఇంకా స్పష్టమైన సమాచారం ఇవ్వలేకపోతున్నారు. అయితే ఈ వైరస్ కొత్తదేమీ కాదని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి జెపి నడ్డా సోమవారం ప్రకటించారు. పరిస్థితిని ఆరోగ్యశాఖతోపాటు ఐసీఎమ్ఆర్, ఎన్‌సీడీసీ విభాగాలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాయని ఆయన వివరించారు. నిజానికి ఈ వైరస్‌ను 2001లోనే గుర్తించారని చాలా యేళ్లుగా ఇది ప్రపంచ వ్యాప్తంగా సోకుతూనే ఉందని, గాలి, శ్వాస ప్రక్రియద్వారా వ్యాపిస్తుందని చెప్పారు. వీరూవారు అని లేకుండా అన్ని వయస్సుల వారికి ఇది సోకుతుందన్నారు. ముఖ్యంగా శీతాకాలం, వసంత రుతువు ప్రారంభంలో వ్యాప్తి ఎక్కువగా ఉంటుందని ఇటీవల చైనాలో పెరుగుతున్నట్లు స్పష్టం చేశారు. కానీ మనదేశంలో శ్వాసకోశ వైరస్‌ల డేటాను సంబంధిత విభాగాలు సమీక్షించగా సాధారణ వ్యాధికారక వైరస్‌లలో ఏ విధమైన పెరుగుదల లేదని స్పష్టంచేశారు. అయినా దేశంలోని ఆరోగ్యవ్యవస్థలు, నిఘా నెట్‌వర్క్‌లు అప్రమత్తంగా ఉన్నట్లు ఆయన ప్రకటించారు. మరొకపక్క శ్వాసకోశ సంబంధిత సీజనల్ కేసులను ఎదుర్కొనేందుకు అవసరమైన వైద్య సామాగ్రి, పడకలు, ఇతర వసతులతో ఆస్పత్రులు సిద్ధంగా ఉన్నాయని, కేంద్రఆరోగ్య సేవల డైరెక్టర్ జనరల్ ప్రకటించారు. శీతాకాలంలో తగు జాగ్రత్తలు వహించడంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అయితే ఈ వైరస్ గురించి సామాజిక మాధ్యమాల్లో రకరకాల వార్తలు వెలువడుతున్నాయి. కొందరు తెలిసీతెలియని మిడిమిడిజ్ఞానంతో వైద్యులమని చెప్పుకుంటున్నా కొందరు చేస్తున్న ప్రచారం అమాయకులను ఆందోళనకు గురిచేస్తున్నది. ముఖ్యంగా కరోనా రక్కసి విజృంభించిన కాలంలో మొదట్లో పాలకులు అంతగా శ్రద్ధతీసుకోకపోవడం వల్ల అది విస్తరించి అదుపు తప్పిపోయింది. ఆనాడు ప్రజలు పడిన ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఈ రంగం, ఆ రంగం అని కాదు. అన్ని రంగాలపై ఆ ప్రభావం చూపింది. కరోనాపై యుద్ధం ముగిసిన తర్వాత ఆర్థికసంక్షోభాన్ని ఎలా ఎదుర్కోవాలనే ఆందోళన అందరిలోనూ నెలకొన్నది. కరోనా కూడా చైనాలోని వ్యూహాన్ నగరంలో పుట్టి చాపకింద నీరులా ప్రపంచ దేశాలకు విస్తరించింది. 2020 జనవరి 20 నాటికి ఈరక్కసి జనంపై విజృంభించడంతో ప్రపంచానికి తెలిసింది. భారత్‌కు సంబంధించి మొట్టమొదటి కేసు జనవరి చివరి వారం కేరళ రాష్ట్రంలో బయటపడింది. ఇంతటి తీవ్రత చూపుతున్నదని ఆనాడు ఊహించలేకపోయారు. మార్చి మూడోతేదీ నాటికి కానీ ఆ వ్యాధి తీవ్రత గురించి కేంద్రం గుర్తించలేకపోయింది. ఢిల్లీలో జరిగిన సమావేశం తర్వాత నుండే చర్యలు చేపట్టి ఉంటే అంత భారీగా నష్టం జరిగేది కాదని వైద్యరంగనిపుణులు ఆనాడే అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం దేశంలోకిప్రవేశించిన హెచ్ఎంపీవీ వైరస్ అంత ప్రమాదకారి కాదని వైద్యనిపుణులు పాలక పెద్దలు చెప్పున్నా కరోనా సృష్టించిన బీభత్సంతో భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. దీనిని సొమ్ము చేసుకునేందుకు కొందరు దళారులు, నకిలీ వైద్యులు రకరకాల ప్రచారాలు చేస్తున్నారు. వారి బారినపడి అటు ఆరోగ్యంగా, ఇటు ఆర్థికంగా నష్టపోకుండా కాపాడడమేకాక ప్రభుత్వంలోని వైద్యరంగానికి మౌలిక వసతులను పటిష్టం చేయాల్సిన అవసరం ఉంది.

అధికారం నిలుపుకోలేనివారు వేరొకరిపై అధికారం చూపడం భావ్యం కాదు.



-ఆస్కార్‌వైల్డ్

పది రూపాయల ఆదాయానికి వందరూపాయలు ఖర్చు చేస్తే జీవితాంతం కష్టాలు తప్పవు.



-బెర్నార్డ్ షా

## ప్రజావాక్కు



### బాధ్యతను విస్మరిస్తున్నారు

ప్రతిపక్ష నాయకుడు తప్పనిసరిగా చట్టసభల సమావేశాలకు హాజరై చర్చలో పాల్గొనాలి. ప్రభుత్వ వైఫల్యాలను నిలదీయాలి. ప్రజాసమస్యలను సభదృష్టికి తీసుకురావాలి. సభలో ఎలానడుచుకోవాలో తమ పార్టీసభ్యులకే దిశా నిర్దేశం చేయాలి. సభవెలుపల కూడా ప్రజలతో మమేకం అవుతూవారి సాధకబాధలు తెలుసుకోవాలి. వారికే కష్టం వచ్చినా ఆదుకునేలా ఉండాలి. అంతేకాని అధికారం పోగానే డీలా పడిపోయి శాసనసభ మొహం చూడకుండా ప్రజలను పట్టించుకోకుండా ఒక్కమాట మాట్లాడకుండా మౌనంగాఉండకూడదు. గతంలో ముఖ్యమంత్రులుగా పని చేసిన వారెవ్వరు ఇలా లేరు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### సినిమా హీరోలు దేవుళ్లుకాదు

దైవ నామస్మరణ చేసినా గుడికి వెళ్లి ప్రదక్షిణాలు చేసినా పుణ్యం వస్తుంది. గుడిప్రాంగణంలో ప్రాణంవిడిస్తే మోక్షం లభిస్తుంది. అదే సినిమా హీరోలపై వ్యామోహంతో వారి సినిమాని మొదటిరోజే చూడాలని థియేటర్‌కి వెళితే అక్కడ గాయపడవచ్చు ప్రాణాలు పోవచ్చు. ఇప్పుడే కాదు దశాబ్దాల క్రితం కూడా తమ అభిమాన హీరో నటించిన సినిమా మొదటి రోజే చూడాలని థియేటర్‌కి వెళ్లి అక్కడ జరిగిన తొక్కిసలాటలో గాయపడినవారు ప్రాణాలు పోగొట్టుకున్న అభిమానులున్నారు. అంతేకాదు ఇద్దరు అగ్రహీరోలఅభిమానుల మధ్యతరచూగొడవలు జరుగుతుండేవి.

- మిథునం, హైదరాబాద్

### పాఠాలు నేర్చుకోవాలి

మొక్కవోని క్రమశిక్షణ, పట్టినపట్టును విడవకుండా ఉండడం, సినీ నటునిగా తనకు వచ్చిన పాత్రలోకి పరకాయ ప్రవేశం చేయడం, ఆ పాత్ర పోషణలో గొప్ప ఏకాగ్రతతో నడుచుకోవడం, నటునిగా, దర్శకునిగా ప్రయోగాలకు వెరవకపోవడం, నమ్మిన దానిని చివరికంతా ఆచరించడం, సామాజిక స్పృహను కలిగివుండడం, తనకు ఎంతో ఇచ్చిన సమాజానికి తనవంతుగా కొంతయినా చెల్లు వేయడానికి రాజకీయాలలోకి అడుగు పెట్టి పేద ప్రజలకు సేవ చేయడంఇవి తెలుగువారి ఆరాధ్యనటుడు, ఇదివరకటి అవిభాజ్యఆంధ్రప్రదేశ్‌కు మూడుసార్లుముఖ్యమంత్రి యన్.టి. రామారావు నుండి ఈ తరం నేర్చుకోవలసిన పాఠాలు.

-దిలీప్, మియాపూర్, హైదరాబాద్

### అంబేద్కర్ ఆత్మ క్షోభిస్తుంది

చట్టసభల్లో ఎలా ఉండకూడదో అలాఉంటున్నారు. ఏం చేయాలో అది చేయడంలేదు. సమావేశాలు ఎప్పుడూ జరిగినా సభ్యుల తీరుఇలానే ఉంటోంది. రాజ్యాంగంఏర్పడి 75 సంవత్సరాలు నిండిన శుభ సందర్భంలోనైనా వీరు సంయమనం పాటించలేదు. సభా మర్యాదను కాపాడలేదు. దేశ సమస్యలను ప్రస్తావించలేదు. ఇవేమీ చేయకుండా దశాబ్దాల క్రితం మరణించిన అంబేద్కర్ పేరును చర్చలోకి తెచ్చారు. ఆయన గురించి అవమానకరంగా మాట్లాడారు. ఇది చాలక నెహ్రూనే అంబేద్కర్‌ను అవమానించారని కాంగ్రెస్ పార్టీకి అంబేద్కర్ అంటే గౌరవం లేదని వితండవాదం చేశారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### మానవాళి పై మరో వైరస్ ముప్పా?

ఐదేళ్లక్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్ నీలినీడలు నేటికీ వెంటాడుతున్న తరుణంలో చైనా లో మరో ప్రాణాంతక వైరస్‌హ్యూమన్ మెటా న్యూమోవైరస్ (హెచ్.ఎం.పివీ) వణికిస్తోందంటూ ప్రచారం సాగుతోంది. ఇది కోవిడ్19 తరహా తీవ్ర ప్రాణాంతకమా లేక సాధారణ వ్యాధేనా అన్నది ఇంకా తేలక ముందే, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు మాత్రం భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఇది ఒక్క సారిగా ప్రపంచాన్ని చీకట్లోకి నెట్టేస్తున్నది. వ్యాధివ్యాప్తి చెందడం కన్నా దానిపై వదంతులు వ్యాప్తిచెందడమే చాలా గగుర్పాటు కలిగిస్తోంది. ఈ వైరస్ భాదితుల్లో సాధారణ జలుబు లక్షణాలే ఉంటాయి. జలుబు, దగ్గు, జ్వరం, ముక్కు నుంచి స్రావాలు కారడం, గొంతునొప్పి, శ్వాస ఆడకపోవడం వంటి లక్షణాలు గోచరిస్తాయి అంటున్నారు.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### ప్రైవేట్ బాటపడుతున్న విద్యాసంస్థలు

రాష్ట్రంలో ప్రభుత్వ విద్యావ్యవస్థను ప్రైవేట్ బాటపట్టించడమే లక్ష్యంగా ప్రభుత్వం వేగంగా అడుగులు ముందుకు వేస్తుండం బాధాకరం. సర్కారు పాఠశాలలు, ఇంటర్ కళాశాలల్లో ప్రమాణాలు క్షీణించేలా చేసి వాటిలో చదువుతున్న పిల్లలను ప్రైవేట్ బాట పట్టించడమే ధ్యేయంగా ప్రణాళిక రూపొందించి అమలు చేస్తోంది. ప్రభుత్వ కళాశాలలు ఏర్పాటు చేయాల్సింది పోయి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కొత్తగా దాదాపు 80 ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల ఏర్పాటుకు అనుమతులివ్వడం విద్యను ప్రైవేట్‌బాట పట్టించడమే ప్రభుత్వ లక్ష్యంగా వుంది.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళంజిల్లా

# పరీక్షలు శిక్ష కాదు.. జీవితంలో భాగమే!

**ఇతర పిల్లలతో పోల్చడం మానే యండి. ప్రేరణాత్మక వాతావరణం కల్పించండి. మార్కులు అతిగా రావాలని ఇబ్బందిపెట్టకండి. ఉత్తమ పుస్తకాలు, చదివే వాతావరణం, కుటుంబ ప్రశాంతత, ఏకాగ్రత పెంచేసౌకర్యాల కల్పన చేయడం మరువరాదు. మన పిల్లల శక్తి సామర్థ్యా లను తెలుసుకొని వారికి మార్గనిర్దేశనం చేయండి. పరీక్షలు అంటే బ్రహ్మ విద్య కాదని, నీ జ్ఞాపకశక్తికి ఒక పరీక్ష అని, దానితోనే జీవితం ముడిపడి ఉందనే భావనలనుచెరిపేస్తూ, జీవితాంతం ఒకదాని తర్వాత మరొక పరీక్ష ఉంటుందని తెలుసుకోవాలి. పరీక్షలే జీవితంకాదని, జీవితంలో పరీక్షలు ఒక చిన్న భాగమని పిల్లలకు ధైర్యం నూరి పోద్దాం, వారి ఎదుగుదలకు మన అవసర చేయూతను అందిద్దాం.**

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

మార్చి, ఫిబ్రవరి మాసాలు భారత్‌లో వార్షిక పరీక్షల సీజన్‌గా పరిగణించబడుతున్నది. విద్యార్థినీ విద్యార్థులు, తల్లితండ్రులు, పాఠశాల యాజమాన్యాలు మార్కులు, ర్యాం కులవేటలో తమతమ కృషిని కొనసాగిస్తారు. పరీక్ష అంటేనే ఒక రకమైన ఒత్తిడి పెరుగుతుంది. మంచిఫలితాలు సాధించాలనే ఆశావహ మానసిక ఒత్తిడి లేదా పాజిటివ్ స్ట్రెస్ ఉన్న యువత పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను పొందుతారు. పరీక్షలకు తయారు అవుతున్న విద్యార్థులు అతిగా ఆలోచిస్తూ, ఏమవుతుందో అనే అనవసర ఆందోళనలు, తీవ్రమైన నెగిటివ్ ఒత్తిడులు పరీక్షల్లో ఫలితాలను తారుమారు చేస్తాయని తెలుసుకోవాలి. విద్యార్థులపై తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, సహచర విద్యార్థుల ప్రభావం కూడా పరీక్షల ఒత్తిడిని పెంచుతుందని గమనించాలి. పరీక్షల్లో తాహత్తుకు మించి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని లక్ష్యం పెట్టుకున్న యువతలో 'పరీక్షల ఆందోళన' తారస్థాయికి చేరి ఫలితాలను మరింత ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి. గత పరీక్షల్లో పొందిన మార్కులు లేదా ర్యాంకుల కన్న కొంతైనా మెరుగైన ఫలితాలను సాధించాలనే ఆచరణ యోగ్య లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. మన శక్తిసామర్థ్యాలకు మించి మార్కులు లేదా ర్యాంకులు రావాలని ఆశపడడం వల్ల మన చదువులపై ప్రతికూల ప్రభావాలుపడడంతోపాటు గతంకన్నతక్కు వస్థాయిలో ఫలితాలు వస్తాయి. పరీక్షలంటే అనవసర ఆందోళనలు మన శారీరక, భావోద్వేగ ప్రతికూలతలకు దారితీస్తాయి. ముఖ్యంగా తల్లితండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై అతిగా ఆశలు పెట్టుకోవడం, సహచరుల ఫలితాలను చూసి ఆత్మన్యూనతకు గురికావడం సాధారణంగా జరుగుతుంది. ప్రతికూల ఒత్తిడి పెరిగిన యువతలో ఏకాగ్రత సడలడం, ఆందోళనలు పెరిగి ఎక్కువ సమయం చదవకపోవడం జరు గుతుంది. పరీక్షలంటే భయం పెరిగిన యువతలో శారీరకంగా అతిగా చెమటలు పట్టడం, వాంతులు, జీర్ణసంబంధ సమస్యలు, గుండెవేగం పెరగడం, శ్వాస మందగించడం, తలనొప్పి, కోపం పెరగడం, అధికబీపీ, ప్రతికూల ఆలోచ నలు వెంటాడడం, భయం దాడి (పానిక్ అటాక్) లాంటి అవలక్షణాలు కనిపిస్తాయి. భావోద్వేగ ఆందోళనవల్ల అభద్రతా భావం, తనశక్తిమీద నమ్మకం తగ్గడం, నిస్సహాయ స్థితి, ఏదోతెలియని లోపంవెంటాడడం, ప్రతికూలస్వయం భావనలు, అనవసర ఆలోచనలువెంటాడడం, నిరాశ నిస్పృహలు మేలుకొనడం లాంటి మానసిక ప్రతికూల లక్షణాలు బయటపడతాయి. వీటికి తోడుగా ఏకాగ్రతకు భంగం కలగడం, చంచలత్వం, వాయిదా వేసే ప్రవృత్తి పెరగడం, ఇతర సహచరులతో అనవసరంగా పోల్చుకోవ డం, నిద్రలేమి సమస్యలు ఉత్పన్నం కావడం సాధారణంగా కనిపిస్తుంది. రాబోయే పరీక్షలకు ముందుగానే ప్రణాళికలు తయారు చేసుకొని చదవడం ప్రారంభించాలి. ఫలితాల పట్ల అనవసర ఆలోచనలు మన ఏకాగ్రతను మింగేస్తాయి. సబ్జెక్టుల వారీగా ప్రణాళికలు రాసుకొని ప్రాధాన్యతాక్రమంలో చదవడం మంచిది. చదివిన పాఠాలు ఎంతవరకు గుర్తు ఉన్నాయో తెలుసుకోవడానికి స్వయం పరీక్షలు రాయాలి. చదువుతున్న సమయంలో గంట లేదా రెండు గంటలకు ఒకసారి స్వల్ప విరామం తీసుకోవడం, దీర్ఘశ్వాసలు తీసుకోవడం ఏకాగ్రతను మెరుగుపరుస్తాయి. గత పరీక్షలో పొందిన మార్కుల కన్న ఎక్కువ రావాలనే లక్ష్యాలు మంచి ఫలితాలను ఇస్తాయి. నిన్నటి కన్న నేడు మెరుగైతే మనం ప్రగతి బాటన నడిపినట్లే అని నమ్మాలి. మన మీద మనకు నమ్మకం ఉండాలి. మనం చదివే చదువు



పై అనవసర ప్రతికూల ఆలోచనలకు స్వస్తిపలకాలి. నా శక్తి వంచన మేరకు చదువుతున్నాను, నేను మంచి ఫలితాలను సాధింగలను, నేను అనుకున్న ఫలితాలు పొందకపోయినా రానున్న పరీక్షల్లో మెరుగుపరుచుకోగలను లాంటి ఆత్మవిశ్వాసాన్ని పెంచే ఆశావహ ఆలోచనలు మన ప్రతిభను పెంచుతాయి. దినచర్యను నిర్ణయించుకొని, మధ్యమధ్య పాలులేదా టీ లాంటివని తాగుతూ మానసిక ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలి. చదవడాన్ని వాయిదా వేయవద్దు. మధ్య మధ్య ధ్యానం చేయడం అలవాటు చేసుకోవాలి. చదువుతున్న పాఠంలోని ముఖ్యఅంశాలను అండర్‌లైన్ చేసుకోవడం మంచిది. గ్రాఫ్‌లు, లెక్కలు, దయాగ్రామ్స్, సూత్రాలు, సమీకరణాలు లాంటి అంశాలను చదివే సందర్భంలో రాసుకుంటూ చదవడం మంచిది. ఒకసారి రాస్తే పదిసార్లు చదివినట్లే అని తెలుసుకోవాలి. కఠినమైన అందాలంటూ పక్కన పెట్టడం మంచిది కాదు. ప్రతిరోజు కొన్ని నిమిషాలు శారీరక వ్యాయామానికి కేటాయించండి. అవసరమని భావించినప్పుడు మీకు ఇష్టమైన టీచర్ లేదా సలహాదారుతో మాట్లాడండి. చక్కెరలు అధికంగా ఉన్న ఆహారానికి దూరంగా ఉండండి. పరీక్ష రోజున కనీసం 15 నుంచి 30 నిమిషాల ముందు పరీక్ష కేంద్రానికి చేరే విధంగా ప్రణాళిక వేసుకోవాలి. పరీక్షకు వెళ్లే ముందు అతిగా తినడం మంచిది కాదు. ప్రోటీన్లు అధికంగా ఉన్న నట్స్, గింజలు, చేపలు లాంటి ఆహారం పరిమితంగా తీసుకోండి. అవసరమనించినప్పుడు కొద్దిపాటి నీరు తాగండి. పరీక్షకు ముందురోజు సమయానికి నిద్రపోవాలి. సమయానికి చేరలేమేమో అనే ఆందోళనలు మన ఏకాగ్రతకు భంగం కలిగిస్తాయి. పరీక్ష హాలుకు తీసుకుపోవలసిన హాల్ టికెట్, పెన్నులు, పెన్సిల్‌లు, ఇతర సామాగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవాలి. ఒక్క నిమిషం ఆలస్యం అయినా పరీక్ష హాల్‌లోకి అనుమతించరని గుర్తుంచుకోవాలి. పరీక్ష హాల్‌లో ఒత్తిడిపెరిగినట్లు అనిపిస్తే ఒకటి రెండు నిమిషాలు కళ్లు మూసుకొని, నిశ్శబ్దం పాటించి, దీర్ఘశ్వాసలుకొన్ని తీసుకొని వదలడం చేసిన తర్వాత మళ్లీ రాయడం మొదలు పెట్టండి. పరీక్షలో సమాధానాలు రాస్తున్నపుడు సమయపాలన పాటించండి. చివరి నిమిషాల్లో ఆందోళనలు పెరిగే పనులు చేయవద్దు. పరీక్షల్లో రాసేటప్పుడు ఇతరసహచరుల వైపు చూడవద్దు. మార్కులను బట్టి ఏప్రశ్నకు ఎంత సమయం కేటాయించాలో నిర్ణయించుకోండి. కనీసం 10 నుంచి 15 నిమిషాల ముందు రాయడం పూర్తిచేసి, ఏం రాసామో, ఎలా రాసామో పేపర్‌ను తిరగేసి పరిశీలించండి. ఒకటి రెండు చిన్నప్రశ్నలకు సమాధానాలు సరిగ్గా రాయకపోయినా దాని గురించి అనవసర ఆందోళన చెందితే రాబోయే పరీక్షలపై దాని ప్రతికూల ప్రభావం పడుతుందని మరువరాదు. నీపై నీకు నియంత్రణ ఉండే విధంగా చూసుకోవాలి. పరీక్ష పూర్తి అయినతర్వాత ఎలా రాసామో అంచనా వేయవచ్చుగాని, అతిగా దాని గూర్చి ఆలోచించవద్దు. పరీక్షల పట్ల ఆశావహ ఆలోచనలు మెరుగైన ఫలితాలను అందిస్తాయని, నేను మంచిగా రాయగలను, ఉత్తమ ఫలితాలను సాధించగలనూ అనే ఆలోచనలు మన ప్రతిభకు ఊతంఇస్తాయి. శక్తి వంచన మేరకు కృషిచేయడం, పరీక్షలను చక్కగారాయడం, ఫలితాల పట్ల ముందే అతిగా ఆశలుపెట్టుకోవడం మానండి. ఆత్మవిశ్వాసం పెంచేవిధంగా మన మీద మనకు నమ్మకం కలిగి ఉండాలి. తల్లితండ్రులు పిల్లలను అనవసర ఆందోళనలకు గురి చేయవద్దు. శక్తికి మించిన భారాన్ని మోపవద్దు. సమతుల ఆహారం ఇవ్వండి. ఇతర పిల్లలతో పోల్చడం మానేయండి. ప్రేరణాత్మక వాతావరణం కల్పించండి. మార్కులు అతిగా రావాలని ఇబ్బందిపెట్టకండి. ఉత్తమ పుస్తకాలు, చదివే వాతావరణం, కుటుంబ ప్రశాంతత, ఏకాగ్రత పెంచేసౌకర్యాల కల్పన చేయడం మరువరాదు. మన పిల్లల శక్తి సామర్థ్యాలను తెలుసుకొని వారికి మార్గనిర్దేశనం చేయండి. పరీక్షలు అంటే బ్రహ్మ విద్య కాదని, నీ జ్ఞాపకశక్తికి ఒక పరీక్ష అని, దానితోనే జీవితం ముడిపడి ఉందనే భావనలనుచెరిపేస్తూ, జీవితాంతం ఒకదాని తర్వాత మరొక పరీక్ష ఉంటుందని తెలుసుకోవాలి. పరీక్షలే జీవితంకాదని, జీవితంలో పరీక్షలు ఒక చిన్న భాగమని పిల్లలకు ధైర్యం నూరి పోద్దాం, వారి ఎదుగుదలకు మన అవసర చేయూతను అందిద్దాం.

# నిరుద్యోగుల సమస్యలు తీర్చలేరా?

శ్రవణ్ కుమార్ నల్ల

మన దేశంలో మిగతా రాష్ట్రాలు భౌగోళికంగా ఏర్పడితే, నీళ్లు, నిధుల కోసం నాయకులు కొట్లాడితే కొలువులే కొలమానంగా తొలి నుండి తుది తెలంగాణ ఉద్యమంలో కొట్లాడింది విద్యార్థులే. తెలంగాణ వస్తే కోరుకున్న కొలువు వస్తదని, గొప్పగా బతుకుతాం అని విద్యార్థులు తమ జీవితాలని లెక్క చేయకుండా, ప్రాణాలని పణంగా పెడితే ఆ త్యాగల పునాదులపై తెలంగాణ పురుడుపోసుకున్నది. తెలంగాణ రాష్ట్రము ఏర్పడితే తొలి ఫలితం విద్యార్థులకే దక్కాలి, అది వారి హక్కు కూడా. కానీ ఈ పదేళ్లలో సొంత రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ విషయంలో నిరుద్యోగుల నిరాశనీ, అసంతృప్తినీ, ఆందోళలనీ ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. ప్రజాప్రభుత్వం ఉద్యోగాల భర్తీనీ అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించి, ఉద్యోగాల భర్తీవైపు అడుగులు పడాలని నిరుద్యోగులు ప్రజాప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో నిరుద్యోగులదే కీ రోల్ అని ప్రభుత్వ ఏర్పాటు తర్వాత కూడా ప్రభుత్వం గుర్తించడం నిజంగా గొప్ప విషయం. ఇది నిరుద్యోగుల గౌరవాన్ని పెంచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పదే పదే మాది నిరుద్యోగుల ప్రభుత్వంఅని, మా ప్రభుత్వం నిరుద్యోగుల బాధలు, సమస్యలు వినడానికి సిద్ధంగా ఉన్నదని ప్రకటించడం అంటే ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై సీరియస్‌గా ఉందనే విశ్వాసాన్ని నిరుద్యోగులకి కల్పించారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన 2లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండరు అనేది ఒక సంచలనం. పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాలని శరవేగంగా భర్తీచేసి కొత్త సంవత్సరంలో పకడ్బందిగా జాబ్ క్యాలెండరు అమలు చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అడుగులు పడుతున్నాయి. టీజీపీఎస్సీ చైర్మన్ పదవీ కాలం పూర్తి కాకముందే కొత్త చైర్మన్‌ని నియమించడం మంచి పరిణామం. కోచింగ్ సెంటర్ల దోపిడీ నుండి గ్రామీణ పేద విద్యార్థులకి విముక్తి కల్పించి, తల్లిదండ్రులకి లక్షల రూపాయల కోచింగ్ ఫీజు భారం తగ్గించేలా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తాం అని ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుత జాబ్ క్యాలెండరు అమలుకు ముందే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లని ఏర్పాటు చేసి అనుభవజ్ఞులైన అధ్యాపకుల చేత ఖరీదైనా కోచింగ్‌ని ఉచితంగా అందించడంతో పాటు వసతి సౌకర్యం కల్పించాలి. యేండ్ల కేండ్లు ఉద్యోగాల భర్తీ జరగకుండా, ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ కోర్ట్ మెట్లు ఎక్కకుండా, ఎటువంటి పొరపాట్లు లేకుండా, స్పష్టంగా జాబ్ క్యాలెండరులో పెట్టిన తేదీల ప్రకారం వేగంగా ఉద్యోగాలని భర్తీ చేయాలి. అదేవిధంగా నిరుద్యోగులకి ఇచ్చినమాట ప్రకారం నిరుద్యోగభృతి 4000 రూపాయలని వెంటనే ప్రభుత్వం అందివ్వాలి. అప్పులతో నిరుద్యోగుల జీవితాలని ముడిబెట్టడం న్యాయమేనా? నిరుద్యోగులంటే అంత చిన్నచూపా, అవమానకారంగా అప్పులతో నిరుద్యోగుల జీవితాలని తీసిపడేయడం ఇది ఏ విధంగా ప్రజా ప్రభుత్వ గౌరవాన్ని పెంచుతుంది. ప్రస్తుతం ఉన్న అప్పులు గత ప్రభుత్వం చేసిన అప్పులే, అయినా అప్పటి ప్రభుత్వం మీద ఉద్యోగాలు భర్తీ చేయడం లేదు అని ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు పోరాడారు కదా, కొట్లాడారు కదా? అప్పుడు మీరు అప్పులతో ఉద్యోగాలని ఏందుకు ముడిపెట్టలేదు? మేనిఫెస్టోలో పెట్టిన రెండు లక్షల ఉద్యోగాలని భర్తీ చేయాలి. ఎప్పటికప్పుడు ఖాళీ అయ్యే ప్రతి ఉద్యోగాన్ని, ఖాళీ అయ్యే ముందు రోజు వరకే ఆ ఉద్యోగం భర్తీ అయ్యేలా ప్రభుత్వం కృషి చేయాలి. ప్రభుత్వ ఉద్యోగాలు పరిమితంగానే ఉంటాయి కాబట్టి ప్రభుత్వం ప్రయివేట్ ఉద్యోగాల భర్తీపై ప్రత్యేకంగా దృష్టిసారించాలి. తెలంగాణ బిడ్డలకి ఉద్యోగాలు ఇచ్చే కంపెనీలకు ప్రభుత్వం రాయితీలని, ప్రోత్సహకాలని అందించాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డదే నియామకాల కోసం కాబట్టి, ప్రయివేటు ఉద్యోగాలలో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకి దక్కేలా ప్రభుత్వం చట్టం తీసుకురావాలి. పరిశ్రమలకి కావాల్సింది నైపుణ్యం ఉన్న మానవ వనరులే కాబట్టి పరిశ్రమలకి అవసరమయినా సాంకేతిక నైపుణ్యాలని ప్రభుత్వమే అందివ్వాలి. పరిశ్రమలు కోరుకుంటున్న, పారిశ్రామిక అవసరాలు తీర్చేలా విద్య వ్యవస్థని మార్చాలి. అదేవిధంగా బిజినెస్ చేసుకునేందుకు తెలంగాణ బిడ్డలకి ఉదారంగా రుణలని ప్రభుత్వం అందించినప్పుడే కొలువుల తెలంగాణ అవతరిస్తుంది. ●

# సవాళ్ల ఊబిలో వస్త్ర పరిశ్రమ

డా. సునీల్ కుమార్ పోతన

ప్రపంచ, స్థానిక ఆర్థిక రంగాల వృద్ధికి వస్త్ర ఉత్పత్తి రంగం ముఖ్యమైనది. లక్షల కొద్దీ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా అధిక ఆదాయాన్ని కలిగిన రంగంగా గుర్తింపుఉంది. సాంకేతిక పురోగతులు, వాతావరణ మార్పులు, మారుతున్న వినియోగదారుల ప్రాధాన్యతలతోసహా అనేక సవాళ్లను వస్త్ర పరిశ్రమ ఎదుర్కొంటోంది. ఆర్థిక వృద్ధి, ఉపాధికి గణనీయంగా వస్త్ర పరిశ్రమ దోహదపడుతుంది. సామాజిక, పర్యావరణ సమస్యలను పరిష్కరించడానికి వస్త్రపరిశ్రమ సంస్థలపై ఒత్తిడి పెరుగుతోంది. పారిశ్రామిక వ్యూహాలు, విధానాలు, సమ్మిళిత పద్ధతిలో అభివృద్ధి చేసినప్పుడు పెట్టుబడులు పెరుగుతాయి. పని పరిస్థితులు, నైపుణ్యాలు, పర్యావరణ పరిరక్షణ, మానవ, శ్రామిక హక్కుల సాక్షాత్కారాన్ని అభివృద్ధి చేస్తే కొత్త ఆవిష్కరణలను అందుబాటులోకి వస్తాయి. వస్త్రరంగం సమస్యల పరిష్కారానికి సభ్యుల సహకారంతో ప్రపంచ టెక్స్‌టైల్స్ విధానం రూపొందించేందుకు ఐక్యరాజ్య సమితి ఎన్విరాన్మెంట్ ప్రోగ్రాం (యూఎన్ఈపి) ముందుకు వచ్చింది. ప్రతికూల పర్యావరణ ప్రభావాలను ఎదుర్కోవడానికి వనరుల సామర్థ్య వినియోగంలో వృత్తాకార సూత్రాలతో రూపొందించిన విధానాలను అమలు చేయాలి. ఇవి పరిశ్రమకు ఆర్థికంగా లాభదాయకంగా, వినియోగదారులకు తగినంత ఆకర్షణీయంగా ఉండాలి. వినియోగం, ఉత్పత్తిని సమతుల్యం చేయడానికి స్థిరమైన మార్గాలను కనుగొనాలి. మన దైనందిన జీవితంలో వస్త్ర పరిశ్రమ ఇమిడిపోయింది. మానవ సంక్షేమానికి అవసరమైన ఉత్పత్తులను అందిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రపంచంలోని రెండు శాతం నుంచి ఎనిమిది శాతం కర్బన ఉద్గారాలను వస్త్ర పరిశ్రమ రంగం విడుదల చేస్తోంది. మహాసముద్రాలలో తొమ్మిది శాతం మైక్రోప్లాస్టిక్ కాలుష్యానికి బాధ్యత వహిస్తుంది. బట్టలకు రంగువేసే సమయంలో స్థానిక జలమార్గాలలోకి ప్రమాదకర రసాయనాలను విడుదల చేస్తోంది. జీవవైవిధ్యం, పర్యావరణ వ్యవస్థ నాణ్యతపై ఇది ప్రభావం చూపుతోంది. బట్ట రూపకల్పన, ఫైబర్, ఫాబ్రిక్, వస్త్ర ఉత్పత్తి దశలలో వెలువడే కాలుష్యం, వ్యర్థాల నిర్వహణకు సమగ్ర సమన్వయ విధానం అవసరం. రీసేల్, రెంటల్, రిపేర్, రీమేకింగ్ వస్త్ర వ్యాపార నమూనాతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 700 బిలియన్ల అమెరికా డాలర్లను పొదుపు చేయవచ్చు. జీవవైవిధ్య అనుకూల విధానాలను అనుసరిస్తే ప్రమాదకర రసాయన వినియోగంతో సహా కాలుష్య ప్రభావాలను తగ్గించవచ్చు. సంవత్సరానికి 215 ట్రిలియన్ లీటర్ల నీటిని వస్త్ర పరిశ్రమ వినియోగిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా 300 మిలియన్ల మందికి ఉపాధి కల్పిస్తోంది. వారిలో చాలామంది మహిళలున్నారు. సామాజిక, పర్యావరణ అభివృద్ధి సూచికలపై ఫ్యాషన్ రంగంలోని నిలకడలేని పద్ధతులు ప్రభావాలను చూపుతాయి. మార్కెట్‌లో దాదాపు 30శాతం వస్త్రాలు ఎప్పుడూ అమ్ముడుపోవు. సెకండ్ హ్యాండ్ మార్కెట్లోకి తిరిగి ప్రవేశపెట్టడానికి ఒక మార్గాన్ని కనుగొనగలిగితే లేదా మార్కెట్లో ఉంచిన వస్త్రాల మొత్తాన్ని కూడా తగ్గించగలిగితే, అది తక్కువ ప్రాథమిక వనరుల వినియోగానికి కూడాదోహదం చేస్తుంది. ప్రస్తుతం వృధావస్త్రాలలో 15శాతంమాత్రమే రీసైక్లింగ్ కోసం సేకరిస్తున్నారు. వాటిలో కేవలం ఒకశాతం మాత్రమే కొత్త దుస్తులలో రీసైకిల్ చేయబడుతున్నాయి. భారతదేశ జాతీయ స్థూల ఉత్పత్తిలో రెండుశాతం, ప్రపంచ వాణిజ్యంలో నాలుగుశాతం వాటాను భారత వస్త్ర పరిశ్రమ కలిగి ఉంది. వినియోగదారుల నుండి పెరుగుతున్న డిమాండ్‌తో 2030 నాటికి భారతదేశంలో వస్త్రఉత్పత్తి 7.2 మిలియన్ టన్నులకు చేరుతుందని అంచనా. ముడి పదార్థాల సరఫరాలో కొరత. కాలుష్య సమస్యల కారణంగా చైనా, యూరప్‌లోని కొన్ని యూనిట్లు మూసివేయబడ్డాయి. దీని కారణంగా ఇతర అంశాలు ముడి పదార్థాలను ప్రభావితం చేస్తున్నాయి. అనూహ్య మార్కెట్ పరిస్థితులు, వాతావరణం, విధానాలు మొదలైనవి ముడిసరుకు ఖర్చులు పెరగడానికి దారితీస్తున్నాయి. భారతదేశంలోని వస్త్ర పరిశ్రమలో మౌలిక సదుపాయాలు తక్కువ ఉన్నాయి. ఇతర ఆసియా దేశాల కంటే వెనుకబడి ఉంది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ స్థాయిల్లో మారుతున్న ప్రభుత్వ విధానాలు, వడ్డీ రేట్లు, కార్మికుల జీతాలను పెంచడం వంటివి వస్త్ర పరిశ్రమలో పెను సవాళ్లుగా మారాయి. భారతదేశంలో బెంగళూరు, ముంబై, తిరుపూర్, న్యూఢిల్లీ వంటిప్రదేశాలలో వస్త్ర పరిశ్రమల కేంద్రాలున్నాయి. తక్కువ ధరతో సహేతుకమైనమంచి నాణ్యతతో ఉత్పత్తి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. సాంకేతికత ఉపయోగంలో భారతీయ వస్త్ర పరిశ్రమ వెనుకబడి ఉంది. భారతదేశంలోని వస్త్రపరిశ్రమ విధానం, ప్రణాళిక, అభివృద్ధి, ఎగుమతి, నియంత్రణ మారాలి. అత్యంత పోటీతత్వ ఎగుమతి మార్కెట్‌లో గ్లోబల్ స్టాండర్డ్స్‌నుఅందుకోవడంలో భారతదేశం విఫలమవుతోంది. చైనా, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి దేశాలు తక్కువ ధరల వస్త్ర మార్కెట్‌లో ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన పోటీని ఇస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా తయారు చేయబడిన అన్ని రసాయనాలలో, సుమారు 25 శాతం వస్త్రాలలో, వస్త్ర పరిశ్రమలోనే ఉపయోగిస్తున్నారు. ప్రపంచంలోని 42శాతం వస్త్ర రసాయనాలను చైనా ఉపయోగిస్తుంది. రసాయనాలతో టెక్స్‌టైల్ పరిశ్రమలోని కార్మికులు పలు రకాల క్యాన్సర్‌ల బారిన పడుతున్నారు. మెదడు క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ తోపాటు చర్మానికి, ఇతర తీవ్రమైన ఆరోగ్య ప్రభావాలకు దారితీస్తుంది. వస్త్రాల నుండి మైక్రోప్లాస్టిక్‌లలో ఎక్కువ భాగం మొదటి కొన్ని వాష్‌ల సమయంలో విడుదలవుతాయి. సింథటిక్ ఉత్పత్తులను కడగడం వల్ల ప్రతి సంవత్సరం సముద్రాల అడుగున అర మిలియన్ టన్నుల కంటే ఎక్కువ మైక్రోప్లాస్టిక్‌లు పేరుకుపోతున్నాయి. కొత్త వ్యూహాలలో వస్త్రాలు అద్దెకు ఇవ్వడానికి కొత్త వ్యాపార నమూనాలను అభివృద్ధిచేయాలి. తిరిగి ఉపయోగించడం, రీసైక్లింగ్‌ను సులభతరం చేసే విధంగా ఉత్పత్తులను రూపొందించాలి. ఎక్కువ కాలం ఉండే మంచి నాణ్యత గల దుస్తులను కొనుగోలు చేసేలా వినియోగదారులను ఒప్పించాలి. ●



మన విఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

8-1Pg5exHMNWJQERPC.qxd:8-1Pg5exHMNWJQERPC.qxd 1/1/02 7:51 AM Page 1



## కెనడా ప్రధాని రేసులో

# ఇద్దరు భారత సంతతి నేతలు!

**టొరంటో, జనవరి 7:** కెనడాలో రాజకీయం వేడెక్కింది. ప్రస్తుత ప్రధాని జస్టిన్ ట్రూడో తన పదవికి రాజీనామాచేస్తున్నట్లుప్రకటించిన తర్వాత లిబరల్‌పార్టీ నాయకత్వం ఇపుడు కొత్తప్రధాని రేసులో నేతలపేర్లనుపరిశీలిస్తోంది. అలాగే లిబరల్‌పార్టీ అధ్యక్షపదవికి కూడా తాను రాజీనామాచేస్తున్నట్లు ట్రూడో ప్రకటించారు. ఈరేసులు ప్రస్తుతం ఇద్దరు భారతసంతతి నేతల పేర్లు వినిపిస్తున్నాయి. కొత్తనేతలను పార్టీ ఎన్నుకున్న తర్వాత పార్టీ అధ్యక్షపదవికి, ప్రధాని పదవికి రాజీనామాచేయాలని అనుకుంటున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు. ఆయన సానంలో తదుపరి నాయకుడిని ఎన్నుకునే పనిలో పార్టీ నిమగ్నం అయింది. ఈ క్రమంలో ప్రధాని రేసులో లిబరల్‌పార్టీ నాయకులు క్రిస్టినా ఫ్రీలాండ్, మార్క్ కార్నీ, డొమినిక్ లీబ్లాంక్, మెలనీ జోలి, ఫ్రాంకోయిస్ ఫిలిప్పీ, క్రిస్టీక్లార్క్‌తో పాటు భారత సంతతి ఎంపిలు అనిత ఆనంద్,



జార్జ్‌చాహల్‌పేర్లు వినిపిస్తున్నాయి. తమిళ పంజాబీ మూలాలున్న 57 ఏళ్ల అనితా ఆనంద్ ఆక్స్‌ఫర్డ్‌లో ఉన్నత విద్యను అభ్యసించారు. 2019లో ఓక్‌విల్లేనుంచి ఎంపిగా ఎన్నికైన వెంటనే ట్రూడో క్యాబినెట్‌లో చోటు సాధించారు. 2019నుంచి 2021 వరకూ ప్రజాసేవల మంత్రిగా పనిచేసారు. ఆ తర్వాత రెండేళ్లపాటు రక్షణమంత్రిగాను పనిచేసారు. ఆమె రక్షణ మంత్రిగా ఉన్న సమయంలోనే ఉక్రెయిన్‌కు ఆర్థిక ప్యాకేజిని ప్రకటించారు. గతనెలలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ తర్వాత రవాణా అంతర్గత వాణిజ్య వ్యవహారాల మంత్రిగా బాధ్యతలు అందుకున్నారు. అనిత తండ్రి తమిళనాడుకు చెందిన ఫిజీషియన్, తల్లి పంజాబీ మూలాలున్నవారు. అలాగే భారత సంతతికి చెందిన జార్జ్ చాహల్ ప్రస్తుతం హౌస్‌ఆఫ్ కామన్స్ సభ్యుడిగా ఉన్నారు. సహజవనరులపై ఏర్పాటు చేసిన స్టాండింగ్ కమిటీకి ఆయనే నాయకత్వం వహించారు. సిక్కుల కాకస్‌కు అధ్యక్షుడిగా ఉన్నారు. చాహల్‌ను లిబరల్‌పార్టీ లెజిస్లేటివ్‌కాకస్ తాత్కాలికనేతగా నియమించింది. దీనితో ఆయన పార్టీనాయకుడిగా గెలిచినా ప్రధాని పదవి ఆధిరోంచేందుకు వీలుండదు. మరి వీరందరిలో లిబరల్‌పార్టీ ఎవరిని నేతగా ఎన్నుకుంటుందనేది ఉత్కంఠగా మారుతోంది.

## ప్రశాంత్‌కిశోర్ ఆసుపత్రికి తరలింపు



**పాట్నా, జనవరి 7:** బీహార్ పబ్లిక్‌సర్వీస్ వ్యవహారంలో ఎన్నికల వ్యూహకర్త జన్‌సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్‌కిశోర్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను సోమవారం పోలీసులు భగ్నం చేసి అదుపులోకి తీసుకున్న తర్వాత ఆయన్ను షరతులులేని బెయిల్‌పై విడుదలచేసారు. నాలుగురోజులపాటు నిరాహారదీక్ష చేయడంతో ప్రశాంత్‌కిశోర్ ఆరోగ్యంక్షీణించిందని ఆయన్ను పాట్నాలోని ఆసుపత్రికి తరలించినట్లు ఆరోగ్య,పోలీస్ శాఖలుప్రకటించాయి. బిపిఎస్‌సి నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆపరీక్షలను రద్దు చేయాలని డిమాండ్‌చేస్తూ ప్రశాంత్‌కిశోర్ జనవరి 2నగాంధీ మైదానంలో ఆమరణ నిరాహార దీక్షచేపట్టారు. గత రెండు వారాలుగా బిపిఎస్సీ అభ్యర్థులు తీవ్ర ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వంలో కదలికరాలేదని ఆగ్రహం వ్యక్తంచేసారు. ప్రిలిమినరీ పరీక్షను రద్దుచేసి మళ్లీ కొత్తగా నిర్వహించాలని డిమాండ్ చేసారు. ప్రశాంత్‌కిశోర్ చట్టవిరుద్ధంగా నిరసన చేపట్టారని ఆరోపిస్తూ పోలీసులు ఆయన్ను అరెస్టుచేసి కోర్టుకు హాజరుపరిచారు. మళ్లీ ఇటువంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడవద్దని హెచ్చరిస్తూ న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ ఇవ్వడంతోప్రశాంత్ తిరసనకరించారు. దీనితో ఆయన్ను బ్యూరో సెంట్రల్ జైలుకు తరలించారు. తర్వాత కోర్టు షరతులులేని బెయిల్‌మంజూరు చేయడంతో సోమవారం రాత్రి జైలునుంచి విడుదలయ్యారు. దీక్షను భగ్నం చేసిన తర్వాత ఎక్కడికి తీసుకెళుతున్నారన్న సమాచారం పోలీసులు తనకు చెప్పలేదని ప్రశాంత్‌కిశోర్ ఆరోపించారు. ఉదయం 5నుంచి 11 గంటలవరకూ పోలీస్ వాహనంలోనే కూర్చోబెట్టి వివిధప్రాంతాలకు తీసుకెళ్లారన్నారు. సరైన పత్రాలు లేకుండానే తనను కోర్టునుంచి పోలీసులు తీసుకెళ్లారని పేర్కొన్నారు. తనను జైలుకు కూడా తీసుకెళ్లలేదని పేర్కొనడం గమనార్హం.


# భారత్ ఆర్థికవృద్ధి 6.4% మాత్రమే..



**న్యూఢిల్లీ, జనవరి 7:** భారత స్థూల దేశీయోత్పత్తి 2024-25 ఆర్థికసంవత్సరానికిగానున 6.4 శాతం మాత్రమే ఉంటుందని కేంద్ర అర్థగణాంకశాఖ ప్రకటించింది. మొదటి అర్థభాగంలో అత్యంత మందగమనంతో ఉన్నప్పటికీ వనయవసాయ, పారిశ్రామిక రంగాల కార్యకలాపాలు భారీగాపెరుగుతున్నందున గ్రామీణ డిమాండ్ రెండో అర్థభాగంలో మరింతగా పెరుగుతుందని అంచనావేసింది. దీనివల్ల ఆర్థికవ1ద్ధి 6.4 నుంచి 6.8శాతంగా ఉండవచ్చని అంగణాంకశాఖ ప్రకటించింది. వాస్తవ జిడిపి 2024-25 సంవత్సరంలో 6.4శాతంగా ఉంటుందని, అంతకుముందు 2023-24లో ప్రొవిజినల్ అంచనాలపరంగాచూస్తే 8.2శాతం నుంచి తగ్గుతుందని కూడా ప్రకటించింది. నామినల్ జిడిపి 2024-25లో 9.7శాతంగా ఉంటుందని అంచనా. 2023-24 సంవత్సరంలో 25శాతం వృద్ధి ఉంటుందని కేంద్ర అరగణాంకాలు, పథక కార్యాచరణశాఖ తన నివేదికలో వెల్లడించింది. వయవసాయం అనుబంధ రంగాలు చెప్పుకోదగిన విదంగా ఆర్థికవృద్ధి ఉంటుందని తేలింది. వాస్తవ జివిఎ వృద్ధి 3.8శాతంగా ఉంటుందని కూడా తెలిపింది. అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే 1.4శాతంగా ఉంది. వనయవసాయ రంగంలోనే భారీ వృద్ధి ఉంది. వ్యవసాయ అనుబంధ రంగాల్లో వాస్తవ జివిఎ వృద్ధి అంచనాలు 3.8శాతంగా ఉంది. అంతకుముందు సంవత్సరంలో ఉన్న 1.4శాతంనుంచి గణనీయంగా పెంచుకోగలిగింది. వ్యవసాయరంగం ప్రకారం చూస్తే ఇప్పటివరకూ పటిష్టమైన వృద్ధి ఉన్నట్లు తెలుస్తోంది. రుతుపవనాలు సకాలంలో రావడం సాధారణ సగటును మించి వర్షపాతం నమోదుకావడం వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా వర్షపాతం రావడం అనేది వ్యవసాయానికి కలిసొచ్చింది. దీనివల్ల పంట దిగుబడులు పెరిగి వ్యవసాయాదాయం పెరి గింది. ఇక నిర్మాణరంగం, ఆర్థికరంగం, రియల్‌ఎస్టేట్, వృత్తిపరమైన సేవలరంగం కూడా పటిష్టమైన వృద్ధిని కనబరిచాయి. నిర్మాణ రంగంలో వాస్తవ జివిఎ 8.6శాతంగా ఉంది. ప్రస్తుతం కొనసాగుతున్న మౌలికవనరుల అభివృద్ధి, హౌసింగ్ డిమాండ్, పట్టణీకరణ దోరణులు కొంత ఆర్థికవృద్ధికి దోహదంచేసాయి. అదే సమయంలో ఆర్థికరంగం, రియల్‌ఎస్టేట్, వృత్తిపరమైన సేవల రంగాల్లో 7.3శాతం వృద్ధి కనిపించింది.

## యేడాదిలో 901 మందికి మరణశిక్ష అమలుచేసిన ఇరాన్

**టెహ్రాన్, జనవరి 7:** గల్ఫ్‌దేశం ఇరాన్‌లో ఒక్క ఏడాదికాలంలోనే 901 మందికి మరణశిక్షను అమలుచేసింది. డిసెంబరులో ఒక్క వారంలో అయితే 40 మందికి ఈశిక్ష అమలుచేసినట్లు ఐక్యరాజ్యసమితి వెల్లడించింది.మృతుల్లో 31 మంది మహిళలు కూడా ఉన్నారని తెలిపింది. ఈ కఠిన శిక్షకు గురయ్యేవారి సంఖ్య పెరుగుతుండటం కలవరపరుస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఏటికేటికీ ఈ సంఖ్యలో మరోసారి పెరుగుదల కనిపిస్తోందని తెలిపింది. హత్య మాదకద్రవ్యాల అక్రమరవాణా, అత్యాచారం, లైంగిక దాడి వంటి నేరాలకు ఇరాన్‌లో మరణదండన అమలుచేస్తుంటారు.చైనా మినహా ఒక ఏడాది కాలంలో ఈరతహా శిక్ష ఎక్కువగా అమలుచేసేదేశం ఇరాన్ కావడం గమనార్హం. అమ్నెస్టీ ఇంటర్నేషనల్‌సహా పలు మానవ హక్కుల గ్రూపుగణాంకాలప్రకారం చైనా పరంగా



పూర్తి వివరాలు అందుబాటులో లేవు. ప్రజల్లో భయంపెంచేందుకు ఇరాన్‌ఈ శిక్షను వాడుకుంటున్నదని పలువురు హక్కుల కార్యకర్తలు విమర్శించారు. రెండేళ్ల కితం దేశవ్యాప్తంగా పెల్లుబికిన నిరసనల నేపథ్యంలో ఈదండనను బూచిగా చూపించి భయపెట్టడం ఎక్కువయిందన్న విమర్శలు పెరిగాయి. మాదక ద్రవ్యాలకు సంబంధించిన కేసుల్లోనే గత ఏడాది మరణశిక్ష ఎక్కువ అమలయినప్పటికీ 2022 నవరసనలతో సంబంధం ఉన్నవారిని కూడా ఉరితీసినట్లు సమితి వెల్లడించింది. మరణశిక్షను పూర్తిగా రద్దుచేసేదిశగా చర్యలు తీసుకోవాలని ఇరాన్ ప్రభుత్వాన్ని కోరింది. 2022లో ఇరాన్‌లో పోలీసు కస్టడీలో ఉన్న ఒక యువతి మృతి చెందడం నిరసనలకు దారితీసింది. హిజబ్ సరిగ్గా ధరించలేదన్న ఆరోపణలతో మాషా అమ్ని అనే యువతిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడే ఆమె అనారోగ్యానికి గురై చికిత్సపొందుతూ ప్రాణాలు వదిలింది. పోలీసులు ఆమెను తీవ్రంగా హింసించడంవల్లనే మృతిచెందిందని ఆరోపిస్తూ అక్కడి మహిళలు రోడ్డెక్కి ఆందోళన చేపట్టారు. వాటిని ఇరాన్ ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచివేసిందన్న ఆరోపణలున్నాయి.

# రాష్ట్రీయ స్మృతిస్థల్‌లో ప్రణబ్‌కు స్మారకం


### కేంద్రానికి కృతజ్ఞతలు చెప్పిన మాజీ రాష్ట్రపతి కుమార్తె శర్మిష్ఠ

## ఇంకా తేలని మన్మోహన్ సింగ్ స్మారకం

**న్యూఢిల్లీ, జనవరి 7:** దివంగతప్రధాని మన్మోహన్ సింగ్ పేరిట స్మతి వనం ఏర్పాటుచేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాసిని సంగతి తెలిసిందే. ఆయన అంత్యక్రియలను కూడా స్మృతివనంలోనే నిర్వహిస్తామని పట్టుబట్టినా మన్మోహన్ అంత్యక్రియలు నిగమ్‌బోధ్‌లో నిర్వహించారు. ఇదిలా ఉంటే కొత్తగా మరో స్మృతివనం వెలుగులోకి వచ్చింది. మాజీ రాష్ట్రపతి ప్రణబ ముఖర్జీకి రాష్ట్రీయ స్మృతి స్థల్‌లో ఒక స్మారకాన్ని ఏర్పాటుచేయనున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈమేరకు ఆయన కుమార్తె షర్మిష్ఠ ముఖర్జీకి లేఖరాసింది. రాష్ట్రీయ స్మృతి స్థల్‌లోనే మాజీ రాష్ట్రపతులు, ఉపరాష్ట్రపతులు, ప్రధానమంత్రులకు స్మృతి స్థల్‌లు ఏర్పాటుచేస్తారు. రాజ్‌ఘాట్ అని చెప్పే ఈ ప్రాంతాన్ని ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రీయ స్మృతి స్థల్‌గా నామకరణం చేసింది. ప్రణబ్‌కుటుంబం తమ తండ్రికి స్మృతివనం నిర్మించాలని కోరనప్పటికీ కేంద్రం ముందుకువచ్చి స్మృతివనం నిర్మించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని, తానుకృతజ్ఞతలు చెప్పేందుకు తనకు మాటలు చాలడంలేదని ఈసందర్భంగా ఆమె అన్నారు. ప్రధాని మోడీని కలిసి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. డా.మన్మోహన్‌సింగ్ పరమపదించిన తర్వాత



గతనెల 26వ తేదీ అంత్యక్రియలను నిగమ్‌బోధ్ ఘాట్‌లో ఏర్పాటుచేసారు. అయితే ఖర్గే మాత్రం సింగ్ అంత్యక్రియలను ఆయన స్మృతిస్థల్‌లోనే నిర్వహించాలని కోరుతూ లేఖరాసారు. కాంగ్రెస్ నాయకుడు జైరామ్‌రమేష్ కూడాకేంద్రం వైఖరిని తప్పుపట్టారు. మొట్ట మొదటి సిక్కుప్రధానిని కేంద్రం అవమా నించిందని ఆయన అన్నారు. అయితే బిజెపి కూడా ఇందుకు తగ్గేదిలేదన్నట్లు కాంగ్రెస్ పార్టీ పివినరసింహారావును అవమానించలేదా అని గుర్తుచేసారు. ఆ పార్టీ పీవీకి స్మారకవనం నిర్మించలేకపోయిందని, పీఎం మోడీ మాత్రమే 2015లో స్మృతివనం నిర్మిం చేందుకు కృషిచే సారని, 2024లో ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించారని బిజెపి ప్రతినిది సిఆర్‌కేశవన్ గుర్తుచేసారు. స్మృతి వనం నిర్మాణంపై షర్మిష్ట మాట్లా డుతూ తన తండ్రి 2020లో చనిపో యారని, అప్పుడు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్‌కమిటీ సమావేశం కూడా జర గలేదన్నారు. తన తండ్రి చనిపోతే కాంగ్రెస్ పార్టీ కనీసం వర్కింగ్‌కమిటీ సమావేశం నిర్వహించి సంతాప సభకూడా నిర్వహించలేదని, ఒక సీనియర్ నాయకుడు మాట్లాడుతూ గతంలో నలుగురు అధ్యక్షులకు కూడా ఇదే జరిగిందని చెప్పారన్నారు. కెఆర్ నారాయణన్ చనిపోయినపుడు వర్కింగ్‌కమిటీని సమావేశ పరిచి సంతాప సందేశం కూడా ప్రకటించారని ఆమె గుర్తుచేసారు. ఈ వివాదం రాజుకుంటున్న తరుణంలోనే హోంమంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మన్మోహన్‌సింగ్‌కోసం స్మృతి స్థలాన్ని ఎంపికచేస్తామని ప్రకటించారు. రాష్ట్రీయ స్మృతిస్థల్‌తోపాటు ఇతర అనేక ప్రాంతాలు కూడా చూసినట్లు చెపుతున్నారు. ప్రభుత్వం కూడా ఆయన కుటుంబంతో సంప్ర దింపులు జరుపుతూనే ఉందని హోంశాఖ ప్రతినిదులు చెప్పారు. మొత్తంగాచూస్తే దివంగత నేతల స్మృతివనాల ఏర్పాటులో కూడా రాజకీ యం రాజుకుంటున్నట్లు స్పష్టం అవుతోంది.



కేసుల సత్వర దర్యాప్తుకోసం

## భారత్ పోల్ పోర్టల్ ఆవిష్కరణ

**న్యూఢిల్లీ, జనవరి 7:** కేసుల సత్వర విచారణ కోసం కేంద్ర ప్రభుత్వం కొత్త వ్యవస్థను ఆవిష్కరించింది. 'భారత్‌పోల్' పేరిట తీసుకొచ్చిన పోర్టల్‌ను మంగళవారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రారంభించారు. అంతర్జాతీయ కేసుల పరంగా కొత్తశకం ప్రారంభించి నటయిందని అమిత్‌షా పోర్టల్‌ను ప్రారంభిస్తూ వ్యాఖ్యలుచేసారు. దర్యాప్తుసంస్థలు సరికొత్తనత సాంకేతిక పద్దతులను వినియోగించుకుని పరారీలో ఉన్న నేరగాళ్లను అదుపులోకి తీసుకునేందుకు ఇది ఉపకరిస్తుందని ఏజెన్సీలు వేగంగా అంతర్జాతీయ పోలీసుల సహకారం తీసుకునేందుకు సిబిఐ సహకారంతో దీనిని అభివృద్ధిచేసినట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన దర్యాప్తు సంస్థలు ఇంటర్‌పోల్‌తో సులువుగా కనెక్ట్ అయ్యేందుకు ఇది వీలు కల్పిస్తున్నదని, ప్రపంచ వ్యాప్తంగా ఎదుర్కొంటున్న సవాళ్లను గమనించి మన వ్యవస్థల్లో మార్పులు చేసుకోవాల్సిన ఆధునిక సాంకేతికతలను ఉపయోగించాల్సిన సమయం ఇదని అన్నారు. ఆదిశగా భారత్‌పోల్ అనేది ఒకముందడుగు అని అమిత్‌షా అన్నారు. ఈ కొత్త వ్యవస్థతోపాటు మూడు నేరచట్టాలగురించి రాష్ట్రాలకు శిక్షణ ఇచ్చే బాధ్యతలను సిబిఐ తీసుకోవాలని ఈ సందర్భంగా అమిత్‌షా కోరారు.

## ఢిల్లీ సిఎం నివాసాన్ని రద్దు చేసిన కేంద్రం

### ఆవేదన వ్యక్తం చేసిన అతిశి

**న్యూఢిల్లీ, జనవరి 7:** ముఖ్యమంత్రిగా తనకు కేటాయించిన నివాసాన్ని కేంద్ర ప్రభుత్వం తాజాగా మరోసారి రద్దు చేసిందని ఢిల్లీ సిఎం అతిశీ విమర్శించారు. మూడు నెలల వ్యవధిలో ఇలా జరగడం ఇది రెండోసారని అన్నారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ నివాసాన్ని రద్దు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా నోటీసులు వచ్చాయని అన్నారు. ఇంటిని ఖాళీ చేయాల్సిందిగా అందులో పేర్కొన్నారని వివరించారు. తన కుటుంబ సభ్యులను బిజెపి లక్ష్యంగా చేసుకుంటోందని అతిశీ ఆరోపించారు. నేను సిఎంగా ఎన్నికైన తరువాత మా వస్తువులన్నీ బిజెపి కార్యకర్తలు రోడ్డు మీదకి విసిరేశారు. మా నివాసాలను బిజెపి గుంజుకోవచ్చేమో కానీ, ఢిల్లీ ప్రజల అభివృద్ధి కోసం పని చేయకుండా మమ్మల్ని ఆపలేరు. అవసరమయితే ఢిల్లీ ప్రజల ఇళ్లలోలోనే ఉంటూ వాళ్ల కోసం పనిచేస్తా అని అన్నారు. మరోవైపు ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్ణయించిన సంగతి తెలిసిందే. అదే నెల 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఢిల్లీలో మొత్తం 1.55 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 2.08 లక్షల మంది కొత్త ఓటర్లు ఉన్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. 13,033 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసి, అన్ని కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌ను అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొంది. 85 ఏళ్లు పైబడిన వారికి ఇంటి నుంచే ఓటు వేసే సదుపాయాన్ని కల్పించనున్నట్లు తెలిపింది.

## అసోం బొగ్గుగనిలోకి వరదనీరు: ముగ్గురు కార్మికులు మృతి!

**గౌహతి, జనవరి 7:** ఈశాన్య రాష్ట్రం అస్సాంలోని ఓ గనిలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. గనిలో నీరు ఉప్పొంగడంలో ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు లోపలే చిక్కుకుపోయారు. వారిని రక్షించేందుకు ప్రభుత్వం విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఈ ఘటన దిమా హసావ్ జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లాలోని బొగ్గు గనిలోకి తొమ్మిది మంది వెళ్లారు. ఈ క్రమంలోనే లోపల నీరు ఉప్పొంగింది. నీటి ప్రవాహం పెరగడంతో గని నుంచి వరద బయటకు వచ్చింది. దీంతో అందులో చిక్కుకుపోయిన వారిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు సహాయక బృందాలు అవిశ్రాంతంగా పని చేస్తున్నాయి. అయితే అందులో ఇప్పటికే ముగ్గురు కార్మికులు చనిపోయినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఇంకా మృత దేహాలను మాత్రం స్వాధీనం చేసుకోలేదని తెలిపారు. మిగిలినవారిని రక్షించేందుకు హెలికాప్టర్లు, ఇంజినీర్ల సహాయంతో చర్యలు చేపట్టారు. నిన్నరాత్రి గని నుంచి ఒక్కసారిగా వరద వచ్చింది. లోపల చిక్కుకున్నవారిని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాం. జాతీయ, రాష్ట్ర విపత్తు సహాయక దళాలు, ఆర్మీ నుంచి రెస్క్యూ బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి అని జిల్లా పోలీసు ఉన్నతాధికారి మయాంక్ కుమార్ తెలిపారు. కాగా 2019లో పొరుగు రాష్ట్రం మేఘాలయాలో ఇలాంటి విపత్తే సంభవించింది.

## ఆశారాంకు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్!

**న్యూఢిల్లీ, జనవరి 7:** అత్యాచార కేసులో జీవి తఖైదు అనుభవిస్తున్న వివాదాస్పద స్వామీజీ ఆశారాంకు ఊరట లభించింది. సుప్రీంకోర్టు ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అనారోగ్య కారణాల నేపథ్యంలో న్యా యస్థానం ఆశారాంకు మార్చి 31 వరకు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్‌పై విడుదలైన ఆయన తన అనుచరులను కలవకూడదని కోర్టు ఆదేశించింది. అంతేకాక ఆశారాం ఆసుపత్రికి వెళ్లేందుకు భద్రత కల్పించాలి తప్ప ఆయన ఎక్కడికి వెళ్లాలో నిర్దేశించవద్దని పోలీసులను కోరింది. గుజరాత్ మోతేరాలోని ఆశారాం ఆశ్రమంలో పనిచేస్తున్న సమయంలో తనపై ఆయన పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడినట్లు సూ రత్‌కు చెందిన ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# రిటైరయ్యాక హిమాలయాల్లో సేద తీరుతా

## సిఇసి రాజీవ్‌కుమార్




**న్యూఢిల్లీ, జనవరి 7:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూలును మంగళవారం విడుదలచేసిన సిఇసి రాజీవ్‌కుమార్ ఈసందర్భంగా ఆసక్తికరమైన వ్యాఖ్యలుచేసారు. పదవీ విరమణ తర్వాత తాను హిమాలయాలకు వెళ్లి కొన్ని నెలలు అక్కడే ఉంటానన్నారు. తాను డీటాక్స్‌పై కావాలనిక ఒరుకుంటున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి 18న రిటైర్ కానున్న ఆయన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూలు విడుదలచేసారు. ఈ సందర్భంగా మీడియా ప్రశ్నలకు ఆయన స్పందించారు. తనకు కొంత ఏకాంతం, స్వీయ అధ్యయనంకోసం సమయం కావాలి. ఇందుకోసం మీ అందరికీ దూరంగా వెళతా. హిమాలయాల్లో సుదూర ప్రాంతానికి వెళ్లి నాలుగైదునెలలు అక్కడే ఉంటా. అనవసర అంవాలనుంచి పూర్తిగా విముక్తుణ్ణి అవుతా అని రాజీవ్‌కుమార్ చెప్పారు. తాను మున్సిపల్ స్కూలులో చదువుకున్నానని చెట్టుకింద తరగతులు విన్నరోజులు గుర్తుచేసుకున్నారు. ఎబిసిడిలను ఆరో తరగతిలో నేర్చుకున్నానని చెప్పారు. అందుకే అణగారిని వర్గాల చిన్నారులకు బోధించడం తనకెంతో ఇష్టమని అన్నారు. రాజీవ్‌కుమార్ బీహార్ కేడర్‌కు చెందిన 1984 ఐఎఎస్ అదికారి. కేంద్ర ఎన్నికల కమిషనర్‌గా సెప్టెంబరు 2020లో బాధ్యతలు చేపట్టిన రాజీవ్‌కుమార్ మే 15వ తేదీ 2022నుంచి పూర్తికాలపు సిఇసిగా కొనసాగుతున్నారు.

## కస్క్‌లో రష్యా-ఉక్రెయిన్ మధ్య హోరాహోరీ పోరు

### 38 వేల మంది శత్రు సైన్యాన్ని హతమార్చాం: జెలెన్‌స్కీ

**కీవ్, జనవరి 7:** రష్యా భూభాగమైన కస్క్ ప్రాంతంలో కొనసాగిస్తోన్న ఎదురుదాడిలో తాము గణనీయమైన పురోగతి సాధిస్తున్నామని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. రష్యా భూభాగంపై బఫర్ జోన్‌ను సృష్టించి, ఆ దేశానికి చెందిన మిలిటరీ ఆస్తులను ధ్వంసం చేశామని ప్రకటించారు. శత్రు సైన్యంలో 38వేల మంది చనిపోయారని వెల్లడించారు. వారిలో 15 వేల మంది రష్యా సైనికులు ఉన్నట్లు తెలిపారు. రష్యా సైన్యానికి మద్దతుగా పోరాడుతున్న ఉత్తంకొరియా సైనికులు కూడా భారీగా చని పోయి నట్లు ఇప్పటికే జెలెన్‌స్కీ ప్రకటించారు. పొక్రోస్క్ ప్రాంతంలో ప్రస్తుతం పోరు తీవ్రంగా సాగుతోందని వెల్లడించారు. ఖర్కివ్, సుమీ ప్రాంతాల్లోని గ్రామాలపై గైడెడ్ బాంబులను రష్యా ప్రయోగిస్తోందని ఆరోపించారు. గగనతల రక్షణ వ్యవస్థల్ని పెంచాల్సిందిగా తమ మిత్ర



పక్షాలను కోరనున్నామని తెలిపారు. మరో పక్క, కస్క్ ప్రాంతంలో గత 24 గంటల్లో 540 మంది ఉక్రెయిన్ సైనికులను హతమార్చామని ఇదివరకే రష్యా రక్షణ శాఖ ప్రకటించింది. ఉక్రెయిన్ ప్రయోగించిన 8 అమెరికా క్షిపణులు, 72డ్రోన్లను తమ గగనతల వ్యవస్థ కూల్చేసినట్లు పేర్కొంది.

## భారీబాంబుల తయారీకి ఇజ్రాయెల్ నిర్ణయం




**జెరూసలేం, జనవరి 7:**ఆయుధాల కోసం అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకొనేలా ఇజ్రాయెల్ కీలక నిర్ణయం తీసుకొంది. ఎల్బిట్ సిస్టమ్స్‌తో కలిసి స్థానికంగానే భారీ బాంబులను తయారుచేసేలా రెండు ఒప్పందాలను చేసుకొంది. దీనిలో భాగంగా సరికొత్త ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ఆ దేశ రక్షణ శాఖ రెండు ఒప్పందాలపై సంతకాలు చేసింది. ఐడిఎఫ్ కార్యకపాలను బలోపేతం చేయడానికి ఈ నిర్ణయం చాలా కీలకమైందని ఆ దేశ రక్షణ శాఖ పేర్కొంది. ఇక తొలి ఒప్పందంలో భాగంగా ఎల్బిట్ సంస్థ ఇజ్రాయెల్ వాయుసేనకు వేలకొద్ది భారీ బాంబులను సరఫరా చేస్తుంది. అమెరికా నుంచి ఆయుధ సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులు తొలగించుకోవడానికి ఈ నిర్ణయం తీసుకొంది. ఇటీవల ఒక షిప్‌మెంట్‌ను ఇజ్రాయెల్‌కు పంపకుండా నిలిపివేయాలని బైడెన్ సర్కారు నిర్ణయించడం టెల్‌అవీవ్‌ను ఆలోచనలో పడేసింది. ఇక రెండో ఒప్పందం కింద జాతీయ స్థాయిలో వినియోగానికి వీలుగా ముడిపదార్థాల ప్లాంట్‌ను కూడా ఎల్బిట్ ఏర్పాటు చేయనుంది. ఇప్పటివరకు వాటిని విదేశాల నుంచి ఇజ్రాయెల్ దిగుమతి చేసుకొంటోంది. ఈ యేడాది మేలో ఇజ్రాయెల్‌కు సరఫరా చేయాల్సిన ఆయుధాలను అమెరికా తాత్కాలికంగా నిలిపివేసింది. ఇందులో 2000 పౌండ్ల బరువైన 1800, 500 పౌండ్ల బరువైన 1700 బాంబులు ఉన్నాయి. ఆత్మరక్షణకు అవసరమైన ఆయుధాలను ఇజ్రాయెల్‌కు సరఫరా చేస్తామని, అయితే రఫాలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో గత వారం ఈ నిర్ణయం తీసుకున్నామని అప్పట్లో అమెరికా రక్షణ మంత్రి ఆస్టిన్ వివరణ ఇచ్చారు.

# అలసందలు పెరుగుతున్నాయ్

### ఎప్పటికప్పుడు చిత్రీకరిస్తున్న కెమెరాలు అంతరిక్షంలో ఇస్రో పరిశోధన సక్సెస్

**శ్రీహరికోట (తడ), జనవరి 7 ప్రభాతవార్త:** అంతరిక్షంలో అలసందలు ఎప్పటికప్పుడు సేద్యానికి సిద్ధమవుతున్నాయి. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ రోదశిలోకి పంపించిన అలసందలు క్రమేణా ఆకులు తొడిగి శాస్త్రవేత్తల పనితీరుకు నిదర్శనంగా నిలిచాయి. గత నెల 30న పిఎస్‌ఎల్‌వి-సి60 రాకెట్ ద్వారా ప్రయోగించిన పేలోడ్లలో కంపాక్ట్ రీసెర్చ్ మాడ్యూల్ ఫర్ ఆర్బిటల్ లాంచ్ స్టడీ ఒకటి. రాకెట్‌లోని నాలుగవ దశలో అమర్చిన ఈ పేలోడ్‌లో 8 అలసంద గింజలను పంపించారు. వీటికి తగినంత సూక్ష్మ గురుత్వాకర్షణ సౌక ర్యాలు సమకూర్చారు. ఈ వాతావరణంలో ఎప్ప టికప్పుడు వీటిని పరీక్షిస్తున్నారు. అయితే ఈ గింజలు మొక్కలై ఒక్కొక్కటి రెండు ఆకులు చొప్పున రెక్కలు తొడిగి తన పనితనాన్ని నిరూ పించాయి. ఈ ప్రకృతి ప్రభావాన్ని ఎప్పటికప్పుడు రోదశిలో అమర్చిన కెమెరాల ద్వారా భూకేంద్రాలకు సమాచారం అందింది. దానికి సంబంధించి ఒక చిన్న వీడియోను ఇస్రో శాస్త్రవేత్తలు తమ సమాచార మాధ్యమం ద్వారా విడుదల చేశారు. ఇటువంటి క్రాప్స్ ప్రయోగం విజయవంతం కావడంతో



భవిష్యత్‌లో వ్యోమగాములకు అంతరిక్షంలోనే ఆహారం లభించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు.

**డాకింగ్ పరిశోధన ఆలస్యం**

ఇస్రో శాస్త్రవేత్తలు పిఎస్‌ఎల్‌వి-సి60 రాకెట్ ద్వారా అంతరిక్ష కక్ష్యలోకి ప్రవేశపెట్టిన రెండు స్పేడెక్స్ ఉపగ్రహాల అనుసంధానం ప్రక్రియ కొంత ఆలస్యమవుతోంది. మంగళవారం ఈ జంట ఉపగ్రహాలు ఒక్కచోటికి చేరి అనుసంధానం కావాల్సి ఉంది. అయితే ఈ ప్రక్రియను రెండురోజులు వాయిదా వేశారు. దీనికి సంబంధించి స్వల్ప సాంకేతిక సమస్య ఏర్పడినట్లు తెలుస్తోంది. ఇందులో ఉపయోగించిన ఛేజర్, టార్గెట్ ఉపగ్రహాలు లింక్ అయ్యే కార్యక్రమాలో సెన్సార్ సమస్య ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించి 48 గంటల వ్యవధిలో పరిశోధన మొదలుపెట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ డాకింగ్ ప్రక్రియ విజయవంతమైతే అమెరికా, చైనా, రష్యాల తర్వాత మనమే ఆ ఘనత సాధించినట్లవుతుంది. ఈ డాకింగ్ ప్రక్రియ విజయవంతం కావాలని ప్రతి ఒక్కరూ కోరుతున్నారు.

VMRDA విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ
పత్రికా ప్రకటన
ఆర్.సి. నెం.11021/106/2024 (e-2665688), తేది.04-01-2025
ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా శ్రీ పట్టా నారాయణరావు మరియు శ్రీ దొడ్డి వెంకట పరమేశ్వరరావు, గుంకళం గ్రామం, విజయనగరం మండలం, విజయనగరం జిల్లా సందలి సర్వే సంఖ్యలు 46/26p, 28; 47/1p, 2p, 3 TO 17; 53/1p, 2p, 3p, 4p, 5, 6p, 7p, 8p, 9p; 54/1p లో ఎకరములు 8.9690 సెంట్లు గల లేఔట్ అనుమతి నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆన్‌లైన్ నెం. 1167/0060/LP/VMRDA/2024 నందు పరిశీలన నిమిత్తమైయున్నది. కావున పైన తెలిపిన లేఔట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 7 రోజులలోపు వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.
సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ

8-01pg6exHMNWJQE.qxd:8-01pg6exHMNWJQE.qxd 1/1/02 7:32 AM Page 1



# విశాఖపట్టణం, తిరుపతిలో త్వరలోనే పర్యాటక పెట్టుబడిదారుల సదస్సు

## - పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ.జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:**విశాఖపట్టణం, తిరుపతిలలో త్వరలోనే పర్యాటక పెట్టుబడిదారుల సదస్సు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని పర్యాటక శాఖ అధికారులకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. మంగళవారం వెలగపూడి సచివాలయం రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పర్యాటక శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యాటక ప్రాంతాల్లో పనుల ప్రగతిపై మంత్రి దుర్గేష్ సమీక్షించారు. 2024 డిసెంబర్ లో విజయవాడ వివంత హోటల్ లో నిర్వహించిన ఇన్వెస్టర్ల సమ్మిట్ లో వచ్చిన ప్రతిపాదనలపై అధికారులతో మంత్రి దుర్గేష్ సుదీర్ఘంగా చర్చించారు. పర్యాటక రంగ అభివృద్ధి విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం మెండుగా ఉందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యాటక రంగంపై ప్రత్యేక శ్రద్ధ వహించారని, ఈ క్రమంలో త్వరితగతిన పనులు పూర్తి చేసి తమ శాఖ సమర్థతను నిరూపించుకోవాలని అధికారులను మంత్రి దుర్గేష్ ఆదేశించారు. త్వరలోనే పర్యాటక ప్రాంతాల్లో పర్యటనలు నిర్వహిస్తానని, పర్యాటకాభివృద్ధి పనుల తీరును స్వయంగా పర్యవేక్షిస్తానని, ఈ నేపథ్యంలో పనులపై మరింత దృష్టిసారించాలని అధికారులకు మంత్రి దుర్గేష్ సూచించారు. పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన ఒబెరాయ్, మేఫేర్, తాజ్ గ్రూప్, హాయత్, మహేంద్ర, స్టెర్లింగ్ తదితర సంస్థల ప్రతిపాదనలపై మంత్రి దుర్గేష్ చర్చించారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల ప్రతిపాదనలు పరిశీలించారు. కొత్త టూరిజం పాలసీలో భాగంగా వారికి కల్పించాల్సిన రాయితీలపై చర్చించారు. త్వరలోనే వారందరితో మరోసారి భేటీ అయి ప్రాజెక్టులను పట్టాలెక్కించేందుకు మంత్రి దుర్గేష్ ఆసక్తి కనబరిచారు. ఈ క్రమంలో రాష్ట్రంలో 8 బీచ్ లను తొలుత అభివృద్ధి చేయాలని భావిస్తున్నామని అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ అధికారులు మంత్రి దుర్గేష్ కు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపగా మంత్రి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ తో హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ భేటీ అయి సినిమాటోగ్రఫీ శాఖపై విస్తృతంగా చర్చించారు. నూతన ఫిల్మ్ పాలసీ అంశంపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఏపీ కేడర్ కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి కుమార్ విశ్వజీత్ ఇటీవల అదనపు డీజీపీ నుండి డీజీపీ ర్యాంక్ పదోన్నతి పొందిన సందర్భంగా మంత్రి దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో టూరిజం శాఖ సెక్రటరీ వినయ్ చంద్, ఐఏఎస్, టూరిజం ఎండీ ఆమ్రపాలి, ఐఏఎస్, టూరిజం శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు పద్మావతి, శేషగిరి, చీఫ్ ఇంజినీర్ నర్సింహారావు, సూపరింటెండెంట్ ఇంజినీర్ ఈశ్వరయ్య, కన్సల్టెంట్ సత్యప్రభ తదితరులు పాల్గొన్నారు.


డిజిపి ర్యాంక్ పొందిన కుమార్ విశ్వజిత్‌ను అభినందిస్తున్న మంత్రి

# మద్యం మత్తులో.. ఉన్మాదం

## భార్యను, కన్న బిడ్డను గొంతు కోసి హత్య

**పులివెందుల, జనవరి 7, ప్రభాతవార్త :** మద్యంకు బానిస అయి మద్యం మత్తులో ఉన్మాదంగా వ్యవహరించి, జీవితాంతం తోడుగా ఉండాల్సిన కట్టు కున్న భర్తే ఆమె పాలిట కాలయముడు అవగా, జన్మ ఇచ్చిన కన్న తండ్రే గొంతు కోసి హత్య చేసిన సంఘటన నియోజకవర్గంలోని తొండూరు మండలంలో చోటు చేసుకుంది. సోమవారం అర్ధరాత్రి నియోజకవర్గం లోని తొండూరు మండలం తేలూరు తుమ్మలపల్లి గ్రామానికి చెందిన గంగాధరరెడ్డి మద్యం మత్తులో భార్య శివలక్ష్మి (37) కుమార్తె గంగోత్రి (14)లను గొంతు కోసి హతమార్చాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని నిందితుడు గంగాదర్ రెడ్డి ని అదుపులోకి తీసుకుని స్టేషన్ కి తరలించారు. వివరాల్లోకి వెళితే గంగాధర రెడ్డి కుటుంబం ఇదే మండలానికి చెందిన సైదాపురం గ్రామం నుంచి తేలూరు తుమ్మల పల్లెకు వలస వచ్చి వ్యవసాయ కూలీగా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే గంగాధర్ రెడ్డి పూర్తిగా మద్యానికి బానిస అయ్యాడు. ఇతని భార్య శివలక్ష్మి అంగన్వాడీ కేంద్రంలో ఆయా గా పని చేస్తూ వుండేది. కుమార్తె గంగోత్రి 9 వ తరగతి చదువుతూ డ్రాప్ అయింది. ప్రతి రోజూ గంగాధర్ మద్యం మత్తులోనే వుండేవాడు. సోమవారం కూడా ప్రతి రోజూ మాదిరిగానే మద్యం మత్తులో వున్న గంగాధర నిద్రిస్తున్న భార్యను కూతురిని రాడ్ తో కొట్టి కొడవలితో గొంతు కోసి హత్య చేశాడు. మొదట కూతుర్ని రాడ్ తో కొట్టినట్టు ఎందుకు కొడుతున్నావు అని అడిగిన భార్యను కూడా రాడ్ తో కొట్టి కొడవలితో గొంతు కోసి చంపినట్టు పోలీస్ లకు తెలిపినట్టు సమాచారం. గ్రామంలో ఇలా చేయడం బాధకరం అని గంగాధర్ ను కఠినంగా శిక్షించాలి అని గ్రామస్తులు కోరుతున్నారు. విషయం తెలిసిన వెంటనే తెదేపా నియోజక వర్గ ఇన్చార్జి బీటెక్ రవి అక్కడకు చేరుకుని ఘటన పై ఆరా తీశారు. మృత దేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం పులివెందులలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# తొండమాన్‌పురం వేంకటేశ్వరస్వామి, వరదరాజస్వామి ఆలయాల్లో వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు

**శ్రీకాళహస్తి,జనవరి 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధనుర్మాసంలో నిర్వహించే ప్రత్యేక సేవలు, ఉత్సవాలకు సంబంధించి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి.శ్రీకాళహస్తి మండలం లోని టిటిడికి అనుబంధంగా ఉన్న తొండమాన్‌పురంలో శ్రీదేవి,భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలోనూ, శ్రీకాళహస్తి లోని ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలోనూ ఈ నెల 10న వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.కాగా శుక్రవారం వైకుంఠ ఏకాదశికి సంబంధించి ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి ఆలయాధికారులు,ఇంజనీరింగ్ అధికారులతో పరిశీలించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ముక్కోటి ఏకాదశిగాను, అనుబంధంగా ఉన్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశిగా నిర్వహించటం ఆనవాయితి.శుక్రవారం రావటంతో భక్తుల తాకిడి అధికంగా ఉంటుందనే భావంతో మరో వైపు ఆలయ ఇఓలు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. కాగా తొండమాన్‌పురంలో ఏర్పాట్లను డెప్యూటీ ఇఓ దేవేంద్ర బాబు టెంపుల్ ఇన్స్పెక్టర్ రవిరెడ్డిల పర్యవేక్షణలో ఏర్పాట్లు చేపట్టారు. ఇప్పటికే క్యూలైన్లు పూర్తి అయ్యాయి. ప్రసాదాల తయారికి చర్యలు తీసుకున్నారు. తిరుమల వెళ్ళలేని భక్తులకు తొండమాన్‌పురంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయాధికారి టి.బాపిరెడ్డి శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డిల మాట్లాడుతూ శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఆరోజు ఉదయం నుంచి ఆలయంలో భక్తులకు ప్రత్యేక దర్శనాలు సేవలు ఏర్పాటు చేసినట్లు వివరించారు.ఆ రోజు స్వామి వారికి బంగారు శేష వాహన సేవలను నిర్వహిస్తామన్నారు. ప్రస్తుతం ప్రతి రోజూ అమ్మవారిని గొబ్బెమ్మగా గ్రామోత్సవం నిర్వహిస్తూ ఆధ్మాత్మికతను వెల్లివిరింప జేస్తున్నామన్నారు. ఈ నెల 13న స్వామి వారి జన్మనక్షత్రం 'ఆరుద్ర'ను నిర్వహిస్తున్నట్లు వివరించారు. స్వామి జన్మనక్షత్రం రోజు వేడినీళ్ళ అభిషేకం నిర్వహిస్తామన్నారు. వేకువ జామున స్వామి మూలవిరాట్టు ముందు ఉద్దిపిండి లింగం తయారు చేసి దానికి నేతితో అభిషేకం నిర్వహిస్తామని వివరించారు.ఈ దర్శనం మహాశివరాత్రి పర్వదిన దర్శనంతో సమానమని ఆలయార్చకులు, వేదపండితులు చెబుతున్నారు.

# వ్యవసాయ ఇంజినీరింగ్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని ఆదేశించిన కేంద్రం

**విజయవాడ జవనరి 7 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలోని ఏపీతో సహా అన్ని రాష్ట్రాలు త్వరితగతిన వ్యవసాయ ఇంజినీరింగ్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, చర్యల నివేదికను వ్యవసాయంపై ఏర్పాటైన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి పంపాలని కేంద్రం ఆదేశించింది. దేశంలో వ్యవసాయ కార్మికుల కొరత ఏర్పడుతోందని మొత్తం కార్మికుల్లో వ్యవసాయ పనులు చేసేవారు 1961 లో 59.1% ఉండగా 2021 నాటికి 39.4%కి తగ్గిపోయారు. ఈ నేపథ్యంలో యాంత్రీకరణ సేవలు పెంచుకోవాలి. యాంత్రీకరణలో పరిశోధన, అభివృద్ధి రంగాలకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుకు డైరెక్టరేట్ సేవలను ఇందుకు ఉపయోగించుకోవాలి అని నివేదికలో పేర్కొన్నారు. వ్యవసాయంలో యాంత్రీకరణకు మరింత ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు డ్రోన్, రోబో, ఏఐ, ఇతర సెన్సార్ ఆధారిత టెక్నాలజీ ఏర్పాటు చేసుకోవాలని సూచించింది. వ్యవసాయంలో ఖర్చుల తగ్గింపు , రైతులు ఆదాయ పెంపుతోపాటు ఆహారభద్రత పెంచేందుకు యాంత్రీకరణ అవసరమని పేర్కొంటూ అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు గత నెల 31న కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి దేవేశ్ చతుర్వేది లేఖ రాశారు. దీనిపై గతంలో కేంద్ర మంత్రుల లేఖలు పార్లమెంటరీ కమిటీ సూచనలు కార్యదర్శులు కమిటీ నివేదికను ఆయన ఉటంకించారు.

# బాల్య వివాహ రహిత భారత్ కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలి : కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** బాల్య వివాహ రహిత భారత్ కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాల్సిన అవసరముందని.. సమష్టి కృషితో బాల్య వివాహాలను అరికట్టాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన బాల్య వివాహ రహిత భారత్ (బాల్య వివాహ ముక్త్ భారత్) ప్రచార కార్యక్రమం అమల్లో భాగంగా బాల్య వివాహాల నిషేధ అధికారుల(సీఎంపీవో)తో జిల్లాస్థాయి సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహం అనేది ఓ సాంఘిక దురాచారమని, అది బాలికలను విద్య, ఆరోగ్యం, అభివృద్ధికి ఆటంకం కలిగించడమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుందని వివరించారు. అందువల్ల సమాజంలోని ప్రతిఒక్కరూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా వీలైనంత మేర ప్రయత్నం చేయాలన్నారు. బాల్య వివాహాల వల్ల భవిష్యత్తులో ఎదురయ్యే అనారోగ్య సమస్యలతో పాటు ఇతర దుష్పరిణామాలపై ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. తల్లిదండ్రులకూ అవగాహన కల్పించాలని, ఇందులో స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలన్నారు. బాల్య వివాహాలను అడ్డుకునేందుకు చేసిన చట్టాలు, ప్రవేశపెట్టిన కార్యక్రమాలు, విధానాల పటిష్ట అమల్లో మహిళాభివృద్ధి, విద్య, వైద్య ఆరోగ్యం, పోలీస్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. బాలికల విద్య, ఆర్థిక సాధికారతపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. బాల్య వివాహాలను నివారించేందుకు విద్య అనేది కీలకమని, విద్యతోపాటు సాధికారత కల్పించడం ద్వారా పేదరికాన్ని తద్వారా బాల్య వివాహాలు వంటి సాంఘిక దురాచారాలను దూరం చేయొచ్చని పేర్కొన్నారు. బాల్య వివాహం అనేది మానవ హక్కుల ఉల్లంఘన అని, ఈ నేపథ్యంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేస్తానని, నా కుటుంబం, నా పరిసరాలు, నా గ్రామం, సమాజంలో బాల్య వివాహాలు జరక్కుండా చూస్తానని, బాల్య వివాహానికి చేసే ఏ ప్రయత్నాన్నయినా గ్రామ పంచాయతీ, ప్రభుత్వ అధికారులకు తెలియజేస్తానని, బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్, బాల్య వివాహ రహిత భారత్ కోసం నా గళాన్ని వినిపిస్తానంటూ కలెక్టర్ లక్ష్మీశ ప్రతిజ్ఞ చేయించారు.



బాల్య వివాహాల నిషేధ అధికారుల జిల్లాస్థాయి సమన్వయ సమావేశం లో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

# పదిరోజులు 7లక్షలమందికి వైకుంఠద్వార దర్శనాలు

## - టిక్కెట్లు,టోకెన్ భక్తులనే క్యూలైన్లలోకి అనుమతి - నడకమార్గాల టోకెన్లు 19వరకు మూసివేత :టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,జనవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** ఎంతో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలు తిరుమల ఆలయంలో పదిరోజులు పాటు 7లక్షలమంది భక్తులకు కల్పించాలని ప్రణాళికలు సిద్ధం చేశామని టిటిడి ఇఒ జె.శ్యామలరావు ఉద్ఘాటించారు. ఆ పదిరోజులు దర్శన టిక్కెట్లు, టోకెన్లు ఉన్న భక్తులనే క్యూలైన్లలోనికి అనుమతినించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది 13వేల వాహనాలకు తిరుమలలో పార్కింగ్ సదుపాయం కల్పించేలా అదనపు పార్కింగ్ స్థలాలు సిద్ధం చేసినట్లు వివరించారు. 10వతేదీ నుండి 19వరకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు, వసతి, పార్కింగ్ సౌకర్యం, భద్రత తదితర అంశాలపై మంగళవారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒలు గౌతమి,వీరబ్రహ్మం, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ శ్రీధర్, డిప్యూటీ ఇఒలు పి.హరీంద్రనాథ్, లోకనాథం, భాస్కర్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఇఒ శ్యామలరావు మీడియాకు వెల్లడించారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో 1.40లక్షల ఎస్ఇడి టిక్కెట్లు, 19,500 శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు జారీ జరిగిందన్నారు. 9వతేదీ ఉదయం 5గంటల నుండి ఆఫ్‌లైన్‌లో 4.30లక్షల ఉచిత ఎస్ఎస్‌డి టైమ్‌స్లాట్ టోకెన్లు జారీ జరుగుతుందన్నారు. తిరుమలలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా 12వేల వాహనాలకు పార్కింగ్ సదుపాయాలు కల్పించామన్నారు.

# రెండు కొత్త రైల్వే డివిజన్లకు డిఆర్‌ఎంల నియామకం

## - జమ్ముకు ఇ.శ్రీనివాస్
## - రాయగడ్‌కు అమితాబ్ సింఘాల్

**గుంతకల్లు రైల్వే,జనవరి 7,ప్రభాతవార్త** భారతీయ రైల్వే కొత్తగా ప్రారంభించిన జమ్మూ,రాయగడ రైల్వే డివిజన్‌లకు డిఆర్ఎంలను నియమిస్తూ రైల్వే బోర్డు యాజమాన్యం ప్రత్యేక సంచాలకులు రవీందర్‌పాండే ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం బెంగళూరులో సిగ్నల్,టెలికాం విభాగం డిప్యూటీ రైల్వే భద్రతా కమిషనర్‌గా పనిచేస్తున్న 1994వ బ్యాచ్‌కు చెందిన భారతీయ రైల్వే సిగ్నల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అధికారి ఈ శ్రీనివాస్‌ను నార్దన్ రైల్వే జోన్‌లో కొత్తగా ప్రారంభించిన జమ్మూ డివిజన్ డిఆర్‌ఎంగా నియమించారు. అలాగే సెంట్రల్ రైల్వే జోన్ పరిధిలో పనిచేస్తున్న భారతీయ రైల్వే విద్యుత్ విభాగం క్యాడర్‌కు చెందిన 1995వ బ్యాచ్ అధికారి అమితాబ్ సింఘాల్‌ను తూర్పు తీర రైల్వేలో కొత్తగా ఏర్పాటు చేసిన రాయగడ డివిజన్ డిఆర్‌ఎంగా నియమిస్తూ రైల్వే బోర్డు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది.

# శ్రీవారి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి



**తిరుమల,జనవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ నూతన సంవత్సరంలో శుభాలు కలగాలని వేడుకున్నట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. మంగళవారం ఉదయం కరుణామయి అమ్మ, అదనపు డిజి డిఎస్ చౌహాన్ కుటుంబంతో కలసి వేర్వేరుగా తిరుమలకు వచ్చారు. ఉదయం ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# మాజీ మంత్రి పేర్ని నానికి హైకోర్టులో స్వల్ప ఊరట



**విజయవాడ,జనవరి 7,ప్రభాత వార్తప్రతి నిధి:** ఏపీలో సంచలనం సృష్టించిన బియ్యం మాయం కేసులో మాజీ మంత్రి, వైకాంగ్రెస్ పార్టీ నేత పేర్ని నానికి హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి పేర్నినాని వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ వాయిదా పడింది. తదుపరి విచారణను ఈనెల 20కి ధర్మాసనం వాయిదా వేసింది. అప్పటి వరకు తొందరపాటు చర్యలు వద్దని పోలీసులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో రేషన్ బియ్యం అమ్ముకున్న ఘటనలో ఏ6గా పేర్నినాని ఉండగా, ఏ1గా పేర్నినాని సతీమణి జయసుధ ఉన్నారు. గోడౌన్ మొత్తం కూడా జయసుధ పేరుమీద ఉండటంతో మొదటి నుంచి ఈ కేసులో జయసుధ ఉన్నారు. అయితే ఏ6గా పేర్నినాని చేర్చారు పోలీసులు. ఈ విషయం తెలిసిన వెంటనే పేర్నినాని హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేశారు. నిన్న ఈ కేసుపై విచారణ జరుగగా.. నేటికి వాయిదా వేసింది ఈరోజు మరోసారి పేర్నినాని పిటిషన్‌పై హైకోర్టులో విచారణకు వచ్చింది. ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం.. జనవరి 20 వరకు నానిపై ఎటువంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశిస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.ఇక ఇదే కేసులో కీలకంగా ఉన్న ఏ2 మానస్ తేజ్ లారీ డ్రైవర్, రైసు మిల్లు యజమానిని ఒక రోజు పోలీస్ కస్టడీ ఇస్తూ మచిలీపట్నం జిల్లా కోర్టు ఆదేశించింది. ఈరోజు ఉదయం 10 గంటల నుంచి 5 గంటల వరకు వీరు ముగ్గురిని విచారించాలని కోర్టు ఆదేశించింది.

# కర్నూలు-గద్వాల మధ్య రైలు మార్గం పనులు

## - రైళ్ల రాకపోకలకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే,జనవరి 7,ప్రభాతవార్త** సికింద్రాబాద్- గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో జరుగుతున్న రైలు మార్గం పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కాచిగూడ- నిజామాబాద్- కాచిగూడ మధ్య తిరిగే నెంబర్ 77601/02రైలు సర్వీసులను ఈ నెల 8నుంచి 31వ తేదీ వరకు రద్దు చేశారు. సికింద్రాబాద్-కర్నూలు-సికింద్రాబాద్ మధ్య తిరిగే నెంబర్ 17023/24 తుంగభద్ర ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 8,11,15,18,22,29వ తేదీల్లో గద్వాల-కర్నూలు-గద్వాల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. నంద్యాల-కర్నూలు- గుంతకల్లుల మధ్య తిరిగే నెంబర్ 77210/04 రైలు సర్వీసులను ఈ నెల 8,10,26వ తేదీల్లో డోన్-కర్నూలు-డోన్ మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

# తిరుమల సమాచారం

## నేడు ప్రయాగ్‌రాజ్‌కు కల్యాణరథం ప్రారంభం



**తిరుమల,జనవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధర్మప్రచారంలో భాగంగా ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్(అలహాబాద్) వద్ద ఈనెల 13నుండి ఫిబ్రవరి 26వరకు నిర్వహించనున్న ప్రతిష్టాత్మక మహాకుంభ మేళాకు కోట్లాదిమంది భక్తులకు శ్రీవారి దర్శనం కల్పించేందుకు నమూనాల ఆలయం నిర్మిస్తున్నట్లు టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి తెలిపారు. ఇందుకు అవసరమైన కల్యాణరథాన్ని నేటిఉదయం 7గంటలకు తిరుమల ఆలయం వద్దనుండి ప్రారంభిస్తున్నామన్నారు. మంగళవారం మధ్యాహ్నం మీడియాతో మాట్లాడుతూ ప్రయాగ్‌రాజ్‌లోని సెక్టార్ 6,భజరంగ్‌దాస్‌రోడ్డులోని నాగవాసుకి ఆలయ సమీపంలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కేటాయించిన 2.89ఎకరాల స్థలంలో శ్రీవారి నమూనా ఆలయం ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. తిరుమల తరహాలో స్వామివారి కైంకర్యాలు, ఉత్సవాలు అక్కడ నిర్వహిస్తామని తెలిపారు. ప్రతిరోజూ సుప్రభాతం నుండి ఏకాంతసేవ వరకు అన్ని సేవలు నిర్వహిస్తామన్నారు. జనవరి 18,26,ఫిబ్రవరి 3,12తేదీల్లో కల్యాణోత్సవాలు నిర్వహిస్తామన్నారు. టిటిడి నుండి అర్చకులు, వేదపండితులు, వివిధ విభాగాల సిబ్బంది ప్రయాగ్‌రాజ్‌కు వెళతారన్నారు.

## శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుమల,జనవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని మంగళవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు మహా యజ్ఞంలా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలయం అంతటా సుగంధపరిమళ ద్రవ్యంతో శుద్ధి చేశారు. ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు సాగిన ఈ మహాయజ్ఞంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, సాంబశివరావు, రాజశేఖరగౌడ్, సుచిత్ర యల్లా, పనబాకలక్ష్మి, టిటిడి ఇఒ జె.శ్యామలరావు దంపతులు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయఅర్చకులు, ఉద్యోగులు పాల్గొని ఆలయంలోపల బంగారువాకిలి నుండి ఉప ఆలయాలు, మహద్వారం వరకు నీటితో శుభ్రంగా కడిగారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం,గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేశారు. ఆలయంలో అష్టదళపాదపద్మారాధన సేవ రద్దయ్యింది.

## తిరుమలలో ఏర్పాట్లు విస్తృతం!

### - సామాన్య భక్తులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు
### - ఆ రోజుల్లో తిరుపతిలోనూ భక్తులు గదులు పొందాలి



**తిరుమల,జనవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పది రోజుల వైకుంఠద్వార దర్శనాలకు తిరుమల తిరుపతి దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే దేవుని ఆలయంతోబాటు పరిసరాల్లోనూ, తిరుమలకొండంతా విద్యుద్దీపాలతో ముస్తాబుచేసే పనులు చకచకా సాగుతున్నాయి. 10వతేదీ శుక్రవారం నుండి 19వతేదీ వరకు పదిరోజులపాటు వైకుంఠంద్వారం తెరచిఉంచి భక్తులకు మోక్షమార్గం ప్రవేశం కల్పించేలా ఇప్పటికే ఆన్‌లైన్‌లో 19,500 శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెట్లు(మహాలఘు దర్శనమే),1.40లక్షలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు(రూ.300)భక్తులు అందుకున్నారు. ఇక ఆఫ్‌లైన్‌లో సామాన్యభక్తులకు వీలుగా తిరుపతిలోని 9చోట్ల ఏకంగా 10,11,12తేదీలకు మూడురోజులకు 1.20లక్షలు టోకెన్లు జనవరి 9వతేదీనే జారీచేయనున్నారు. ఇందుకోసం తిరుపతిలో,తిరుమలలో టిటిడి అధికారులు ఏర్పాట్లు చేశారు. పదిరోజులకు 4.30లక్షల ఎస్ఎస్‌డి టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేయనున్నారు. తిరుమల ఆలయ మాఢవీధుల్లో వేచివుండే భక్తులకోసం గ్యాలరీలను, జర్మన్ షెడ్లను పూర్తిస్థాయిలో సిద్ధంచేస్తున్నారు. జనవరి 10వ తేదీ శుక్రవారం అర్ధరాత్రి 1గంట దాటిన తరువాత ఆనందనిలయంలో బంగారువాకిలికి ఆనుకునే ఉన్న వైకుంఠద్వారాన్ని ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తెరవనున్నారు. అనంతరం శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు అభిషేకం నిర్వహిస్తారు. ఆ తరువాత ఆగమోక్తంగా విశేష ఆభరణాల అలంకృతుడ్ని చేసి నైవేద్యం సమర్పిస్తారు. అనంతరం 10వతేదీ ఉదయం 4.30గంటలకే ప్రోటోకాల్ విఐపిలకు దర్శనం ప్రారంభమవుతాయి.

## పదిరోజులు భక్తులకు సులభంగా క్యూలైన్లు నిర్వహణ

### - ఇబ్బందులు లేకుండా సాఫీగా నియంత్రణ



**తిరుమల,జనవరి 7ప్రభాత వార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో పది రోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సామాన్య భక్తులకు ప్రశాంతంగా దర్శనం కల్పించేలా చూడాలని టిటిడి ఇఒ శ్యామలరావు ఆదేశించారు. తిరుమలకు పలు దర్శనాల టిక్కెట్లు,,టోకెన్లు కలిగిన వాళ్ళు చేరుకుంటే వారిని ఎక్కడ నుండి అనుమతించాలి అనే క్యూలైన్లను మంగళవారం సాయంత్రం తిరుమలలో సివిఎస్ఒ శ్రీధర్, తిరుమల అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్, విఎస్ఒలు ఎన్టీవిరామ్‌కుమార్, సురేంద్ర, సిఐ విజయకుమార్‌తో కలసి క్యూలైన్లను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఇఒ మాట్లాడుతూ రోజుకు 50వేలమంది భక్తులు టిక్కెట్లు, టోకెన్లు కలిగి వస్తారని, వారందరినీ సమయానికి క్యూలైన్లలోనికి అనుమతించాలని సూచించారు. సామాన్యభక్తుల క్యూలైన్లను పటిష్టంగా అమలుచేయాలని ఆదేశించారు.

# హైకోర్టులో ఒప్పంద ప్రాతిపదికన లా క్లర్క్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హై కోర్టులో ఒప్పంద ప్రాతిపదిక(కాంట్రాక్ట్) అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 5 లా క్లర్క్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఈ నోటిఫికేషన్‌లో వెల్లడించారు.. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునేవారు ఐదేళ్ల లేదా మూడేళ్ల లా డిగ్రీ కోర్సులో తప్పనిసరిగా ఉత్తీర్ణత పొంది ఉండాలి. ఆసక్తి కలిగిన వారు ఆఫ్‌లైన్ విధానంలో జనవరి 17, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవల్సి ఉంటుంది. నింపిన దరఖాస్తులను.. రిజిస్ట్రార్, హైకోర్ట్ ఆఫ్ అమరావతి, నేలపాడు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ చిరునామాకు పంపించవల్సి ఉంటుంది. ఎలాంటి రాత పరీక్ష లేకుండానే కేవలం అభ్యర్థుల విద్యార్హతలు, మెరిట్ మార్కులు, వైవా వాయిస్ తదితరాల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. ఎంపికైన వారికి నెలకు రూ. 35,000 వరకు జీతంగా చెల్లిస్తారు.

# చారిత్రక ఘట్టానికి నేడు అంకురార్పణ

- రూ.2 లక్షల కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన
- ఉత్తరాంధ్ర చరిత్రను తిరగరాయనున్న మోదీ
- కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక తొలి మెగా కార్యక్రమం ఇది



**విశాఖపట్నం, జనవరి, 07, ప్రభాతవార్త**

తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉత్తరాంధ్ర అభివృద్ధిపై దృష్టి సారించింది. వెనుకబాటు తనం నుంచి ఉత్తరాంధ్రను బయటకు తీసుకువచ్చి ప్రగతి వైపు నడిపించాలని లక్ష్యంతో అడుగులు ముందుకు వేసింది. ఉత్తరాంధ్ర ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం తప్ప వేరే మార్గం లేదని భావించిన ఈ ప్రభుత్వం పెద్ద ఎత్తున పరిశ్రమలను ఈ ప్రాంతానికి తీసుకురావడంపై ప్రధానంగా దృష్టి సాధించి అనతి కాలంలోనే ఈ ఆలోచనను కార్యరూపంలోకి తీసుకువచ్చింది. ఆర్థికంగా దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్ను ఆదుకోవడానికి ప్రధాని మోదీ చేయూతనందించి ఈ రాష్ట్రం మళ్ళీ కోలుకునే అవకాశాలు కల్పించారు. దాదాపు రెండు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను ఉత్తరాంధ్రకు మళ్ళించి ఈ ప్రాంతంలో

8లో..




లక్ష 85 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో అనకాపల్లి జిల్లా పూడిమడక వద్ద ఎన్.టి.పి.సి ఏర్పాటు చేస్తున్న గ్రీన్ హైడ్రోజన్ హబ్ ప్రాజెక్ట్ నమూనా చిత్రం. దీనికి బుధవారం ప్రధాని మోదీ వర్చువల్ గా శంకుస్థాపన చేయనున్నారు



## ప్రధాని సభకు.. ఏర్పాట్లు పూర్తి

**భారీగా తరలిరానున్న కూటమి శ్రేణులు**

**3లక్షల మందికి పైగా హాజరవుతారని అంచనా**

**రోడ్ షోకు కట్టుదిట్టమైన భద్రత**

**భద్రతా బలగాల కనుసనల్లో ఏయూ గ్రౌండ్స్**

**విశాఖపట్నం, జనవరి, 07, ప్రభాతవార్త**

విశాఖలో బుధవారం జరగనున్న ప్రధాని మోదీ బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రధాన వేదిక ఇప్పటికే దాదాపు సిద్ధమైంది. ఈ సభకు సుమారు మూడు లక్షల మంది హాజరవుతారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. తెలుగుదేశం, బిజెపి, జనసేన

వివరాలు 8లో..



## ప్రధాని, సీఎం, డిప్యూటీ సీఎం పర్యటనల వివరాలు



**విశాఖపట్నం, జనవరి, 07, ప్రభాతవార్త**

దేశ ప్రధాని నరేంద్ర మోదీ విశాఖ పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి. 8వ తేదీ బుధవారం సాయంత్రం 4.15 గం.లకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విమానంలో విశాఖపట్నంలోని ఐఎన్ఎస్ డేగ విమానాశ్రయానికి చేరుకుంటారు. సా.4.45 గం.ల నుండి 5.30 గం.ల వరకూ రోడ్డు షోలో పాల్గొంటారు. సా.5.30 గం.ల నుండి 6.45 గం.ల వరకూ ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళశాల మైదానం సభా వేదిక వద్ద నుండి వర్చువల్ గా పలు శంఖుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేసి బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. సాయంత్రం 6.50 గం.లకు సభా వేదిక నుండి బయలుదేరి విశాఖ విమానాశ్రయానికి చేరుకుని రాత్రి 7.15 గం.ల విశాఖ నుండి విమానంలో భువనేశ్వర్ బయలుదేరి వెళతారు. మొత్తం మీద ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విశాఖలో సుమారు 3 గం.ల పాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొనబోతున్నారు.

**ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన వివరాలు**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం ఉదయం 10 గంటల 45 నిమిషాలకు కుప్పం నుంచి రోడ్డు మార్గంలో కుప్పంలోని ద్రవిడియన్ యూనివర్సిటీ హెలిపాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్లో 11 గంటల 25 నిమిషాలకు బెంగళూరు ఎయిర్ పోర్టు చేరుకుంటారు. 11 గంటల 35 నిమిషాలకు ప్రత్యేక విమానంలో బయలుదేరి 12: 45 గంటలకు విశాఖపట్నం ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారు. 1:05 గంటలకు విశాఖలోని పోర్టు గెస్ట్ హౌస్ కి చేరుకుని కాసేపు విశ్రాంతి తీసుకుంటారు. అక్కడి నుంచి 3:45 గంటలకు బయలుదేరి నాలుగు గంటలకు ఐఏఎస్ డేగ విమానాశ్రయానికి చేరుకుంటారు. నాలుగు గంటల 15 నిమిషాలకు ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వాగతం పలుకుతారు. 4:20 గంటలకు ప్రధానితో పాటు చంద్రబాబు నాయుడు రోడ్ షోలో పాల్గొంటారు. సాయంత్రం 5.30 గంటలకు ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్లో ఏర్పాటుచేసిన బహిరంగ సభ వేదిక వరకు చేరుకుంటారు. సభా కార్యక్రమం అనంతరం 6: 55 నుంచి 7:05 గంటల వరకు ఐఎన్ఎస్ డేగాలో ప్రధాని వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 7:20 గంటలకు చంద్రబాబు విశాఖ విమానాశ్రయం చేరుకుంటారు. 7: 30 గంటలకు బయలుదేరి 8: 20కి విజయవాడ విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి నుంచి

వివరాలు 8లో..

## మూడు జెండాల.. ముచ్చటైన సభ

**విశాఖపట్నం, జనవరి, 07, ప్రభాతవార్త**

ప్రధాని సభ అంటే మాటలా!.. ప్రధాని మూడు గంటల పాటు విశాఖలో పర్యటిస్తున్నారంటే ఎన్ని ఏర్పాట్లు ఉండాలి.. ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.. గడిచిన వారం రోజులుగా అన్ని విభాగాలు ప్రధాని పర్యటనను విజయవంతం చేసే పనిలో తల మునకలై ఉన్నాయి. సభ కార్యక్రమానికి సమయం దగ్గర పడుతున్న తరుణంలో ఈ పనులు మరింత వేగవంతమయ్యాయి. సభా ప్రాంగణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత బలగాలు బందోబస్తు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఇప్పటివరకు సభలు అనేకం జరిగాయి. ఇవన్నీ ఒక ఎత్తు అయితే కూటమి జండాలపై సభా ప్రాంగణంలో ఆసక్తికరమైన చర్చ జరిగింది. ఇప్పటివరకు జరిగిన సభల్లో ఎగిరేది ఒక పార్టీ జెండా మాత్రమే. కానీ ఈ సభలో రెపరెపలాడేవి మూడు విభిన్న పార్టీల జెండాలు. తెలుగుదేశం, జనసేన,బిజెపి కూటమిగా ఏర్పడిన తర్వాత విశాఖలో జరుగుతున్న తొలి సభలో తమ జండాలు ప్రస్ఫుటంగా కనిపించాలన్న తపనతో ఒక్కో పార్టీ వేలాది జెండాలను సిద్ధం చేస్తోంది. సభా ప్రాంగణానికి సమీపంలోని ఒకే చోట బిజెపి,టిడిపి,జనసేన పార్టీలో జండాలను సిద్ధం చేయడానికి పదుల సంఖ్యలో జనం పనిచేయడం అందరి దృష్టిని ఆకర్షించింది.



## ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి నాదెండ్ల, పురందేశ్వరి



**విశాఖపట్నం, జనవరి, 07, ప్రభాతవార్త**

విశాఖలో బుధవారం జరగనున్న ప్రధాని మోదీ బహిరంగ సభ ఏర్పాట్లను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఈ రాష్ట్ర ప్రగతికి సోపానమని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా మోదీ విశాఖకు వస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శ్రీకారం తిడుతున్నారని, ఉత్తరాంధ్ర భవిష్యత్తుకు ఇది అంకురార్పణ అని పురందేశ్వరి అన్నారు. తెలంగాణలో బిజెపి పార్టీ ఆఫీస్ మీద దాడి జరగడం దురదృష్టకరమైన అన్నారు. దాడికి కారణమైన వారిని గుర్తించి తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడి శోచనీయం అని ఆమె చెప్పారు. కదా స్టీల్ ప్లాంట్ ని గాడిలో పెట్టాలని కేంద్రం భావిస్తోందని, ఒక మంచి ప్యాకేజి ఇచ్చి స్టీల్ ప్లాంట్ ను ఆదుకోవాలని ఉక్కు మంత్రి కుమారస్వామి

వివరాలు 8లో..

## విశాఖకు క్యూ కడుతున్న కేంద్ర,రాష్ట్ర మంత్రులు

**ప్రధాని సభా ప్రాంగణాన్ని పరిశీలించిన అతిరథ మహారథులు**



**విశాఖపట్నం, జనవరి, 07, ప్రభాతవార్త**

ప్రధాని మోదీ సభా కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు కేంద్ర,రాష్ట్ర మంత్రులు, కూటమి పార్టీల ముఖ్య నాయకులు ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్ క్యూ కడుతున్నారు. మంగళవారం ఉదయం నుంచి కూటమి పార్టీల ముఖ్యులు సభా ప్రాంగణానికి వచ్చి ఏర్పాట్లు పర్యవేక్షించి వెళుతున్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడారు.

వివరాలు 8లో..



## మోడీ సభకు 'వీరమహిళలు' తరలి రావాలి

**సమావేశంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పిలుపు**

**ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి నాదెండ్ల మనోహర్**



**విశాఖపట్నం, జనవరి, 07, ప్రభాతవార్త**

విశాఖలో బుధవారం జరగనున్న ప్రధాని సభను విజయవంతం చేయడానికి జనసేన వీర మహిళలు హాజరుకావాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి రావడానికి వీర మహిళలు ఏ విధంగా

వివరాలు 8లో..



## అవంతిలో జాతీయ నూతన విద్యా విధానం ఎన్.ఐ.ఆర్.ఎఫ్‌పై అవగాహన



విశాఖపట్నం, జనవరి, 07, ప్రభాతవార్త

అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ( అటానమస్ ), తగరపువలస జాతీయ నూతన విద్యా విధానం 2020 ఎన్.ఐ.ఆర్.ఎఫ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా ప్రొఫెసర్ ఎన్.వి రమణ రావు , డైరెక్టర్ ఆఫ్ ఎన్.ఐ.టి రాయపూర్ అండ్ డైరెక్టర్ ఇంచార్జ్ ఆఫ్ ఎన్.ఐ.టి ఆంధ్ర ప్రదేశ్ కళాశాల అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత కేంద్ర మంత్రివర్గం 2020 జూలై 29న ఆమోదించిందని. ఇది భారతదేశ నూతన విద్యావ్యవస్థ దృక్పథాన్ని వివరిస్తుందని. ముఖ్య ఉద్దేశ్యము విద్యార్థులలో ఆత్మవిశ్వాసం నింపడానికి. అభ్యాసం ఎక్కువగా ఉంటే మనలో మనకి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని వివరించారు. ఈ విద్యా విధానంలో యువత సామర్థ్యం, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యా నైపుణ్యాలకు నూతన విద్యా విధానం కొత్త రూపం ఇచ్చిందని అలాగే విద్యార్థులను భాగస్వామ్యము చేసే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని. ఈ కార్యక్రమము అమలు కోసం ఉన్నత విద్యాసంస్థల అమల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, యూనివర్సిటీలు, వివిధ ఉన్నత విద్యా సంస్థల పాత్ర పోషిస్తున్నాయి. విద్యాసంస్థలో ఉన్నత ప్రమాణాలు ఉండాలని, నాణ్యమైన విద్య అందించాలని దీని ముఖ్య ఉద్దేశ్యము. కామన్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ , డిజి లాకర్ వంటి సౌకర్యాలను అందుబాటులోనికి తీసుకొని వచ్చారు. కార్యక్రమానికి కోఆర్డినేటర్ గా మేనేజ్మెంట్ విభాగాధిపతి డా. యు. రాము అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ , డైరెక్టర్ డా. ఎ. చంద్రశేఖర్ , వివిధ శాఖలకు చెందిన విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## 36 గంటల ఉక్కు నిరాహారదీక్ష ప్రారంభం

-ఉక్కును ప్రభుత్వ రంగంలో కొనసాగేలా ప్రధాని మోదీ ప్రకటన చేయాలని డిమాండ్



గాజువాక, జనవరి, 07, ప్రభాతవార్త

విశాఖ ఉక్కు ను ప్రభుత్వ రంగ సంస్థగా కొనసాగిస్తూ సెయిల్ లో విలీనం చేస్తున్నట్లు ప్రధాని ప్రకటన చేయాలని,ఉద్యోగుల వేతనాలు వెంటనే చెల్లించాలనే డిమాండ్ లతో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం దీక్షా శిబిరం వద్ద మంగళవారం ఉదయం 8 గంటలకు 36 గంటల నిరాహార దీక్ష ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ బుధవారం విశాఖ రానున్న ప్రధాని మోదీ ఉక్కును రక్షిస్తామని ప్రకటించాలని కోరారు. ఈ దీక్షా కార్యక్రమంలో ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్,కె ఎస్ ఎన్ రావు,జె.అయోధ్య రామ్,నీరుకొండ రామచంద్రరావు, యు. రామస్వామి,వరసాల శ్రీనివాసరావు,వై టి దాస్,కారు రమణ,దాసరి సురేష్ బాబు,రామారావు, మాటూరు శ్రీనివాసరావు, డివి రమణా రెడ్డి,ఉరుకూటి సుహాసిని వివిధ యూనియన్ల నాయకులు పాల్గొన్నారు. పాల్గొన్నారు. రాత్రి అయినా సరే నాయకులు, కార్మికులు మొక్కవోని ఉత్సాహంతో దీక్షలో పాల్గొనడం విశేషం. కాగా,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటుచేశారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

### గాజువాక ఎమ్మార్వో తోట శ్రీవల్లి



అగనంపూడి, జనవరి, 07, ప్రభాతవార్త

పెదమడక శివారు రెవెన్యూ సదస్సు 85, వార్డు అగనంపూడి పునరావాస కాలనీ పెదమడక మల్లికార్జున్ హాలు వద్ద జరిగిన రెవెన్యూ సదస్సులో ముఖ్య అతిధి గాజువాక మండల తాసిల్దార్ తోట శ్రీవల్లి మాట్లాడుతూ భూ సమస్యలు సత్వర పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులో నిర్వహిస్తుందని అన్నారు. రెవెన్యూ పరమైన సమస్యలకు పరిష్కరించేందుకు రెవెన్యూ యంత్రాంగం ప్రజల వద్దకే వచ్చి రెవెన్యూ పరమైన సమస్యలు దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిష్కరించడం జరుగుతుంది భూ సరిహద్దుల సమస్యలు భూములు ఆక్రమణలు భూ వివరాలలో తేడాలు సర్వే రికార్డు లో నమోదైన తప్పులు కబ్జాలతో ప్రజల కోల్పోయిన భూములు వారసత్వం పేర్ల నమోదు సర్వే నంబర్ మార్పులు మా దృష్టికి తీసుకువచ్చి నట్లయితే పరిష్కరిస్తామని అన్నారు. 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు ప్రసాద్ జనసేన పార్టీ నాయకులు దుల్ల రామానాయుడు , టీడీపి అధ్యక్షులు కర్రి దశరథ ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ గత ప్రభుత్వం సర్వే నెంబర్ 56లో గురుకుల పాఠశాలకు కేటాయించిన 16ఎకరాలను రద్దుచేసి దానిలో అగనంపూడి పరిసర ప్రాంతాలు కలుపుకొని అగనంపూడి ప్రత్యేక రెవెన్యూ మండలం చేయాలని , పునరావాస కాలనీ లో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరారు. స్మశానం స్థలం కేటాయించాలని పెద మల్లె మర్రిపాలెం రైతు భూ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం తాసిల్దార్ కి అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో గంతకోరు అప్పారావు, చిందుల రాజు బి సుబ్బారావు, బండారు చందు రమేష్ శక్తి తిలకొటలక అచ్యుత్ మోడిసి వెంకట్రావు దొక్కా రమేష్ ఏ మంగరాజు, బిజెపి నాయకులు కోమరి తాతారావు జనసేన పార్టీ నాయకులు మేడిశెట్టి విజయ్ మజ్జి శ్రీను పామల వంశీకృష్ణ కూటమి మహిళా నాయకురాలు వి గీతా అప్పలాజ్జ పి పైడ్రజ్యం పద్మ, రెవెన్యూ సిబ్బంది ఎస్ మృదుల పరమేశ్ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఫోటో వుంది 2 అల్లిపురం,

## రెండోసారి వైజాగ్‌లో ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ అవార్డ్స్ ఫంక్షన్

విశాఖపట్నం, జనవరి, 07, ప్రభాతవార్త




ఇండియన్ ఫిలిం మేకర్స్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ అవార్డ్ ఫంక్షన్ సెకండ్ టైం ఇన్ వైజాగ్ నిర్వహించనున్నారు. దేశంలో నలుమూలల నుంచి 24 విభాగాల సంబంధించిన సినీ కళాకారులకు వివిధ కేటగిరి లో అవార్డ్సు ప్రధానం చేయడం జరిగింది. ఈకార్యక్రమం ఐఎఫ్ఎం ఏ నేషనల్ సెక్రటరీ పులగం రామచంద్ర రెడ్డి ఐఎఫ్ఎం నేషనల్ ప్రెసిడెంట్ దలీప్‌కుమార్ హెచ్ ఆర్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథులుగా డా. జాలాది విజయ ,స్టార్ మేకర్ సత్యానంద్ సినీ యాక్టర్ అంబటి శ్రీనివాస, ఎక్స్ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, ప్రముఖ పెద్దలు పాల్గొన్నారు. ఈ అవార్డు కార్యక్రమంలో శివ సంస్థాని ఆర్ట్ అకాడమీ గురు శశికళ కృష్ణ ఆధ్వర్యంలో క్లాసికల్ డాన్స్ ఫ్యూషన్ అద్భుతం గా జరిగింది. ఈ అవార్డు ఫంక్షన్ లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి .

## రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ నుండి పదవీ భాద్యతల పత్రాన్ని అందుకున్న డాక్టర్ సుజాత

జగదాంబ, జనవరి, 07, ప్రభాతవార్త

ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ డైరెక్టర్ గా నియమించబడి భాద్యతలు చేపట్టుటకు డా"ఈతలపాక సుజాత మంగళవారం విజయవాడలోని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ కె.కన్నబాబు ఐఏఎస్ చేతుల మీదగా నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సంధర్బంగా ఆమె రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ కె.కన్నబాబు ఐఏఎస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచరపాలెం అరుంధతి సంక్షేమ సేవ సంఘం ప్రధాన కార్యదర్శి ఇ. ఈశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ స్వచ్ఛ బెటాలియన్‌గా పందలపాక ఐటిబిపి



ఆనందపురం, జనవరి, 07, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని పందలపాకలో ఉన్న 56 వ ఇండో-టిబెటిన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్( ఐటిబిపి) బెటాలియన్ 2023 సంవత్సరానికి గాను ఉత్తమ స్వచ్ఛ బెటాలియన్ అవార్డు అందుకుంది. ఒడిశా లోని ఖుర్దా బెటాలియన్ లో మంగళవారం బెటాలియన్ ల 63 వ వార్షికోత్సవం వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా హెూమ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి నిత్యానంద రాయ్ బెటాలియన్ కమాండెంట్ ధర్మేందర్ కుమార్ భటేరియా కు ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1962లో ఆవిర్భవించిన ఐటిబిపి ఫోర్స్ గార్డులు లడక్ లోని కారకోరంపాస్ నుంచి అరుణాచల్ ప్రదేశ్ లోని జాచెప్ లా వరకు ఇండియా- చైనా సరిహద్దుగా గల 3488 కిలోమీటర్ల పరిధిలో కాపలా కాస్తున్నారని తెలిపారు. సరిహద్దు భద్రతతో పాటు దేశ అంతర్గత భద్రత విధులలో కూడా ఫోర్స్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. కాగా 2021 లో కూడా స్వచ్ఛ బెటాలియన్ ట్రోఫీని గెలుచుకుంది అలాగే 2020, 2022లలో నాన్ బోర్డర్ స్వచ్ఛ బెటాలియన్ అవార్డును సాధించింది. ఈ నాలుగు అవార్డులను కమాండెంట్ భటేరియా అందు కోవడం విశేషం.

## చందన దీక్షాదారులతో హోరెత్తిన సింహాచల గ్రామం

### ఘనంగా గ్రామ తిరువీధి

సింహాచలం, జనవరి, 07, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి చందన దీక్షాదారులతో సింహాచలం గ్రామం హెూరెత్తింది. ప్రతి ఏడాది సింహాచలంలో వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దీక్షలు భక్తులు వేస్తూ ఉంటారు.. శ్రీ చందన పెరిమాల్ పీఠం సానబోయిన రాజు ఆధ్వర్యంలో మంగళవారం భారీ గ్రామ తిరువీధి జరిపారు.. భక్తుల హరినామ స్మరణలు, కోలాటాలు, గరిడీలతో అత్యంత వైభవంగా జరిగింది. ఈ గ్రామ త్రి వీధిలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. భక్తులు ఈ దీక్షను 32 రోజులు దీక్షలు 40 రోజులుగా దీక్షలు చేపట్టారు. ఈ దీక్షల విరమణ జనవరి 12న భోగి పర్వదినం ముందు పూర్తి కానుంది .. సింహాచలం సర్పంచ్ ఇంకెందుకు దేవస్థానం చందన మాలలు వేసిన భక్తులందరికీ దీక్ష విరమణ రోజున, స్వామివారి ప్రసాదంతో పాటు, ఉచిత దర్శనాన్ని కూడా కల్పిస్తున్నారు..

## అవంతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఫ్రెషర్స్ డే వేడుకలు

విశాఖపట్నం, జనవరి, 07, ప్రభాతవార్త

విజయనగర ప్రాంతంలో ప్రముఖ ఫార్మాసీ విద్యాసంస్థలలో ఒకటైన అవంతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ లో ఫ్రెషర్స్ డే వేడుకలను ఎంతో ఉత్సాహంతో, ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించింది. బి.ఫార్మసీ , ఫార్మ్.డి మొదటి సంవత్సరం విద్యార్థులను ఆహ్వానించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి సంస్థ యాజమాన్యం, అధ్యాపకులు మరియు విద్యార్థులు హాజరయ్యారు. సంప్రదాయ దీపప్రజ్వలన కార్యక్రమంతో వేడుకలు ప్రారంభమై, ఆ తరువాత సాంస్కృతిక ప్రదర్శనలు, ఆటలు పోటీలు నిర్వహించారు. డాక్టర్ ఎం.బి.వెంకటపతి రాజు , అవంతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ , తన ఆహ్వాన ప్రసంగంలో జాతి భవిష్యత్తు నిర్మాణంలో విద్య యొక్క ప్రాధాన్యతను వివరించారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా మద్దిగ్రామంలో కబడ్డీ టోర్నమెంట్

పద్మనాభం, జనవరి, 07, ప్రభాతవార్త



మండలంలో మద్దిగ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుండి 13 వరకు కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఎంపీపీ రాంబాబు చెప్పారు, మండల వైసీపీ యూత్ అధ్యక్షుడు బుగత సత్యనారాయణ చెప్పారు. ఈ టోర్నమెంట్ ను విజయవంతం చేయాలని వారు కోరారు. అయితే క్రీడాకారులు 25 సంవత్సరాలు లోబడి ఉండాలని, ఆధార కార్డు తీసుకురావాలని, యూనిఫారం కలిగి ఉండాలని, న్యాయనిర్ణేతల నిభందనలకు లోబడి ఉండాలని వారు అన్నారు. అయితే మొదటి బహుమతి 7 వేలు, రెండవ బహుమతి ఐదు వేలు, మూడవ బహుమతి మూడు వేల రూపాయలు విజేతలకు ఇవ్వనున్నట్లు వారు అన్నారు.

## బాలభాను విద్యాలయంలో విదేశీయుల పర్యటన



మాధవదార, జనవరి, 07, ప్రభాతవార్త

మురళి నగర్ బాలభాను విద్యాలయంలో 30 మంది విదేశీయులు మంగళవారం పర్యటించారు. స్పెయిన్, అర్జెంటీనా, అమెరికా, స్విజర్లాండ్, ఆస్ట్రేలియా తదితర దేశాల నుండి ప్రతి సంవత్సరం జనవరి నెలలో జరుపుకునే గురుపూజ మహెూత్సవానికి హాజరవుతారు. ఈ సందర్భంగా బాలభాను విద్యాలయమును సందర్శించి పిల్లలతో మమేకమై విద్యార్థులతో భగవద్గీత కూడా ఆలపించారు. ఈ విద్యాలయంలో ఉన్నటువంటి ఆధ్యాత్మిక విద్య కార్యక్రమాలు బాగున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమం లో బాలభ్గాను విద్యాలయం కరస్పాండెంట్ బి ఆర్ కే రాజు, జగద్గురు పీఠం భౌగోళిక చైర్మన్ కే. గురు ప్రసాద్, పాఠశాల డైరెక్టర వి.పార్వతీ, పి.రవిశంకర్, ప్రిన్సిపల్ ఎస్వి శుభశ్రీ, ఉప ప్రిన్సిపల్ టీ మనోరమణి, వ్యాయామ సంచాలకు సిహెచ్ రమణ రావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫణికుమార్‌కు ఘన నివాళులు

### మృతుడు కుటుంబానికి అండగా ఉంటాం గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్



గాజువాక, జనవరి, 07, ప్రభాతవార్త

ఉన్నతవిద్యను అభ్యసించేందుకు కెనడా వెళ్లి ఆకస్మికంగా మృతి చెందిన పిల్లి ఫణి కుమార్ పార్థివదేహం సోమవారం రాత్రి విశాఖకు చేరుకుంది. మంగళవారం గాజువాక చట్టివానిపాలెం గ్రామంలో ఫణికుమార్ పార్థివదేహాన్ని గాజువాక ఎమ్మెల్యే,టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పరామర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫణి కుమార్ తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కుమారుడు మృతదేహాన్ని కెనడా దేశం నుండి భారతదేశానికి తిరిగి రావడానికి విశేష కృషి చేసిన శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావుకి, విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీ భరత్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఫణి కుమార్ ను ఆఖరి చూపుని చూసుకుని శోకసంద్రంలో మునిగిన అతని తల్లిదండ్రులను వారి కుటుంబ సభ్యులను పల్లా శ్రీనివాసరావు ఓదార్చి ధైర్యం చెప్పారు. ఏప్పుడు సహాయ సహకారాలు కావాలన్నా అండగా ఉంటామని హామీయిచ్చారు.

## ఎస్‌యుడి లైఫ్లెంచెస్ ప్రారంభం

విశాఖపట్నం, జనవరి, 07, ప్రభాతవార్త

పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల కోసం ఎస్ యు డి కార్యక్రమాన్ని రూపొందించింది. ఇందులో మూడు విభాగాలుగా ఏర్పాటు చేశారు. అధిక వడ్డీకి ప్రాధాన్యత ఈక్విటీ మార్కెట్ యాజమాన్యంలో తక్కువగా ఉంటాయి వీటిని మిడ్ క్యాప్ అని అంటారు. ప్రదర్శించినప్పటికీ దీన్ని లాడ్జ్ కాపడతారు. క్యాప్ షఉస్ చీలతో పోలిస్తే అవి దీర్ఘకాలంగా అధిక రాబడి అందిస్తాయి వీటిని వృద్ధి అని అంటారు.

## ఐఎన్ఎస్ కద్మత్ 9వ వార్షికోత్సవం



విశాఖపట్నం, జనవరి, 07, ప్రభాతవార్త

ఐఎన్ఎస్ కద్మత్ 9వ వార్షికోత్సవం ఈఎంసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సబ్ మెరైన్ 2016 జనవరి 7న ప్రారంభించారు స్వదేశీ ఇంకా నిర్మించిన యుద్ధనౌక భారతదేశం యొక్క సాంకేతిక పురోహితులను, స్వవలంబ నను తెలుపుతుంది. అధునాతన సెన్సార్లు, ఆయుధ వ్యవస్థలతో కూడిన ఈ యుద్ధ నౌక సముద్రంలో తమ ప్రతిభను చూపుతుంది.

## మొదటి పేజీ నుంచి

## చారిత్రక ఘట్టానికి నేడు అంకురార్పణ

ఉన్న వెనుకబాటుతనాన్ని పూర్తిగా నిర్మూలించే బాధ్యత తీసుకున్నారు. ఉపాధి లేక వలసబాట పట్టే ఉత్తరాంధ్ర ప్రజల కష్టాలు కడితే సమయం ఆసన్నమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చూపిన చొరవతో అనేక భారీ ప్రాజెక్టులు ఉత్తరాంధ్రకు రాబోతున్నాయి. ఈ ప్రాజెక్టులకు ప్రధాని మోదీ బుధవారం శంకుస్థాపన చేయనున్నారు.

**ప్రధాని వర్చువలుగా శంకుస్థాపన చేసే ప్రాజెక్టులు ఇవే**

విశాఖపట్నం సమీపంలోని పూడిమడక వద్ద అత్యాధునిక ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ గ్రీన్ హైడ్రోజన్ హబ్ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. హరిత ఇంధనం, సుస్థిర భవిష్యత్తు దిశగా అంకితభావంతో ఆయన వేసిన మరో ముందడుగిది. జాతీయ గ్రీన్ హడ్రోజన్ మిషన్ లో భాగంగా ఇదే తొలి గ్రీన్ హైడ్రోజన్ హబ్. ఈ ప్రాజెక్టు పెట్టుబడి దాదాపు రూ. 1,85,000 కోట్లు. 20 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాల్లో పెట్టుబడి ఇందులో భాగం. తద్వారా, రోజుకు 1500 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యంతో ఇది దేశంలోని అతిపెద్ద సమీకృత గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కేంద్రాల్లో ఒకటిగా మారింది. దానితోపాటు హరిత మిథనాల్, హరిత యూరియా, పర్యావరణ హిత వైమానిక ఇంధనం సహా రోజుకు 7500 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తులను అందించగల సామర్థ్యం ఉన్న ఈ ప్రాజెక్టు ప్రధానంగా ఎగుమతి మార్కెట్ ను లక్ష్యంగా పని చేస్తుంది. 2030 నాటికి 500 గిగావాట్ల శిలాజేతర ఇంధన సామర్థ్యాన్ని సాధించాలన్న లక్ష్యం దిశగా భారత్ కు ఈ ప్రాజెక్టు విశేషంగా సహాయపడుతుంది.ఆంధ్రప్రదేశ్ లో రూ. 19,500 కోట్ల విలువైన వివిధ రైల్వే, రోడ్డు ప్రాజెక్టులను ప్రధానమంత్రి జాతికి అంకితం చేయడంతోపాటు శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు. ఇందులో భాగంగా పలు ఇతర ప్రాజెక్టులతోపాటు విశాఖపట్నంలో దక్షిణ తీర రైల్వే ప్రధాన కార్యాలయానికి శంకుస్థాపన చేస్తారు. ఈ ప్రాజెక్టులు రద్దీని తగ్గించి, అనుసంధానాన్ని పెంచుతాయి. దానితోపాటు ఈ ప్రాంత సామాజిక, ఆర్థిక వృద్ధినీ మెరుగుపరుస్తాయి.ఆరోగ్య రక్షణ సదుపాయాల కల్పనతోపాటు చౌక ధరల్లో వైద్యాన్ని అందించాలన్న ప్రధాని దార్శనికతలో భాగంగా అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో భారీ ఔషధ పార్కుకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. దీని ద్వారా వేలాది మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. అంతేకాకుండా, విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక కారిడార్, విశాఖపట్నం-కాకినాడ పెట్రోలియం, రసాయన, పెట్రోకెమికల్ పెట్టుబడి ప్రాంతానికి సమీపంలో ఉండడం వల్ల ఆర్థిక వృద్ధి వేగవంతం కావడానికి దోహదపడుతుంది.చెన్నై బెంగళూరు పారిశ్రామిక కారిడార్ లో భాగంగా తిరుపతి జిల్లాలో కృష్ణపట్నం పారిశ్రామిక ప్రాంతానికి (కేఆర్ఐఎస్ సిటీ) కూడా ప్రధానమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ఇది జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి కార్యక్రమం ద్వారా చేపట్టిన ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు. పర్యావరణ హిత అధునాతన పారిశ్రామిక నగరంగా ఇది రూపొందనుంది. తయారీ రంగంలో దాదాపు రూ. 10,500 కోట్ల పెట్టుబడులను ఆకర్షించడానికి ఈ ప్రాజెక్టు సిద్ధంగా ఉంది. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష ఉద్యోగాలను కల్పిస్తుందని అంచనా. జీవనోపాధిని గణనీయంగా పెంపొందించడంతోపాటు ప్రాంతీయ పురోగతికి ఈ ప్రాజెక్టు చోదకంగా నిలుస్తుంది.

## ప్రధాని సభకు.. ఏర్పాట్లు పూర్తి

పార్టీల ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇప్పటికే నియోజకవర్గాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున క్యాడర్ను సభకు తరలించేందుకు ఏర్పాటు చేశారు. సభ కార్యక్రమానికి ముందు ప్రధాని మోదీ స్థానిక వెంకటాద్రి వంటిల్లు హెూటల్ నుంచి ఓపెన్ టాప్ వాహనంలో సభ వేదిక వరకు రోడ్డు షో నిర్వహించనున్నారు. ఈ రోడ్ షో లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు అడగకుండా సెక్యూరిటీని ముమ్మరం చేశారు. ఇది ఇలా ఉండగా ప్రధాన వేదిక వద్ద భద్రతకు పెద్ద ఎత్తున పోలీస్ బలగాలను మోహరించారు. వివిధ జిల్లాల నుంచి పోలీస్ బలగాలను విశాఖకు రప్పించి సభా ప్రాంగణ పరిసర ప్రాంతాల సైతం వారి అధీనంలోకి తీసుకున్నారు. కాగా ప్రధాని మోదీ సభా కార్యక్రమానికి సంబంధించి వేదిక వద్ద మంగళవారం మాక్ డ్రిల్ నిర్వహించారు.

## ప్రధాని, సీఎం, డిప్యూటీ సీఎం పర్యటనల వివరాలు

రోడ్డు మార్గంలో రాత్రి 9 గంటలకు తాడేపల్లి నివాసానికి చంద్రబాబు చేరుకుంటారు.

**డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పర్యటన వివరాలు**

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బుధవారం విశాఖ పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి. మ.12 గంటలకు విశాఖకు చేరుకుంటారు. సా.4:15 గంటలకు ఐ ఎన్ ఎస్ డేగాలో చంద్రబాబుతో కలిసిమోదీకి స్వాగతం పలకనున్నారు. సా.4:45 నుంచి మోదీ, చంద్రబాబు తో కలిసి పవన్ కళ్యాణ్ రోడ్‌షో లో పాల్గొంటారు. సా.5:30 గంటల నుంచి ప్రధాని మోదీ సభలో పాల్గొననున్నారు. రాత్రి 7:25 గంటలకు విమానంలో గన్నవరం పవన్ కళ్యాణ్ బయలుదేరి వెళ్తారు.

## ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి నాదెండ్ల, పురందేశ్వరి

ఆలోచిస్తున్నారుని పురందేశ్వరి చెప్పారు.స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల జీతభత్యాల విషయంపై కేంద్ర మంత్రి చర్చిస్తున్నారని ఆమె తెలియజేశారు.

**దక్షిణాది రాష్ట్రాలకూ కేంద్రం పెద్ద పీట**

ఇది ఇలా ఉండగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రం పెద్దపీట వేస్తోందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ కు సుమారు రెండు లక్షల కోట్ల రూపాయల విలువైన భారీ ప్రాజెక్టులను మంజూరు చేశారంటే ఈ ప్రాంతం పై ప్రధాని మోదీకి ఉన్న మమకారాన్ని అర్థం చేసుకోవచ్చని అన్నారు. భవిష్యత్తులో ఉత్తరాంధ్ర అద్వితీయమైన ప్రగతి సాధిస్తుందని మనోహర్ చెప్పారు.

## విశాఖకు క్యూ కడుతున్న కేంద్ర,రాష్ట్ర మంత్రులు

కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసరావు, బిజెపి శాసనసభ్యుడు విష్ణుకుమార్ రాజు మాజీ ఎమ్మెల్సీ పీవీఎం మాధవ్ తదితరులు వచ్చి సభా ప్రాంగణాన్ని పరిశీలించి వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి భూపతి రాజు మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లో డబుల్ ఇంజన్ సర్కార్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తోందని అన్నారు. రెండు లక్షల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు చేతుల మీదుగా శ్రీకారం చుట్టుపడుతున్నాయి ఇది ఒక పండుగ వాతావరణంలో జరుపుకునేటువంటి సమయం అని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు మాట్లాడుతూ వైసిపి హయంలో రాష్ట్రాన్ని అన్ని విధాలా నాశనం చేశారన్నారు. ఆర్థికంగా చితికిపోయిన ఆంధ్రప్రదేశ్ను ఇప్పుడు నిలదొక్కుకునేలా చేసింది మోదీ అని అన్నారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ ఎన్నికల ముందు సభలో ప్రధాని మోదీ ఏ హామీలు ఇచ్చారో అవన్నీ నెరవేరుస్తున్నారని చెప్పారు. రానున్న రోజుల్లో అనకాపల్లి జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనకాపల్లి ఒక పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి అవ్వడానికి అడుగులు పడుతున్నాయని సీఎం రమేష్ చెప్పారు. విశాఖ ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ లో ప్రధాని మోది సభా ప్రాంగణానికి వచ్చిన ప్రముఖులలో మంత్రులు హెూం మంత్రి వంగలపూడి అనిత,నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర, ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవి, మాజీ మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు , కొండ్రు మురళి, శాసనసభ్యులు కొండబాబు, ఆనందరావు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు తదితరులు ఉన్నారు.

## మోడీ సభకు 'వీరమహిళలు' తరలి రావాలి

శ్రమించారో, ప్రధాని సభను కూడా అదే విధంగా విజయవంతం చేసి, అందరి మన్ననలు అందుకోవాలని వంశీ కృష్ణ పిలుపునిచ్చారు. దక్షిణ నియోజకవర్గం నలుమూలల నుంచి వెయ్యి మందికి పైగా మహిళలు తరలిరావాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ వచ్చిన తర్వాత ప్రధాని ఆధ్వర్యంలో జరుగుతున్న మొట్టమొదటి భారీ సభ ఇదని, రెండు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ఈ ప్రాంతానికి రానున్న నేపథ్యంలో మొదటి సభను విజయవంతం చేసి దేశం యావత్తు మన వైపు చూసేలా చేయాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో వీర మహిళలందరికి గుర్తింపు ఉండే విధంగా చర్యలు చేపడతామని మంత్రి మనోహర్ అన్నారు. నియోజకవర్గాల వారిగా కమిటీల్లో ప్రతి ఒక్కరికి గుర్తింపు వచ్చి విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, వివిధ నియోజకవర్గ ఇన్చార్జి లు, ఉత్తరాంధ్ర జిల్లాల కో అర్డినేటర్లు, జీవీఎంసీ మహిళా కార్పొరేటర్లు, మహిళా వార్డ్ అధ్యక్షులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా
सिरिपुरम ब्रांच / Bank of Baroda
సిరిపురం బ్రాంచ్
1వ అంతస్తు, శ్రావ్య మ్యానర్, సిరిపురం, విశాఖపట్నం-530003.
ఫోన్: 0891-2732865, 2732864, ఇ-మెయిల్: siripu@bankofbaroda.com
(Appendix-IV) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
తేదీ : 03.01.2025
ప్రదేశం: విశాఖపట్నం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి బ్యాంక్ ఆఫ్ బరోడా

బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda
ఎం.వి.పి.కాలనీ బ్రాంచ్, విశాఖపట్నం-530017
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎంవిపి కాలనీ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత: శ్రీ కొత్తపల్లి సాయి కుమార్, తండ్రి : దామోదర చక్రవర్తి కొత్తపల్లి, నివాసం : 45/1, డి.నెం.18-68-1, ఎమ్ఐజి 365, హెచ్‌బి కాలనీ, పెదగంట్యాడ, హెచ్‌బి కాలనీ, విశాఖపట్నం - 530044 మరియు వేరొక చిరునామా: ఫ్లాట్ నెం.101, క్రింద అంతస్తు, హనీ శ్రీనివాసం - 38, డెయిరీ కాలనీ, పెదగంట్యాడ, విశాఖపట్నం - 530044 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం తేదీ.06.10.2024 నాటికి రూ.20,35,187/- ...
తేదీ: 07-01-2025
ప్రదేశం: విశాఖపట్నం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి బ్యాంక్ ఆఫ్ బరోడా

## ప్రధాని విశాఖ పర్యటన విజయవంతం చేయాలి



అనకాపల్లి, జనవరి 7, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్య ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ కృషి ఫలితం గా అనకాపల్లి జిల్లాలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు శంకుస్థాపనకు విచ్చేస్తున్న నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయవలసిన బాధ్యత కూటమి శ్రేణులపై ఉందని మాజీ శాసనమండలి సభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. మంగళవారం పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనకాపల్లి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ కృషి ఫలితంగా అచ్యుతాపురం సేజ్‌లో ఈఎస్ఐ హాస్పిటల్స్, మూడు కేంద్రీయ విద్యాలయాలు మంజూరుకి కేంద్రంతో పోరాడి సాధిం చారని నాగ జగదీష్ అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో నక్కపల్లి మండలం రాజయ్యపేట వద్ద 2685 ఎకరాలలో జపాన్ సంస్థ నిప్పన్ సహకారంతో ఉక్కు కర్మాగారం 1,65,000 లక్షల కోట్ల రూపాయలతో ఉక్కు కర్మాగారం రాబోతుందని దీని మూలంగా 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు పరోక్షంగా ఉపాధి అవకాశాలు వస్తాయని, ముఖ్యంగా పూడిమడక వద్ద 1,85,000 ఎన్టిపిసి సహకారంతో గ్రీన్ హైడ్రోజన్ హబ్ ప్రభుత్వ రంగంలో రాబోతుందని అన్నారు. విభజన చట్టంలో విశాఖ రైల్వే జోన్ ఇచ్చిన హామీ ప్రకారం 54 ఎకరాల భూముల రైల్వే జోన్‌కి జనవరి 8వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సమక్షంలో శంకుస్థాపన కార్యక్రమం చేయబోతున్నారని ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి అనకాపల్లి పార్లమెంట్ నుండి 300 బస్సులలో కూటమి పార్టీ శ్రేణులు తరలి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పిలి జగన్, వేదుల సూర్యప్రభ, బోడి వెంకటరావు, వేగి వెంకటరావు, సాలాపు నాయుడు, బర్నికాన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పోలీసులు గృహ నిర్బంధం సిపిఎం నేత అప్పలరాజు



నక్కపల్లి, జనవరి 7, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం రాజయ్య పేట ప్రాంతంలో ఏర్పాటు తలపెట్టిన బల్క్ డ్రగ్స్ కంపెనీల శంఖు స్థాపనకి బుధవారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విశాఖ పట్నం వస్తున్న సందర్భంగా, పర్యావరణానికి, ప్రజలు ఆరోగ్యాలకు, ప్రాణాలకు, మత్స్యకారుల ఉపాధికి నష్టం కలిగించే బల్క్ డ్రగ్స్ ఏర్పాటు చేయవద్దని,వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితులకు ప్యాకేజీ పరిహారం ఇవ్వాలని నిర్వాసితులు తరుపున పోరాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజును మంగళవారం ఉదయం నుండి ఎస్.రాయవరం మండలం, ధర్మవరంలో పోలీసులు గృహ నిర్బంధం చేశారు.

## హంస వాహనంపై అశ్వారూఢుడు



నక్కపల్లి, జనవరి 7, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం ఉపమాక క్షేత్రంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం హంస వాహనంపై ఉపమాక వెంకన్న తిరువీధి సేవ కన్నుల పండువగా జరిగింది. ఉభయ దేవేరులతో కూడిన స్వామివారిని హంస వాహనంపై పట్టుపీతాంబరాలు, పుష్పమాలలతో అలంకరించగా, పల్లకీలో గోదాదేవి అమ్మవారి ఉత్సవమూర్తిని అలంకరించి మాఢ వీధుల్లో మంగళవాద్యాల మధ్య ఊరేగించారు. తిరువీధుల్లో అనేక మంది భక్తులు హంస వాహనంపై వున్న అశ్వారూఢుడును దర్శించుకున్నారు.

## వర్చువల్ శంకుస్థాపనకి సర్వం సిద్ధం..

### ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న ఆర్డీవో వివి రమణ... కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు...

### విజయవంతానికి కృషి చేయాలి: ఆర్డీవో "వివి రమణ"



నక్కపల్లి, జనవరి 7, ప్రభాతవార్త

భారత ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా విశాఖ వేదిక నుంచి ప్రతిష్టాత్మంగా నిర్మిస్తున్న బల్క్ డ్రగ్ సెంటర్ వర్చువల్ శంకుస్థాపనకి అన్ని ఏర్పాట్లు అధికారులు చేశారు మండలం లోని రాజయ్యపేట– బోయపాడు రహదారి మార్గాల్లో ఉన్న ఖాళీ స్థలంలో వర్చువల్ ప్రారంభోత్సవ సభకు సంబంధించి ఏర్పాట్లను పూర్తి చేశారు. సుమారు 1500 మంది వరకు ఈ శంకు స్థాపన కార్యక్రమానికి హాజరవుతారని ఉద్దేశంతో అందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. విశాఖ ఇంజ నీరింగ్ కళాశాల వేదిక వద్ద నుంచి బల్ (డ్రగ్) సెంటర్ ప్రారంభోత్సవాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మధ్యాహ్నం నాలుగు గంటలకు శంకుస్థాపన చేయనున్నారు. శంకుస్థాపన అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్నారు. అందుకు అవసరమైన స్క్రీన్లను సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో వివి రమణ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ బల్క్ డ్రగ్స్ వర్చువల్ శంకుస్థాపన కార్యక్రమానికి సంబంధించి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పర్యవేక్షణలో ఏర్పాట్లు పూర్తి చేసామని ఆయన చెప్పారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజల కోసం ఎటువంటి ఇబ్బంది లేకుండా కార్యక్రమంలో పాల్గొనేటట్టు ఏర్పాట్లు చేయడం జరిగిందని ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సభ ఏర్పాట్లను ఆర్డీఓ వివి రమణతోపాటు ఆయన పర్యవేక్షణలో తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తి, ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, మండల స్థాయి అధికారులతోపాటు టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్‌లు దగ్గరుండి పర్య వేక్షిస్తున్నారు. ఇప్పటికే దాదాపు ఏర్పాట్లను పూర్తి చేశారు. డీఎస్పీ మోహన్ ఆధ్వర్యంలో సీఐలు కే. కుమారస్వామి, ఎస్సైలు, ఎల్. రామకృష్ణ లు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లను చేశారు. ఇదిలా ఉండగా ఏర్పాట్లు విషయమై ఎప్పటికప్పుడు ఒకపక్క రాజయ్యపేట–బోయపాడు ప్రాంతాల్లో జరిగే సభకు సంబంధించిన పనులు విషయమై ఆర్డీవో వివి రమణ పర్యవేక్షిస్తుంటే మరో ప్రక్క మండల స్థాయి అధికారులతో పాటు మండల ప్రత్యేక అధికారి ప్రసాద్ విశాఖలో జరిగే ప్రధాన మంత్రి మోడీ సభకి జన సమీకరణ చేసే విషయంలో నిమగ్నం అయ్యారు. ఆయా ప్రాంతాలకు బస్సులను తరలించి సభకు వెళ్లే ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయనతోపాటు తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, వెలుగు ఏపిఎం శ్రీనివాస్, ఈవోపీఆర్డీ మజ్జి శ్రీనివాసరావు, గ్రామీణ ఉపాధి పథకం ఏపీవో భాగ్యలక్ష్మి ,నీటిపారుదల శాఖ జేఈ నాగభూషణంలతోపాటు ఆయా గ్రామాల రెవెన్యూ, పంచాయతీ రాజ్, సచివాలయ సిబ్బంది నిమగ్నమయ్యారు. ఈ కేసుకు మండలంలోని రాజయ్యపేట, పెద్ద తీనార్ల, బోయపాడు, దొండవాక, చందనాడ, బుచ్చిరాజుపేట, తమ్మయ్యపేట తదితర గ్రామాలకు సంబంధించిన నిర్వాసితులు బల్క్ డ్రగ్స్‌శంకుస్థాపన చేసే ముందు స్థానికులకు ఉద్యోగాలు విషయంలోనూ, గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనతోపాటు విద్యుత్ సౌకర్యం వంటి కార్యక్రమాలు విషయంలో దృష్టి పెట్టాలని, అది కాకుండా నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని, మరోపక్క డిమాండ్ చేస్తున్నారు. ఇటువంటి నేపథ్యంలో బల్క్ డ్రగ్స్ శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుంది.

## జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడేది ఫెడరేషన్ మాత్రమే

నర్సీపట్నం (అనకాపల్లి), జనవరి 7, ప్రభాతవార్త



ప్రతి ఒక్క పాత్రికేయునికి అక్రిడిటేషన్ అందించడమే లక్ష్యం గా కృషి చేస్తున్నామని, జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడేది ఫెడరేషన్ మాత్రమేనని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు అన్నారు. మంగళవారం నర్సీపట్నంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వంలా కాకుండా కూటమి ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తుందనే నమ్మకం ఉందని అన్నారు. అలాగే ఇళ్ల స్థలాలు విషయం కూడా రాష్ట్ర నాయకత్వం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లిందని అన్నారు. జర్నలిస్టులకు ఏ కష్టమొచ్చిన తాము అందుబాటులో ఉంటామని, అందుకే ఫెడరేషన్ సంఖ్య పెరుగుతూ వస్తుందని, యూనియన్ అనుబంధ సంస్థ అయిన ఏపీబీజేఏ కు కూడా ప్రభుత్వ గుర్తింపు లభించిందని అన్నారు. జర్నలిస్టులు ఏ యూనియన్‌లో ఉన్న అంతా కలిసి స్నేహ భావంతో ఐక్యతగా ఉండాలని అన్నారు. యూనియన్ విశాఖ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు మహంతి నారాయణ రావు, జి.శ్రీనివాస్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో ఫెడరేషన్ నెంబర్ వన్‌గా ఆవిర్భవించడం వెనుక జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి. వెంకటేష్, బి.ఈశ్వరరావుల కృషి ఎంతో ఉందని అన్నారు.

జర్నలిస్టుల ఆరోగ్యాలకు సంబంధించి విశాఖ సిటీలో ఎటువంటి సహాయం అందించడానికి అయిన తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. నర్సీపట్నం టౌన్ సీఐ జి.గోవిందరావు మాట్లాడుతూ పోలీసులు, పాత్రికేయులు సమాజ శ్రేయస్సు కోసం పని చేస్తు న్నారని, మీడియా సహకారం తమకెంతో ఉందని అన్నారు. ఒక నేరం జరిగితే పోలీసుల కంటే ముందు జర్నలిస్టులకు తెలుస్తుందని, మీడియా సహకారం ఉంటే కేసుల పరిష్కారం సులభతరమౌతుందని అన్నారు. అనంతరం జర్నలిస్టులకు సంక్రాంతి కానుకలు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ఈశ్వరరావు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బి వెంకటేష్, ఏపీబీజెఏ విశాఖ సిటీ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి మదన్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఎస్ వి ప్రసాద్, నర్సీపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి ప్రసాద్, ఎం. రాజు, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ఛాంద్ బాషా, నర్సీపట్నం ప్రెస్ క్లబ్ పరిధిలో ఉన్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాహా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సభ విజయవంతంపై బాధ్యతగా తీసుకోవాలి..



నక్కపల్లి, జనవరి 7, ప్రభాతవార్త

విశాఖ వేదికగా బుధవారం జరిగే భారత ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొని సభ విషయంలో మండల స్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ బాధ్యతగా తీసుకొని విజయవంతం చేసే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి జిల్లా మత్స్యశాఖ అధికారి ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో కూటమి నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, కోసూరి శ్రీనివాసరావు లతోపాటు పలువురు సచివాలయ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో పాటు సిబ్బంది అందరితో సభకు ప్రజలను తీసుకెళ్లి విషయమై పెద్ద ఎత్తున చర్చించారు. నక్కపల్లి మండలం నుంచి రాజయ్యపేట బోయపాడు ప్రాంతంలో జరిగే వర్చువల్ శంకుస్థాపనకు అదే కాకుండా విశాఖలో జరిగే సభకు సుమారు 2000 మందిని నలభై బస్సులో తీసుకెళ్లే కార్యక్రమానికి సంబంధించి చర్చించారు. బుధవారం ఉదయం 8 గంటలకు బయలుదేరే బస్సులు విషయమై చర్చించారు బస్సులో తీసుకెళ్లే రూట్ ఆఫీసర్లు జనాన్ని సమీకరించే అధికారులకు పూర్తిస్థాయి వివరాలు చెబుతూ సూచనలు చేశారు ఎంత బాధ్యతగా తీసుకెళ్తున్నాము అంత బాధ్యతగా వారిని మళ్లీ తీసుకొచ్చే ప్రక్రియ చేపట్టాలని చెప్పారు. ఈ సందర్భంగా టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో కూటమి నాయకులు బాధ్యత తీసుకొని సహకరిస్తారని ఎవరు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని చెప్పారు. ఈ సమావేశంలో తహశీల్దార్ ఆర్. నరసింహమూర్తి, ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, ఈవోపీఆర్డీ మజ్జి శ్రీనివాసరావు, ఏపీఎం శ్రీనివాసరావు, జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగ సుధాకర్, బీసీ నాయకులు గింజల లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

## గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు స్థల పరిశీలన చేసిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు

అనకాపల్లి, జనవరి 7, ప్రభాతవార్త



విశాఖపట్నంలో వర్చువల్‌గా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేయనున్న గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుకు సంబంధించిన స్థలాన్ని ఏర్పాటును కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లాలం భవాని భాస్కర్, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బండారు సత్యానందరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ఎంతోమంది యువతకు ఉపాధి దొరుకుతుందని, కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఎంతో ఘనంగా జరుగుతుందని, ఇది సంతోషదగ్గ విష యమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు కూటమి నాయకులు అందరూ విజయవంతం చేయాలని కోరారు, ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఈ రాష్ట్రానికి ఈ ప్రాంత వాసులకు అందించిన గొప్ప వరమని, ఈ ప్రాజెక్టు ద్వారా నిర్వాసిత గ్రామాల ప్రజలలో ఆనందం వెల్లి విరిసిందని, సంక్రాంతి పండుగ ముందుగానే వచ్చి ఈ ప్రాంత వాసులకు ఒక పండుగ వాతావరణం తీసుకువచ్చిందని అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఎలమంచిలి నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగులకు ఎంతో గొప్ప అవకాశాలు కలుగుతాయని, ప్రత్యక్షంగా పరోక్షంగా ఎంతో మందికి ఉపాధి కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు రాజాన రమేష్ కుమార్, ధూళి రంగ నాయకులు, జనసేన నాయకులు జనపరెడ్డి శ్రీనివాసరావు, బైలపూడి రామదాసు, బిజెపి నాయకులు బీవీఎస్ వర్మ, కూండ్రపు నాయుడు బాబు, జనపరెడ్డి నర్సింగరావు, మెరుగు బాపు నాయుడు, పొన్నమల్ల కొండబాబు, నీరుకొండ నర్సింగ రావు, యాండ్ర అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులు అలవర్చుకోవాలి..



కశింకోట,జనవరి7 ప్రభాతవార్త

రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతుల ను అలవర్చుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు రామారావు సూచించారు. మంగళవారం మండ లంలోని జట్టపురెడ్డి తుని, నరసింగబిల్లి గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి స్వప్న ఆధ్వర్యంలో జరిగిన పొలంపిలుస్తుంది. కార్యక్రమంలో రామారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా రైతుల పొలాల్లోకి వెళ్లి వరి, చెరకు పంటలను పరిశీ లించి నూతన వంగడాల గురించి అవగాహన కల్పించారు. రామారావు మాట్లాడుతూ రైతులు వ్యవసాయం చేయకపోతే తినడానికి తిండి దొరకని పరిస్థితి వస్తుందన్నారు. ప్రస్తుతం రైతులు వ్యవసాయంలో నూతన వ్యవసాయ పద్ధతులను అవలంభించాలన్నారు. రైతులు సాంకేతికత, యంత్రాలను విరివిగా వినియోగించాలన్నారు. రైతుల కష్టాలను తెలుసుకొని వారికి అనువైన సాంకేతిక పరిజ్ఞానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నాయని చెప్పారు. వీ.ఏ.ఏ పుష్ప, కే.రామకృష్ణ, జీ.కృష్ణ, రాముడు, రమేష్ పాల్గొన్నారు.

## పేదలు పాదచారులకు అన్న ప్రసాదాల పంపిణీ

పాయకరావుపేట జనవరి 7, ప్రభాతవార్త



ఖానుక పండగ సందర్భంగా విశాఖలోని బెతేల్ తోరా ఇండియా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఓబేద్యా ఆధ్వర్యంలో ఆ సంస్థ సభ్యులు పాయకరావుపేట,తుని జంట పట్టణాలలో పాదచారులకు మంగళవారం అన్న ప్రసాద ప్యాకెట్లు అందజేశారు. పేదలు, పాదచారుల ఆకలి దప్పులు తీర్చేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ దోమాడ సుందర రావు చేతుల మీదుగా ముందుగా పాదచారులకు అన్న ప్రసాద ప్యాకెట్లు అందజేశారు.ఆతర్వాత బెతేల్ తోరా ఇండియా స్వచ్ఛంద సంస్థ సభ్యులు కొండేటి అమర జ్యోతి, సగరపు ఇసాక్, డాక్టర్ లూక్ ఇమ్మాన్యుయే, పి.గాబ్రియల్,డి యోనా, గర్లంక మోషే తదితరులు పట్టణంలోని పేదలు, పాదచారులకు అన్న ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఖానుక పర్వ దినాల గురించి విరిస్తూ ఆ సంస్థ సభ్యులు ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలకు చెందిన వివిధ నోవాహియ సమాజాలకు చెందిన యూదులు జరిపే పండుగను ఖానుక అని అంటారని తెలిపారు.ప్రతీ ఏటా వరంగల్లో కిస్లేవ్ అను హిబ్రూ మాసంలో 25వ రోజు నుండి 8 రోజుల పాటు ఈ ఖానుక పండుగను ఎంతో భక్తి శ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే తమ సంస్థ సభ్యులంతా ఈ పండుగను జరుపుకోవడానికి వరంగల్ వెళ్లినట్లు తెలిపారు. ఈ ఖానుక పర్వదిన సందర్భంగా ప్రతి రాత్రి సమయంలో ఖానుక దీపాలను వెలిగిస్తారన్నారు. పండితులు రబ్బీలు యేరుషలేం రెండవ దేవాలయ సమయంలో హ్వాష్మోనాయిం దినాలలో జరిగిన ఆశ్చర్య కార్యంను గుర్తించుకొనడంతో పాటు పూర్వం గ్రీకులతో జరిగిన యుద్ధంలో గెలిచిన విజయానికి గుర్తింపుగా ఖానుక పండుగను జరుపుకోవాలని మత పెద్దలు నిర్ణయించినట్లు తెలిపారు. బలిపీఠ ప్రతిష్ట పేరుతో ఈ పండుగను ఖానుక అని పిలుస్తారని తెలిపారు.పవిత్ర బలిపీఠాన్ని అప్పట్లో గ్రీకులు అపవిత్ర పరచి ధ్వంసం చేసిన తరువాత మరలా ఆ బలిపీఠాన్ని మత పెద్దలు,పండితులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆ బలిపీఠాన్ని పున ప్రతిష్టించారన్నారు. ఖానుకా పర్వదినం సందర్భంగా 8 రోజుల పాటు సంతోషకరమైన స్తుతి దినాలను గడుపుతారన్నారు. రాత్రి వేళలందు ప్రతి ఇంటి ప్రవేశ ద్వారం ముందు భక్తి ప్రపత్తులతో దీపాలను వెలిగించడం ద్వారా ఆశ్చర్యకార్యంను స్తుతించెదరని బెతేల్ తోరా ఇండియా స్వచ్ఛంద సంస్థ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి వరంగల్ వెళ్ళి ఈ పండుగను ఎంతో సంతోషంగా జరుపుకోవడంతో పాటు ఆ దేవుడిని స్తుతించినట్లు తెలిపారు.ఆ దేవుడి దయతో క్షేమంగా తిరిగి వచ్చినందుకు కృతజ్ఞతగా పాయకరావుపేట,తుని జంట పట్టణాలలో పేదలు, పాదచారులకు ఈమేరకు అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు ఆ సంస్థ సభ్యులు కొండేటి అమర జ్యోతి, సగరపు ఇసాక్,డాక్టర్ లూక్ ఇమ్మాన్యుయే, పి.గాబ్రియల్,డి యోనా, గర్లంక మోషేలు తెలిపారు.

## న్యాయంపూడిలో చోరీ

నక్కపల్లి, జనవరి 7, ప్రభాతవార్త



నక్కపల్లి జాతీయ రహదారిని అనుకుని ఉన్న న్యాయం పూడి గ్రామానికి చెందిన ఒకని ఇంటిలో సోమవారం సాయంత్రం చోరీ జరిగింది. నక్కపల్లి ఎస్సై సన్నీ బాబు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని న్యాయం పూడి గ్రామానికి చెందిన నాగన్న బోయిన వెంకట్ రాజు ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని గమనించిన వ్యక్తులు తలుపులు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారని ఆయన ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. తన ఇంటి కబోర్డ్ లో ఉన్న తాళాలను తీసి బీరువాను తెరిచి అందులో ఉన్న నాలుగు తులాల బంగారం, 20 తులాల వెండి, 10000 నగదు పట్టుకుపోయినట్లు తెలిపారని ఎస్సై చెప్పారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, సిఐ కె. కుమార్ స్వామి ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టుగా అనకాపల్లి నుంచి క్లూస్ టీం ను రప్పించడం జరిగిందని, ఇదే కాకుండా సీసీ కెమెరాలు కూడా పరిశీలిస్తున్నామని తెలిపారు.




## బాల్యవివాహాల అనర్ధాలపై అవగాహన అవసరం

మాకవరపాలెం నవంబర్ 7 ప్రభాతవార్త



బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, తద్వారా వచ్చే నష్టాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని పిహెచ్‌సి వైద్యాధికారి సీతాలక్ష్మి తెలిపారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా బాలల పరిరక్షణ శిశు గృహదారుల శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సీతాలక్ష్మి బాలలను పరిరక్షించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని, బాల్య వివాహాల వలన వచ్చే అనర్ధాలను క్షుణ్ణంగా తెలియజేశారు. జిల్లా బాలల పరిరక్షణ శాఖ ప్రతినిధి డి.లోవరాజు మాట్లాడుతూ బాల్య వివాహాలను ప్రోత్సహించే వారికి చట్టపర మైన చర్యలు తప్ప మన్నారు, అదేవిధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేయించడం చట్టబిరుద్దమైన విషయం ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. యుక్త వయసు ఆడపిల్లలకు రక్తహీనత లేకుండా చూడా ల్సిన అవస రం ఎంతైనా ఉందన్నారు.గ్రామస్థాయిలో పనిచేసే అంగనవాడి,ఆశా కార్య కర్తలు తదితరులు బాల్య వివాహాల అనర్ధాల పట్ల ప్రజల్లో చైతన్యం పరచి అవగాహన కలిగిం చాలన్నారు. బాల్యావాహాలు నిరోదానికి 2006లోనే చట్టం చేయడం జరిగిందన్నారు. సిహెచ్‌వో ఏం.రమేష్, పీహెచ్ ఎన్ సరస్వతి పి,హెచ్‌న్ మెరివస్సెస్,ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ప్రాధమిక ఆరోగ్రాకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగ పింఛన్ల విచారణ

మాకవరపాలెం జనవరి 7 ప్రభాతవార్త



మాకవరపాలెం మం డలంలో దివ్యాంగుల పింఛన్లపై విచారణ చేపట్టారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని తూటిపాల జి. కోడూరు గ్రామాలలో దివ్యాంగ పింఛన్లు పొందుతున్న లబ్ధి దారులను విచారిం చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దివ్యాంగ పింఛన్ల విచారణలో భాగంగా రూ.పదిహేను వేల పింఛను పొందుతూ ఇంటికే పరిమితమైన దివ్యాంగులను పరిశీలించి విచారించారు. మాకవరపాలెం మండలంలో రూ.15వేలు పింఛన్ల పొందుతున్న 35 మంది లబ్ధిదారులు ఉన్నారు. ప్రభుత్వ ఆదేశాలతో వీరిని విచారించేందుకు మండలంలో రెండు బృందాలుగా ఏర్పడి, విచారణ చేశారు. తొలి విడతలో భాగంగా తోటి పాల, జి కోడూరు గ్రామాల్లో ప్రత్యేక బృందం పర్యటించి విచారణ నిర్వహించారు. జి కోడూరు విచారణ కమిటీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సీతాలక్ష్మి పాల్గొనగా, తూటిపాల గ్రామంలో పర్యటించిన గ్రంథంలో బూరుగుపాలెం పిహెచ్సి వైద్యాధికారి శరణ్ పాల్గొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రత్యేక బృంద సభ్యులతో పాటు సచివాలయ సిబ్బంది విచారణలో పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

గొలుగొండ జనవరి 7, ప్రభాతవార్త



ఏ ఎల్ పురం హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ట్రస్ట్ చైర్మన్ అల్లాడ సురేష్ మాట్లాడుతూ ట్రస్ట్ ప్రారంభించిన నాటినుండి పేద విద్యార్థులకు పచ్చి పుస్తకాలు అందజేస్తూ వస్తున్నామన్నారు. వీటితో పాటుగా ప్రతి ఏడాది పదవ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ రూరల్ జిల్లా జనసేన ఉపాధ్యక్షులు చక్రవర్తి మాట్లాడుతూ పేద విద్యార్థులకు అభ్యసన సామాగ్రి ఇవ్వ డం అభినందనీయం అని విద్యకు సంబంధించి మరిన్ని సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, దుంపలపూడి సహదేవుడు, ఈర్లే చిన్ని, పాతాళ శివ, అనిశెట్టి గోపి, గుడివాడ శివాజీ, ఎర్ర ప్రసాద్, బాలం అరుణ్ పాల్గొన్నారు

## సీలింగ్ భూములకు హక్కుపత్రాలు మంజూరు చేయాలి




గొలుగొండ జనవరి 7, ప్రభాతవార్త

పాత కృష్ణాదేవిపేట రెవెన్యూ పరిధిలో ఉన్న సీలింగ్ భూములకు అక్కుపత్రాలు మంజూరు చేయాలని కోరుతూ రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తాహశీల్దార్ చైన్లు కు వినతి పత్రాలు అందజేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో భూములను సాగు చేసుకుంటున్న రైతులు పలువురు దరఖాస్తుల అందించారు. ఎంతోకాలంగా భూముల సమస్యలపై పోరాడుతున్న తమకు పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా కోరారు. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో హక్కు పత్రాలు కల్పించాలని, సరిహద్దు తగులు, రికార్డుల్లో నమోదైన తప్పుడు వివరాలను తొలగించి సరిచేయాలని రెవెన్యూ అధికారులను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గజ్జలపు మణికుమారి, సర్పంచ్ పందిరి సత్యం నాయుడు, మండల సర్వే సత్యనారాయణ, ఆర్ ఐ నాగరాజు, మేకా సత్యనారాయణ, పాపిరెడ్డి నారాయణమూర్తి, వీఆర్వో శ్రీనివాసరావు, రైతులు, రెవెన్యూ సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

## మోదీ విశాఖ రోడ్ షోకు సిద్ధం చేసిన హెూంమంత్రి అనితమ్మ ప్రచార రథం

నక్కపల్లి, జనవరి 7, ప్రభాతవార్త

భారత ప్రధాని నరేంద్రమోదీ బుధవారం విశాఖపట్నంలో రోడ్ షో నిర్వహించనున్నారు. ప్రధాని రోడ్ షో కోసం హెూంమంత్రి వంగలపూడి అనిత వినియోగిస్తున్న ప్రచార రథం బాగుంటుందని నేతలు నిర్ణయించారు. దీంతో సరికొత్త హంగులతో సర్వాంగ సుందరంగా అనిత వినియోగించిన ప్రచార రథాన్ని ముస్తాబు చేశారు. గత ఎన్నికల్లో మంత్రి అనిత ఎన్నికల ప్రచారంలో ఈ వాహనాన్నే ఉపయోగించి అఖండ మెజారిటీతో గెలుపొంది హెూం మంత్రిగా నియమితులయ్యారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఫోటోలతో అత్యంత ఆకర్షణీయంగా వాహనాన్ని డిజైన్ చేశారు. విశాఖలో రేపు వెంకటాద్రి వంటిల్లు నుంచి ఈ ప్రచార రథం నుంచే మోదీ రోడ్ షో లో ప్రజలకు అభివాదం చేయనున్నారు.





## రిజర్వాయర్ గెడ్డలో పడి గిరిజనుడు మృతి

డుంబ్రిగుడ రూరల్, జనవరి 7, ప్రభాతవార్త

మండలంలోని కొర్రాయి పంచాయితీ కేంద్రంలో ఉన్న మినీ రిజర్వాయర్లో మంగళవారం ఉదయం పంచాది. వెంకటరావు (44) అనే గిరిజనుడు రిజర్వాయర్ గెడ్డలో పడి మృతి చెందారు. కొర్రా యి సర్పంచ్ కొములు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం. కాలకృత్యాలు తీర్చుకుని ముఖం కడుక్కుంటూ నిమిత్తం ప్రమాదవశాత్తు గెడ్డలో జారి పడిపోయాడడు. దీంతో గ్రామస్తులంతా ఎంత వెతికిన మృత దేహం దొరకకపోవడంతో పాడేరు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. గజ ఈతగాళ్లు వచ్చి మినీ రిజర్వాయర్లో గాలించి మృతదేహాన్ని వెలికి తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అరకు లోయ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు. ఈవిషయమై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆదివాసీ నేతలపై దాడిని ఖండించండి..

పాడేరు,జనవరి7,ప్రభాతవార్త



అనంతగిరి ప్రభుత్వ భూములు ఆక్రమణలు వెంటనే అరికట్టాలని మండల ఆదివాసీ గిరిజన సంఘం నాయకుడు జేష్ఠ.వెంకటరమణ, ఆర్ శ్రీనులు మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన అనంతరం భూ స్వాములు దాడి చేయ దాని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా కార్యదర్శి పి.అప్పలనరస పేర్కొన్నారు. ఈ నెల 3న ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు జేష్ఠ.వెంకట రమణ, శ్రీనులు భీంపోలు పంచాయితీ సర్వపల్లి రెవెన్యూపరిధిలోని సర్వే నెం.6 ప్రభుత్వ సీలింగ్ భూములను కబ్జాకు గురైన విషయమై అనంతగిరి మండల తహశీల్దార్కి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. స్పందించిన తహసీల్దార్ విచారణ చేయాలనిఆదేశించారన్నారు. వీఆర్వో, విచారణకు వెళ్లిన సమయంలో ఆదివాసీ గిరి జన సంఘం నాయకులు వెళ్లారన్నారు. దీన్ని జీర్ణించుకోక లేక శనివారం ఉదయం జేష్ట వెంకటరమణ ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో కొంతమంది బెదిరింపులకు గురి చేశారు. బైటికి లాగి విచక్షణ రహి తంగా దాడిచేశారని చేశారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే అరెస్టు చేయాలని, భూమపియ నుండి ఆదివాసీలను రక్షించాలని అప్పలనరస డిమాండ్ చేశారు.

## అరకులోయ రైల్వే రిక్వెస్ట్ స్టేజ్ వద్ద పాసెంజరు రైళ్లు ఆపాలి..

పాడేరు,జనవరి7,ప్రభాతవార్త



అరకు లోయ రైల్వే రిక్వెస్ట్ స్టేజ్ వద్ద పాసెంజరు రైళ్లను నిలపాలని జిల్లాకలెక్టర్కు అరకు లోయ పట్టణ వాసులు, ఆటో కార్మికులు వినతిపత్రాన్ని అందజేసారు. రైల్వే రిక్వెస్ట్ స్టాప్పై ఆధారపడి వందలాది మంది ఆటో కార్మికులు జీవిస్తున్నామని పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ను ఎం.పిని కలిసి వినతి పత్రాలు అందజేసారు. వాస్తవానికి ఎండపల్లి వలస రైల్వే స్టేషన్ వరకు ప్రయాణించి తిరిగి అరకులోయ రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అరకు లోయ లోని ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, రిసార్టులు, పర్యాటక ప్రాంతాలు ఉన్నందున రైల్వే రిక్వెస్ట్ స్టేజ్ వద్ద రైళ్లను నిలుపల చేయాలని కోరారు. విశాఖ పార్లమెంట సభ్యురాలు ఉమా గజపతి రాజు ఎం.పి.గా ఉన్న సమయంలో అరకులోయ పట్టణంలో రైల్వే రిక్వెస్ట్ స్టేజ్ ను ప్రజల, పర్యాటకుల సౌకర్యార్థం ఏర్పాటు చేయించారు. నాటి నుండి 2024 డిసెంబరు 31 వరకు కొనసాగించారు. 2025 జనవరి 1 నుండి పాసెంజరు రైలును రిక్వెస్ట్ స్టేజ్ వద్ద నిలుపడల చేయకపోవడంతో ప్రయాణికులు, గిరిజనులు, పర్యాటకులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గతంలో మాదిరిగా అరకు రైల్వే రిక్వెస్ట్ స్టేజ్ వద్ద పాసెంజరు రైళ్లను ఆపే విధంగా చర్యలు చేపట్టాలని లిఖిత పూర్వకంగా వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్, అరకు పార్లమెంటు సభ్యురాలు గుమ్మా తనూజా రాణికి కోరారు. అదే విధంగా రైల్వే రిక్వెస్ట్ స్టేజి వద్ద ప్లాట్ ఫారం , ఫ్లై ఓవర్ వంతెనను నిర్మించాలని విజ్ఞప్తి చేసారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి విశాఖపట్నం రైల్వే డివిజనల్ మేనేజర్ తో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ కార్మికులు రమేష్, చిన్న, ఎల్లారావు, భాషా, వసంత్, కృష్ణరాజు, శ్రీను, శంకర్, రామన్న, స్థానిక గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## మాతృ మరణాలు జరిగితే ఉపేక్షించను..



పాడేరు,జనవరి7,ప్రభాతవార్త

మాతృ మరణాలు జరగకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. మాతా శిశు మరణాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ, ఐసిడి ఎస్ అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉద్యోగాల నుండి తొలగిస్తానని హెచ్చరించారు. జర్రెల, దపునూరు, గెమ్మిలి, డుంబ్రిగుడ, ఆర్ వి నగర్, దారకొండ, ఉప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జరిగిన మాతృ మరణాలపై పి.హెచ్.సి వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైరిస్క్ గర్భవతులను, గర్భవతులను ప్రసవ సమయానికి పది రోజులు ముందుగా బర్త్ వెయిటింగ్ హాలులో చేర్పించి సుఖ ప్రసవం జరిగేలా వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆశాలు, అంగన్వాడీలు, ఎ. ఎన్. ఎంలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గర్భవతులు మరణాలకు గల కారణాలు, అందించిన వైద్య సేవలు, వైద్య పరీక్షలు, వ్యాధి నిర్ధారణలను అడిగి తెలుసు కున్నారు. ఉప్ప పి.హెచ్.సి పరిధిలోని మరణాలపై సమీక్ష స్తూ సంబంధిత సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అనుపత్రి ప్రసవాల పెరగడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. గర్భవతులు ఆసుపత్రిలో చేరడానికి నిరాకరించినపుడు వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ఐసిడి ఎస్ సిబ్బందికి సమాచారం అందిస్తే సకాలంలో స్పందించాలని ఆదేశించారు. సమాచారం అందించినా స్పందించకపోతే తన దృష్టికి తీసుకుని వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. జి.కె. వీధి మండలం బూరుగుపాలెం అంగన్వాడీ వర్కరు జి.రాజ్యలక్ష్మి కొత్తవాడు గ్రామానికి మృతి చెందిన బాలింత కిండేరి దీన టేక్ హెూం రేషన్ కుటుంబ సభ్యులకు అందించడంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేసారు. అదే విధంగా కొయూరు మండలం రెల్లలపాలెం అంగన్వాడీ పరధిలో మృతి చెందిన దూరి క్రిష్ణ కుమారి రేషన్ బంధువలు పంపిణీ చేయడం పై సస్పెండ్ చేసారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ భాషా, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ డా. విశ్వమిత్ర, డి.సి.హెచ్. ఎస్. డా. కృష్ణారావు, ఐసిడి ఏస్ పి.డి. ఎన్. సూర్య లక్ష్మి, వైద్యాధికారులు, సిడిపి ఓలు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన వ్యవసాయ పంటల సాగుకి గిరిజన ప్రాంతం అత్యంత అనుకూలం

చింతపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

గిరిజన ప్రాంతం అరుదైన ఉద్యాన వ్యవసాయ పంటల సాగుకు అత్యంత అనుకూలంగా ఉంటుందని విశాఖపట్నం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం ఆశా దేవి అన్నారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో సహ పరిశోధన సంచాలకులు(ఏడిఆర్) డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి పర్యవేక్షణలో యువ రైతులు విద్యార్థులకు సేంద్రీయ వ్యవసాయంపై ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం జరిగింది. మంగళవారం ఈ శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రాంతం విభిన్న వాతావరణాన్ని కలిగిఉంటుందన్నారు. ఈ ప్రాంతంలో దేశ విదేశీ పంటలు పండుతాయని శాస్త్రవేత్తలు పరిశోధనల ద్వారా నిరూపించారు అన్నారు. గిరిజన రైతులు కాఫీ మిరియాలు పసుపు అల్లం వరి వలసలు రాజ్మాతో పాటు తాజాగా స్ట్రాబెర్రీ లీచీ అవకడో పంటలు పండిస్తున్నారు అన్నారు. గిరిజన ప్రాంతంలో ఆదివాసీలు సాధారణంగా సేంద్రియ పద్ధతిలో పంటలు పండిస్తున్నప్పటికీ మార్కెటింగ్ చేసుకోలేక పోతున్నారన్నారు. మార్కెట్లో సేంద్రీయ పద్ధతులు పండిస్తున్న ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందన్నారు .ఆర్గానిక్ ఉత్పత్తులకు వినియోగదారులు అధిక ధర చెల్లించి కొనుగోలు చేస్తున్నారన్నారు. గిరిజన ప్రాంత రైతులు సేంద్రియ పద్ధతిలో సాగు చేపట్టి ఆర్గా నిక్ ధ్రువపత్రం పొందితే అధిక ధర పొందవచ్చును అన్నారు. సేంద్రీయ పద్ధతులు వ్యవసాయం లో శిక్షణ పొందిన యువ రైతులకు రుణాలు అందజేస్తుందన్నారు. యువ రైతులు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏ డి ఆర్ డాక్టర్ ఆళ్లఅప్పలస్వామి మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న విద్యార్థులకు కిసాన్ మేళాలు స్టాల్ ప్రత్యేక ప్రదర్శనలు ఇచ్చేందుకు అవకాశం కల్పిస్తామన్నారు విద్యార్థులు యువ రైతులు ప్రతిపాదనంగా రెండో విడత శిక్షణ కార్యక్రమంలో ప్రవేశాలు కల్పిస్తామన్నారు శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి విద్యార్థి యువ రైతు వ్యవసాయంపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు దృవపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ విశ్వవిద్యాలయం బోర్డు సభ్యుడు దేవుళ్ళు, సీనియర్ శాస్త్రవేత్త లు డాక్టర్ బాల హుస్సేన్ రెడ్డి, బయ్యపురెడ్డి, సందీప్ నాయక్ డాక్టర్ వెంకటేష్ బాబు జోగారావు, ఆర్ వి నగర్ కాఫీ పరిశోధన విభాగ శాస్త్రవేత్త డాక్టర్ రాజీవ్ పాటి, ఉద్యాన వన పరిశోధన స్థానం అధిపతి సిహెచ్ బిందు, పాలిటెక్నిక్ కాలేజీ సిబ్బంది మరియు గ్రామీణ యువత పాల్గొన్నారు.




## హూమన్ మెటా న్యూమో వైరస్‌కు ఆందోళన పడవద్దు..



పాడేరు,జనవరి7,ప్రభాతవార్త:

హూమన్ మెటా న్యూమో వైరస్‌కు ఆంధోళన పడవలసిన అవసరంలేదని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. వైరస్‌పై వస్తున్న వదంతులను నమ్మవద్దని అన్నారు. శుక్రవారం వైద్యాధికారులతో వైరస్పై సామాజిక మాధ్యమాలలో వస్తున్న పుకార్లు, వదంతులపై చర్చించారు. హూమన్ మెటా న్యూమో వైరస్ పై చిన్నపిల్లలు, వృద్దులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తగిన విధంగా నివారణ పద్ధతులు అవలంభించాలని అన్నారు. ఇంట్లో నుండి బయటకు వెళ్లి నపుడు మాస్క్ లు ధరించాలని సూచించారు. ఇది సాధారణ వైరల్ ఇన్ఫెక్షన్ మాత్రమే నని అన్నారు. ఏరకమై వైరస్ సంక్రమించిన జాప్యం చేయకుండా దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్యం పొందాలన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తగిన స్థాయిలో మాస్క్ లను పంపిణీ చేయాలని జిల్లా వైద్యాధికారికి, సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ కు సూచించారు. ప్రతీ ఒక్కరు చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఇంటి నుండి బయటకు వెళ్లినపుడు మాస్కు ధరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. జమాల్ భాషా, సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ డా. విశ్వమిత్ర, డిసిహెచ్ ఎస్ డా. కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణవు పనులు మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయండి..



పాడేరు,జనవరి7,ప్రభాతవార్త

ఇంజనీరింగ్ పనులను వచ్చే మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ ఆదేశిం చారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో చేపట్టిన రహదారులు, భవన నిర్మాణాలు, అంగన్వాడీ కేంద్రాలు, సామాజక భవనాలు, వెల్నెస్ సెంటర్లు. బర్త్ వెయిటింగ్ హాల్సు, గోకులం షెడ్లు పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పనులు మంజూరు చేసి పనులు ప్రారంభించని పనులను ఈనెలాఖరు లోగా ప్రారంభించాలని ఆదేశించారు. ఆర్టికల్ 275, సిసిడిపి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మంజూరు చేసిన పనులన్ని నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని చెప్పారు. అరకు గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగంలో 24 పనులలో 1పూర్తి చేసారని మిగిలిన 23 పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచిం చారు. చింతూరు డివిజన్, రంపచోడవరం డివిజన్లలో ఆర్టికల్ 275లో మంజూరు చేసిన పనులు మార్చి నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేసారు. పనులు ప్రారంభించని కాంట్రాక్టులను రద్దు చేస్తామన్నారు. పనులు మంజూరు చేసినా ఎందుకు ప్రారంభించలేదని ఆరా తీసారు. నిధులు వస్తున్నాయని మంజూరు చేసిన పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. పాడేరు డివిజన్పరిధిలో 66 పనులు మంజూరు చేసామన్నారు.48 పనులుపురోగతిలో ఉన్నాయని చెప్పారు. మిగిలిన పనులు త్వరితగతిన ప్రారంభిం చాలన్నారు. పనుల పురోగతి ఫోటోలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇలు కె. వేణుగోపాల్, జి. డేవిడ్ రాజు, సిపి ఓ ఎన్ ఎస్ ఆర్ కె. పట్నాయక్, పర్చు వల్గా రంపచోడవరం, చింతూరు డిఇ ఇలు, ఎ ఇలు తదితరులు పాల్గొన్నారు.


## కూనవరం మండలంలో ముగిసిన రెవెన్యూ సదస్సులు




కూనవరం, జనవరి 7, ప్రభాతవార్త

కూనవరం మండలంలో గత నెల 13వ తేదీ నుండి ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు నేటి ( మంగళవారం)తో ముగిసాయి. మొత్తం మండలంలో 57 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులలో భూములకు సంబంధించి 374 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. కూనవరం సచివాలయంలో మంగళవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో తహసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడారు. భూములకు సంబంధించిన సమస్యలు 1. బి నమోదు వెబ్ లాండ్లో నమోదు కాకపోవడం, పట్టాదారులలో పేర్ల తప్పులు, భూమి విస్తీర్ణంలో తప్పులు, తదితర సమస్యలకు పరిష్కారం జరుగుతుందని అన్నారు. పోలవరం పరిహారం పొందిన భూములు కావడంతో దరఖాస్తులు తక్కువగా రావడం జరిగింది. తర్వాత పోలవరం నిర్వాసితులమైన మాకు ఇంటి స్ట్రక్చర్ వ్యాల్యూషన్ పనులు పూర్తి చేసి గ్రామ సభను నిర్వహించాలని టిడిపి నాయకులు పారి సోమయ్య కోరారు. ఈ విషయమై తహసిల్దార్ మాట్లాడారు. ఈ నెలలోనే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కు సంబంధించి గ్రామ సభలను నిర్వహించే అవకాశాలున్నాయని వివరించారు. ఈ సదస్సులో తహసిల్దార్ శ్రీనివాసరావు, ఆర్ఐ జల్లి సత్యనారాయణ, వీఆర్వో వెంకన్న, ఫారెస్ట్ డిఆర్ఓ అనిల్ కుమార్, ప్రజా ప్రతినిధులు సర్పంచ్ మల్లంపల్లి హేమంత్, ఎంపీటీసీ కొమ్మాని అనంతలక్ష్మి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బరపాటి ప్రకాశరావు, గడిపాటి ప్రసాద్, పారి సోమయ్య, సిపిఎం నాయకులు నాగరాజు, బిజెపి నాయకులు నోముల రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## సిలబస్‌ను సకాలంలో పూర్తి చేయండి..



రాజవొమ్మంగి, జనవరి 7, ప్రభాతవార్త

ఉపాధ్యాయులు సకాలంలో సిలబస్‌ను పూర్తి చేయాలని మండల విద్యాధికారి కె.వి.వి. సత్యనారాయణదొర అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సూచించారు. మంగళవారం రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయంలో అన్ని పాఠశాలల ప్రదానోపాధ్యాయులతో సమావేశం జరిగింది. ఈసందర్భంగా యం.ఇ.ఓ సత్యనారాయణ దొర మాట్లాడుతూ ప్రతీ ఉపాధ్యాయులు అపార్ పూర్తి చేయాలన్నారు. విద్యాకమిటీ సమావేశాలు, అన్ని పరీక్షల్లో విద్యార్థులు ప్రగతిని ఆన్ లైన్ చేయాలని తెలిపారు. విద్యార్థులు బూట్లు కొలతలను వేయించాలని అన్నారు. ఈనెల 10 తేదీ నుండి 19 తేదీ వరకూ సంక్రాంతి సెలవులు కారణంగా అన్ని పాఠశాల ఉపాధ్యాయులు సెలవుల్లో పాఠశాల సమాచారాన్ని వారి వద్ద ఉండేలా చేసుకోవాలన్నారు. యం.ఇ.ఓలు కె.వి.వి.సత్య నారాయణదొర, టి.సూరయ్యరెడ్డి, ప్రదానోపాధ్యాయులు దినకర్, నాగసుశీల, గోపాలకృష్ణ, సిఆర్పీలు శ్రీనివాస్, విష్ణువర్ధన్, మంగరాజు, సతీష్, ఆదినారాయణరెడ్డి, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు

## 59 గ్రామాల్లో పూర్తయిన పశుగణన సర్వే

రాజవొమ్మంగి, జనవరి 7, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో గల 62 రెవెన్యూ గ్రామాలకు 59 గ్రామాల్లో పశుగణన సర్వే పూర్తి అయ్యిందని రాజవొమ్మంగి పశువైద్యాధికారి డా.తరుణ్ కుమార్ తెలిపారు. నవంబరు ఒకటో తేదీ నుండి సర్వే మొదలై ఫిబ్రవరి నాటికి పూర్తి కావాల్సి ఉందని అన్నారు.




## ఏపీటీఎఫ్ సంఘం ఔదార్యం - వరద బాధితులకు సాయం



గూడెంకొత్తవీధి జనవరి 7 ప్రభాతవార్త

మండలంలో ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ సంఘం నాయకులు ఔదార్యం చాటుకున్నారు. మంగళవారం వరద ప్రభావిత ప్రాంతాలైన చట్రాపల్లి, నిమ్మచెట్టు,మాదిగమల్లు గ్రామాలను సందర్శించి బాధితులను పరామర్శిస్తూ భరోసా కల్పించారు.వరద ప్రభావిత ప్రాంతాలలో బాధితుల ప్రస్తుత పరిస్థితులను పరిశీలించి ఆరా తీశారు.అయినవారే కాదనుకునే ఈ రోజుల్లో మేమున్నామంటూ భరోసా కల్పిస్తూ మానవతా దృక్పథంతో రగ్గులు దుప్పట్లు విద్యార్థులకు పెన్నులు పుస్తకాల కిట్లను అందజేశారు. అధైర్య పడొద్దని ధైర్యాన్ని కల్పించారు.ఏపీటీఎఫ్ చేస్తున్న సేవలు అభినందనీయమని గిరిజన ప్రాంత పరిస్థితులను జీవన విధానాలను పరిశీలిస్తూ పేద విద్యార్థులకు పేద గిరిజనులకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అండగా నిలుస్తున్నందుకు మానవత దృక్పథంతో ఆలోచన చేస్తున్నందుకు పలువురు అభినందించారు.మరింతగా గిరిజన ప్రాంతాలలో ఏపీటీఎఫ్ సేవలు విస్తరించి ఆదివాసి గిరిజన పేద ప్రాంతాలను సందర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోటాను శ్రీనివాసులు, అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ్, జీకేవిధి మండల ఏపీటీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కిట్లంగి పెద్దబ్బాయి,నాడెల ధారబాబు,గౌరవ అధ్యక్షులు ముక్కలి కామేశ్వరరావు,జిల్లా కౌన్సిలర్ రెడ్డి వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ గ్రామసభలు ద్వారా భూసమస్యలు శాశ్వత పరిష్కారం..




రాజవొమ్మంగి, జనవరి 7, ప్రభాతవార్త

రెవిన్యూ గ్రామ సభలు ద్వారా భూసమస్యలకు శాశ్వత పరిస్కరించు కోవచ్చునని రాజవొమ్మంగి ఎంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి సచివాలయం వద్ద సర్పంచ్ గొల్లపూడి రమణి అధ్యక్షతన రెవిన్యూ గ్రామసభ జరిగింది. రెవిన్యూ గ్రామసభతో చాలా ఉపయోగమని సర్పంచ్ రమణి అన్నారు. భూసమస్యలు కాకుండా రెవిన్యూకి సంభందించిన అన్ని సమస్యలపై అర్జీలు ఇవ్వవచ్చునని తహసీల్దారు ఏ.సత్యనారాయణ అన్నారు. అనంతరం అర్జీలను తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దారు ఏ. సత్యనారాయణ సర్పంచ్ గొల్లపూడి రమణి, ఎంపిపి గోము వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపి సప్పా సత్యచంద్రరాణి, యంపీటీసీ గొల్లపూడి పెద్దిరాజు, దాట్ల వెంకటేష్ రాజు, కనిగిరి వీరబాబు, డిప్యూటీ తహసీల్దారు షేక్ కరీముల్లా, రెవిన్యూ ఇన్ స్పెక్టర్ చెల్లయ్యమ్మ, విఆర్వో లు గొర్లె సూర్యాకాంతం, భూలక్ష్మి, సర్వేయర్లు పార్థ, రాంబాబు, ప్రజలు పాల్గొన్నారు.

## ఏపీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 2025 - డైరీ ఆవిష్కరణ





పాడేరు,జనవరి7,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ –327(ఐఎన్ టి యు సి) 2025 – డైరీ ఆవిష్కరణ కార్యక్రమం అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు విఆర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పాడేరులో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి,పాత బస్టాండ్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా యూనియన్ నాయకులు నివాళులు అర్పించారు.ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి జిల్లా ఎస్పీ ఆఫీస్ దగ్గరలో ఉన్న వి ఆర్ ఫంక్షన్ హాల్ వరకు ఉద్యోగులు భారీ ర్యాలీ నిర్వహిస్తూ దింసా నృత్యాలతో సభా వేదిక వరకూ ఘనంగా నిర్వహించారు. అనంతరం డైరీ ఆవిష్కరణ అట్టహాసంగా యూనియన్ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్ ఈ ఈ యు రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎం. వి.రాఘవరెడ్డి,సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ పీ ఎస్ ఎస్ వెంకటేశ్వరావు,సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.శివప్రసాద్,స్టేట్ జనరల్ సెక్రటరీ( ఐ ఎన్ టి యు సి) మంత్రి రాజశేఖర్,విశాఖ సర్కిల్ రీజినల్ ప్రెసిడెంట్ చల్లంగి.త్రిమూర్తులు,విశాఖ రిజనల్ సెక్రటరీ కె టి భాస్కరరావు,స్టేట్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు వి.వెంకటరమణ,అర్.ఈశ్వరరావు,సి హెచ్ కొండలరావు, మరియు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పి.ఎం. జన్‌మన్ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

పాడేరు,జనవరి7,ప్రభాతవార్త

ప్రధాన మంత్రి జన్ మన్ కింద మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ వి.సి. హాలు నుండి గృహనిర్మాణాలు, డి.ఆర్.డి.ఏ, నైపుణాభివృద్ధి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు వంటి అంశాలపై ఎంపిడి ఓలతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు 23,654 గృహాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. 17,382 గృహ నిర్మాణాలు ప్రారంభించారని 6273 గృహాలు నిర్మాణాలు ప్రారంభించవలసి ఉందన్నారు. ప్రతీ రోజు 150 గృహాలు నిర్మాణాలు ప్రారంభించాలని స్పష్టం చేసారు. బ్యాంకు లింకేజీ 47 శాతం మాత్రమే సాధించారని చెప్పారు. అర్హత కలిగి సంఘాలకు బ్యాంకు లింకేజీ అందించాలని సూచించారు. స్త్రీ నిధి చెల్లింపులలో జాప్యం చేస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. పర్చువల్గా ఐటిడిఏ పి.ఓ వి.అభిషేక్ప రంపచోడవర పి.ఓ.కె.సింహా చలం, బౌతికంగా గృహ నిర్మాణ శాఖ ఇఇ బి.బాబు, డి.ఆర్.డి. ఏ. పి. డి. వి. మురళి, డ్వామా పి.డి. విద్యాసాగర్, డి ఎల్పి ఓ పి. ఎస్. కుమార్,22 మండలాల ఎంపిడిఓలు పాల్గొన్నారు.



## కుళాయి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ



శృంగవరపుకోట, జనవరి 7 ప్రభాతవార్త

మండలంలోని మూలబొడ్డవర పంచాయతీ లచ్చిందొరపాలెం గ్రామంలో ఇంటింటికి కొళాయి ఏర్పాటు శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పాల్గొన్నారు. జల్‌జీవన్ మిషన్ పథకంలో భాగంగా గ్రామంలో ఉన్న సుమారు యాభై ఇళ్లకు ఎనిమిది లక్షల రూపాయలతో ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు చేసి ప్రజలకు మంచినీటి సౌకర్యాన్ని అందించనున్నారు. ఈ కార్యక్రమం అనంతరం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్సీ సందర్శించారు. ఏపి టూరిజం డైరెక్టర్ ఇందుకూరి సుధారాజు, ఎంపిపి ఎస్.సోమేశ్వరరావు, టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జి ఇందుకూరి శ్రీనురాజు, గ్రామ వైస్ సర్పంచ్ అప్పారావు, గ్రామ పెద్దలు బుద్దరాజు, మురళి రాజు, కరగాని సత్యనారాయణ, డి శ్రీరాములు, వార్డు మెంబర్ ప్రజలు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిని తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ భాస్కరరావు

గరుగుబిల్లి, జనవరి 7 ప్రభాతవార్త :



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా వైద్య సిబ్బంది కృషి చేయాలని పార్వతీపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బాస్కరరావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా అందుతున్న వైద్య సేవలపై వైద్యాధికారి డాక్టర్ కె.సాగర్‌వర్మను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పలు రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు సలహాలను అందజేశారు. అనంతరం డిఎంఅండ్‌హెచ ఒ బాస్కరరావు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. పిహెసిలో అధిక సంఖ్యలో ప్రసవాలు జరిగేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ వినోద్‌కుమార్, వైద్యాధికారి డాక్టర్ కె.కె.సాగవర్మ, హెచ్.వి. చింతాడ ఉదయకుమారి, దాసరి మృత్యుంజరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సంధ్యారాణిని కలిసిన ఆదివాసి నాయకులు

సాలూరు, జనవరి 7 ప్రభాతవార్త :



సాలూరు పట్టణంలో మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రిని సోమవారం రాత్రి ఆదివాసి సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దళిత ఎస్.సి, ఎస్.టి ఉద్యోగల పలు సమస్యలను ఆమెకి వివరించారు. దీనిపై వినతి పత్రం అందజేశారు. అలాగే దళిత ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం తో చర్చించి పరిష్కరిస్తానని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అఖిత భారత ఆదివాసీ వికాస పరిషత్ అధ్యక్షుడు తవటయ్య, జిల్లా ప్రదాన కార్యదర్శి పువ్వల సత్యనారాయణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశంలో ఎరువుల సరఫరాపై నిలదీత



మెరకముడిదాం, జనవరి 7 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్క రైతు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని మండల అభివృద్ధి అధికారి జి.బాస్కరరావు అన్నారు. మంగళవారం మండలాధ్యక్షురాలు తాడ్డి కృష్ణవేణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర ్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రావణి తేజ మాట్లాడుతూ రబీలో అడుగుపెడుతున్నామని ప్రతి ఒక్క రైతు అంతర పంటల వైపు దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా విద్యుత్ ఏఈ రమేష్ మాట్లాడుతున్నప్పుడు నరసయ్యపేట గ్రామంలో విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరి ఏ క్షణాన ఏ ప్రమాదం సంభవిస్తుందని భయం గుపె ్పట్లో ప్రజలు ఉన్నారని సర్పంచ్ అప్పలనారాయణ అన్నారు. అదేవిధంగా ఇప్పలవలస ఎంపిటిసి సభ్యురాలు కెంగువ సత్యవతి మాట్లాడుతూ మా గ్రామంలో 30 సాగునీటి మోటార్లకు విద్యుత్ సరఫరా అరకొరగా అందడం వల్ల సాగునీరు అందడంల ఏదని ఆవేదన వ్యక్తం చేశారు. గరుగుబిల్లి ఎంపిటిసి చిరంజీవి నాయుడు మాట్లాడుతూ మామిడి రైతులు ఎకరాకు రెండు రూపాయల ఇన్సూరెన్స్ కట్టిన ఇంతవరకు ఇన్సూరెన్స్ వచ్చిన దాఖలాలు లేవన్నారు. దీనిపై ఉద్యానశాఖ హెచ్ఓ నాగరాజు మాట్లాడుతూ ఇది పూర్తిగా వాతావరణ ఆధారిత ఇన్సూరెన్స్ అని, ఈ ప్రతికూల వాతావరణ అధారిత ఇన్సూరెన్స్ అన్నారు. మండల అధ్యక్షురాలు తాడ్డి కృష్ణవేణి, మండల అభివృద్ధి అధికారి జి.బాస్కరరావు, వివిధశాఖాధికారులు, సర్పంచ్‌లు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవం

కొత్తవలస, జనవరి 7 ప్రభాతవార్త :



మండలంలోని నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం అప్పన్నదొర దారలోవలో సంఘం గౌరవ అధ్యక్షుడు తెలగారపు అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయీ బ్రాహ్మణ అధ్యక్షునిగా వద్దాది శంకరరావు, ఉపాధ్యక్షునిగా రేగ ప్రసాద్, కార్యదర్శిగా మల్లువలస సత్తిబాబు, సహాయ కార్యదర్శిగా తెలగారపు దేవుళ్ళు, కోశాధికారిగా ప్రసాద్, సహాయ కోశాధికారిగా సతీష్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి విజయనగరం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం డైరెక్టర్ గస్ రెడ్డి సత్యనారాయణ, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సభ్యులు సంఘ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లక్కవరపుకోట సోంబాబు, కొత్తవలస మండల సలహాదారులు గొలజాపు మరిడిబాబు, తవిడ వెంకటరావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.


## ముగిసిన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల అవగాహన సదస్సు

పార్వతీపురం, జనవరి 7 ప్రభాతవార్త :



ముగిసిన ఐదు రోజుల ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల అవగాహన సదస్సు ఐదు రోజులు డొక్కిల సచివాలయంలో జరిగింది. జిల్లా నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారి కె.సాయి కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఐదు రోజుల క్రితం సాగుతుందని ఇందులో భాగంగా ఈ రోజు ఈ ఐదు రోజులు వ్యాపార అవకాశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని పూర్తి చేసుకున్న 30 మంది యువతీ యువకుల ఔత్సాహిక పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సు సర్టిఫికేట్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు, నైపుణ్యాభివృద్ధి సిబ్బంది పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం వద్ద ఓటర్ల జాబితా ప్రదర్శన



నెల్లిమర్ల, జనవరి 6 ప్రభాతవార్త

సాధారణ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల నమోదుకు అందిన దరఖాస్తుల మేరకు తయారు చేసిన ఓటర్ల జాబితాను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నోటీస్ బోర్డులో సోమవారం తహసీల్దార్ బి.సుదర్శనరావు ఆధ్వర్యంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్ వివిఆర్ జగన్నాధరావు ప్రదర్శనగా ఉంచారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వేణుగోపాలరావు, ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్ ప్రసన్నకుమార్, వీఆర్ఓ రవికుమార్, మహేష్, భాస్కరరావు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

విజయనగరం, జనవరి 7 ప్రభాతవార్త ప్రతినిధి



విజయనగరంలోని 22వ డివిజన్ దక్షిణ వీధి సీతారామ మందిరం వద్ద టీడీపీ నాయకుడు రౌతు శ్రీనివాసరావు (చంటి) ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. స్వామి కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ మంచుమర్తి స్వామి ఆయన కుమార్తె డాక్టర్ మంచు రవళి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు పిళ్ళా విజయ్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు అవనాపు భార్గవి జ్యోతి ప్రజ్వలన చేశారు. వైద్య శిబిరంలో డాక్టర్ మంచుమర్తిస్వామి డాక్టర్ మంచు రవళి స్వయంగా 206 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న వారిలో 68 మందికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేస్తున్నారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కనకల మురళీమోహన్, కౌన్సిలర్లు గాడు అప్పారావు, కెల్ల సూరిబాబు, టీడీపీ పార్టీ నాయకులు ప్రసాద్ ప్రభు, తోట రమేష్, శబరీష్ తదితరులు కూడా పాల్గొన్నారు.

## కౌలు రైతులకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలి



గరివిడి, జనవరి 7 ప్రభాతవార్త :

కౌలు రైతులకు బ్యాంకు అధికారులు రుణాలు మంజూరు చేయాలని గరివిడి మండల వ్యవసాయ అధికారి వి.శైలజ కోరారు. మంగళవారం స్థానిక బ్యాంకు అధికారులతో ఆమె సమావేశమయ్యారు. కౌలు రైతులకు బ్యాంకుల నుంచి రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని ఆమె బ్యాంకు మేనేజర్‌లకు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తక్షణమే అధికారులు దృష్టి పెట్టి అర్హులైన కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయాలని ఆమె విన్నవించారు. కౌలు పత్రం ఉన్న రైతులకు పంట రుణాలను అందించి వారి పంటలకు చేయూత నివ్వాలని వ్యవసాయాధికారి కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్షలు పోశారు... లక్ష్యం మరిచారు

చీపురుపల్లి, జనవరి 7 ప్రభాతవార్త



ప్రతిభగల క్రీడాకారులు గుర్తించి వారిని ఉన్నత శిఖరాలకు చేర్చాలని లక్ష్యంతో లక్షలాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన భవనాన్ని ఆ లక్ష్యాన్ని పక్కనపెట్టి వృదాగా పడేశారు. సొమ్ము సర్కారుదే కదా ఎలా పోతే మనకేంటి అనుకుంటున్నట్లు పాలకులు అధికారులు పనితీరు దర్శనమిస్తుంటూ పలువురు ఆరోపిస్తున్నారు. కోటిన్నర రూపాయల ప్రజాధనాన్ని వృదాగా పారబోసిన వైనం చీపురుపల్లి నియోజకవర్గ ప్రదా కేంద్రంలో కానరావడం పట్ల పలువురు క్రీడాకారులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పలు క్రీడలలో ఎంతో ప్రతిభ ఉన్నప్పటికీ యువతీ, యువకులు తమ ప్రతిభను నిరూపించుకోలేక కనుమరుగుతున్నారన్న ఉద్దేశ్యంతో గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలన్న ధ్యేయంతో 2012లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల కోసం చీపురుపల్లి, గరివిడి పట్టణాల మద్య కొండ ప్రాంతాన్ని ఆనుకుని కోటిన్నర లక్షల రూపాయలు వ్యయంతో క్రీడా ప్రాంగణం నిర్మిణానికి శంకుస్థాపన జరిపారు. అప్పటి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పాడి పరిశ్రమ, మత్స్యశాఖ, మంత్రి ఎం.విశ్వరూప్ పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ఎం.మహేంద్రరెడ్డి అప్పటి పార్లమంఎటు సభ్యురాలు బొత్స ఝూన్సీలక్ష్మి లు సంయుక్తంగా 2012 సెప్టెంబర్ 14న ఈ ప్రాంతంలో క్రీడా ప్రాంగణం నిర్మాణం కోసం కోటిన్నర రూపాయల వ్యయంతో శంకుస్థాపన జరిపారు. అయితే భవన నిర్మాణం సగం పూర్తి చేసి మద్యలోనే పనులను నిలిపివేయడంతో ప్రస్తుతం ఆ భవనం చీకటి క్రీడకు నిలయంగా మారిందంటూ పలువురు క్రీడాకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాధనాన్ని వాడుకులోకి తీసుకొచ్చి, భవన నిర్మానాన్ని పూర్తి చేయడంతో పాటు క్రీడాకారులకు రావాల్సిన వసతులు కల్పించాలంటూ క్రీడాకారులు కోరుతున్నారు.

## మంచాడ వలసలో సిసి రోడ్డు ప్రారంభించిన : మంత్రి




పాచిపెంట, జనవరి 7 ప్రభాతవార్త :

మండలంలో మంచాడవలస గిరిజన గ్రామంలో సుమారుగా 11 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన 274 మీటర్లు సిమ్మెంటు రోడ్డును గిరిజనశాఖ, శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంద్యారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంలో వంద రోజుల క్రితం పనులకు శంకుస్థాపన చేసిన వంద రోజుల్లో వంద సిసి రోడ్డు బృహత్కర ప్రారంభోత్సవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వంకి దక్కిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు పి.ప్రసాద్‌బాబు, రాష్ట్ర టిడిపి కార్యవర్గ సభ్యుడు ఎం.సూర్యనారాయణ, స్థానిక సర్పంచ్ ఎస్.సావిత్రి, ఎం.సూర్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## మోడీ సభను జయప్రదం చేయండి : కిమిడి నాగార్జున

విజయనగరం, జనవరి 7 ప్రభాతవార్త ప్రతినిధి



ఉత్తరా ంధ్ర అభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి సారించారని జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ విశాఖను ఐటి పారిశ్రామిక ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దేందుకు ఎన్డీఏ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందన్నారు. దీనిలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈనెల 8న సాయంత్రం 4 గంటలకు విశాఖలో పర్యటించి రూ.1.87,885 కోట్ల విలువ గల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఎంతో కాలంగా కలలుగంటున్న విశాఖ రైల్వే జోన్ కార్యాలయం నిర్మాణానికి ప్రధాన మంత్రి శంకుస్థాపన చేస్తారన్నారు. విశాఖపట్నం పారిశ్రామికంగా అభివృద్ధి చెందితే ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన యువత ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్ళకుండా స్థానికంగా ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉందన్నారు. భోగాపురం విమానాశ్రయ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాను పారిశ్రామికంగా ప్రభుత్వం అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందన్నారు.

## రైతు వద్దకే రెవెన్యూ సేవలు



దత్తిరాజేరు, జనవరి 7 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో రైతు వద్దకే రెవెన్యూ అధికారుల వచ్చి రైతులు భూములకు పరిష్కారం జరుగుతుందని రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ రత్నం తెలిపారు. మండలంలోని పొరలి, సరయ్యవలస గ్రామాల్లో మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చిన వినతులను 45 రోజుల్లో పరిష్కరించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ మండల ప్రదాన క్యాదర్శి మిత్తిరెడ్డి ఈశ్వరరావు, సర్వేయర్ సుబ్బారావు, ఆర్.ఐ, విఆర్ఓ బలరాం పాల్గొన్నారు.

## అసంపూర్తిగా అంగన్వాడీ కేంద్రాలు

రామభద్రపురం, జనవరి 7 ప్రభాతవార్త



మండలంలోని 2017 మంజూరైన అంగన్వాడీ భవనాలు ఇప్పటికీ అసంపూర్తిగానే మిగిలిపోయాయి. దీంతో అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాలు పంచాయతీ కార్యాలయాల్లో నడుపుతున్నారు. ఈ అసంపూర్తిగా ఉన్న భవనాలకు కొద్దిపాటి నిధులను విచ్చేస్తే పనులు పూర్తవుతాయని అయినప్పటికీ ఆ దిశగా అధికారులు దృష్టి సారించకపోవడం విశేషం. సుమారు ఏడేళ్ళయినా ఈ భవనాల వైపు కన్నెత్తి చూడకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని పలువురు బావిస్తున్నారు. మరికొన్ని భవనాలు శిథిలావస్థకు చేరడంతో అంగన్వాడీ భవనాలు సతమతమవుతున్నాయి. దీనిపై ఐసిడిసిఎస్ పిఒ రాజ్యలక్ష్మిని వివరణ కోరగా అసంపూర్తి భవనాలు పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.

## ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులకు శిక్షణ

గజపతినగరం, జనవరి 7 ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాలకు చెందని ఉపాధి హామీ క్షేత్ర సహాయకులకు మంగళవారం స్థానిక మండల పరిష్షత్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణా కార్యక్రమం జరిగింది. వేతనదారులకు రాబోయే ఆరు నెలల పాటు పని కల్పించాలని, అలాగే ప్రతి ఒక్కరికి రోజుకు 300 రూపాయిలు వేతనం వచ్చేలా కష్టపడి పనిచేయించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ బి.కళ్యాణి, ఎపిఓ, జెఇ, టిఎలు, ఎఫ్ఎలు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల సంస్కృతికి నిలువుటద్దం సంక్రాంతి : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

గజపతినగరం, జనవరి 7 ప్రభాతవార్త



తెలుగు ప్రజల సంస్కృతి సంప్రదాయాలకు సంక్రాంతి పండుగ నిలువుటద్దం అని రాష్ట్ర ఎంఎస్ఎంఇ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మరుపల్లి బాలాజీ పోలిటెక్నిక్ కాలేజీలో మంగళవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో మంత్రి శ్రీనివాస్ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయన కొద్ది సేపు కళాశాల విద్యార్థులతో చేసిన ఆటపాటలలో పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజలకు సంక్రాంతి ఎంతో ప్రధానమైనదని అన్నారు. తెలుగు సా ంప్రదాయక పండుగలు భావితరాలకు అందించాలంటే ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం, ఎంతో అవసరం అన్నారు. మన పెద్దలకు, పుడమితల్లి, ప్రకృతి, గోసంతతకి, సమాజంలో మనకు చేదోడుగా ఉన్న వారందరికీ కృతజ్ఞతలు చేపుకునే అవకాశం ఈ పండుగ ద్వారా లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూఐ ఆనందంగా, సంతోషంగా భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను జరుపుకోవాలని కోరారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కూడా పాల్గొని సందడి చేశారు. సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. మాజీ ఎంపిపిలు మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని, బాలాజీ పోలిటెక్నిక్ విద్యా సంస్థల చైర్మన్ రెడ్డి శేఖర్,పాల్గొన్నారు

## విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

25 Glorious years

## ప్రధాని మంత్రి సభను విజయవంతం చేయండి : ఎమ్మెల్యే

కురుపాం, జనవరి 7 ప్రభాతవార్త



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కె.పవన్‌కల్యాణ్ ఈ నెల 8న విశాఖపట్నంలో ఆంధ్ర యూనివర్సిటీ మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. మంగళవారం నాడు ఆమె క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమావేవంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విభజన హామీ అయిన విశాఖ రైల్వే జోన్‌కు సంబందించి శంకుస్థాపన విశాఖ్ మెట్రోజోన్‌కు అనకాపల్లిలో పార్మసిటీ తదితర ప్రాజెక్టులకు ప్రదాన రేంద్ర మోడీ శంకుస్థాపన చేస్తున్న సందర్భంగా ఈ బహిరంగ సభను విజంయతం చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో కూటమి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో బయలుదేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ సభ చరిత్రలో నిలిచిపోవాలి




విజయనగరం, జనవరి 7 ప్రభాతవార్త

ఈనెల 8వ తేదీన విశాఖలో జరిగే ప్రధాని మోదీ బహిరంగ సభ చరిత్రలో నిలిచిపోయేలా, యావత్ దేశం ఏపీ వైపు చూసేలా విజయవంతం చేయాలని జనసేన నేత గురాన అయ్యలు ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత తొలిసారిగా ప్రధాని ఏపీ వస్తున్నారని, ఇదొక చరిత్రాత్మక పర్యటన అని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి పర్యటన రాష్ట్రానికి ఎంతో కీలకమని, రాష్ట్ర భవిష్యత్ ఈ పర్యటనపై ఆధారపడి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ అధిక నిధులు కేటాయిస్తోందని, అభివృద్ధి ప్రాజెక్టులు చేపడుతోందని, మోదీ సభ, రోడ్ షోలను విజయవంతం చేయడం ద్వారా కృతజ్ఞతలు తెలపాలన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహణ

### తెలుగు యువత మండల అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు

నెల్లిమర్ల,జనవరి 6 ప్రభాతవార్త :



భూసమస్యల పరిష్కారానికే తమ కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నదని టిడిపి నాయకుడు, మండల తెలుగుయువత అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని మదుపాడలో సోమవారం జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. భూ యాజమాన్య హక్కు సమస్యలు, సరిహద్దు సమస్యలు, మ్యుటేషన్‌లు, ఆన్‌లైన్ నమోదు తదితర సమస్యల పరిష్కారానికి ఈ రెవెన్యూ సదస్సులు దోహదపడతాయని అన్నారు. ఈ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాసరావు సూచించారు. సమస్యలను వివరిస్తూ లిఖిత పూర్వక వినతి పత్రాలను ఈ సదస్సులో తహసీల్దార్ కు అందజేస్తే వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన వివరించారు.సభకు ముందు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.సుదర్శనరావు,నెల్లిమర్ల సబ్ రిజిస్ట్రార్ కె.రాజు, గ్రామ సర ్పంచ్ నల్లం అప్పారావు, అచ్చుతరావు,సుదర్శనరావు, రెవెన్యూ అధికారులు, మండల సర్వేయర్ టి.దివ్య మానస తదితరులు గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ కోసం మంత్రి కొండపల్లికి వినతి

గజపతినగరం, జనవరి 6 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను మంజూరు చేయాలని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిప్పాడ రమేష్‌కుమార్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు గజపతినగరంలో ఓ కార్యక్రమానికి వచ్చిన మంత్రి శ్రీనివాస్‌ను కలిసి రమేష్‌కుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్ విలేకర్లతో మాట్లాడుతూ తమ పాఠశాల ప్రాంగణంలో వసతి గృహ సమస్యను కూడా మంత్రి శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లినట్లు వివరించారు. ఇందుకు మంత్రి శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారని అన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నాటికి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఇక్కడే హాస్టల్ సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ లంక స్వామినాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 10న రామతీర్థంలో గిరి ప్రదక్షిణకు తరలి రండి

### సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి

నెల్లిమర్ల, జనవరి 6 ప్రభాతవార్త



ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 10వ తేదీన రామతీర్థంలో జరుగనున్న గిరి ప్రదక్షిణ కు భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని సాధుపరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిజీ శ్రీనివాసానంద సరస్వతి పిలుపునిచ్చారు .గిరిప్రదక్షిణ జరిగే ప్రాంతంలో కొండ చుట్టూ జరుగుతున్న రోడ్డు పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లిమర్ల ఎంఎల్ఏ లోకం నాగమాధవి ప్రత్యేక శ్రద్ధతో 2 కోట్లు రూపాయిల నిధులు రప్పించి నిర్మాణ పనులు వేగవంతం జరిగేలా చూడడాన్ని ఆయన అభినందించారు. భక్తుల సౌకర్యార్థం రాళ్లు, ముళ్లు, చెట్ల పొదలు తొలగించి ఆఘ మేఘాల మీద సర్వాంగ సుందరకంగా రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నట్లు ఆయన వెల్లడించారు. సీతారాములు వనవాస కాలంలో ఈ కొండపై సేద తీరారని చారిత్రక ఆధారలు ఉన్నాయని చెప్పారు. ఎంతో ప్రాశస్త్యం గల, పరమ పవిత్రమైన పర్వతం చుట్టూ వైకుంఠ ఏకాదశి నాడు గిరి ప్రదక్షిణ చేయడం ముక్తిదాయకమని అన్నారు. రామతీర్థం సేవా పరిషత్ వ్యవస్థాపకుడు జ్యోతి ప్రసాద్ మాట్లాడుతూ గిరి ప్రదక్షిణ కోసమే పక్కా రోడ్డు నిర్మాణంతో పాటు , పర్యాటక ప్రాంతంగా రామతీర్థం అభివృద్ధికి ఎంఎల్ఏ లోకం నాగమాధవి కృషి చేయడం అభినందనీయమని అన్నారు. ఎంతో ఆహ్లాదకరంగా, భక్తి పారవశ్యంతో జరిగే ఈ గిరి ప్రదక్షిణకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారని చెప్పారు. జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షుడు పైడిరాజు ఆధ్వర్యంలో 20 కళా బృందాలతో కోలాటం, తప్పిటగుళ్లు చెక్క భజనలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు.

## మాజీ మంత్రి అమర్‌నాథ్ వ్యాఖ్యానాలు ఖండిస్తున్నాం..

బొబ్బిలి, జనవరి 7, ప్రభాతవార్త



మాజీ మంత్రి అమర్‌నాథ చేస్తున్న వ్యాఖ్యానాలు తీవ్రస్థాయిలో కండిస్తున్నామని జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే బేబినాయన నిర్వహిస్తున్న పుష్పయాగంకు ఆయన ముఖ్యఅతిగా చేసిన సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ నరేంద్రమోదీ నూతన ఆవిస్కరణలు చేసి భహిరంగసభనిర్వహిస్తున్న సందర్భంగా జిల్లానుంచి 40వేలమంది హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఆడవారుకు ఎపిఎస్ఆర్‌డి బస్సులు వేస్తామని అన్నారు. మగవారుకు సొంత వాహనంలో, కొన్నిప్రభుత్వం బుక్‌చేస్తుందని అన్నారు.ప్రభుత్వం వచ్చి 6నెలలో కూటమి ప్రభుత్వం అభివృద్ధికి 3వేకోట్లు రూపాయిలతో ఎన్‌టిపిసి70వేకోట్లుతో ఆవిస్కరణ జరుగుతుందని, టిసిఎస్,కృష్ణపట్నం ఓడరేవు, తదితర అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేస్తారు.జీతాలు, రోడ్లుపై దృష్టిసారించామని అన్నారు. అన్నివార్గులు ప్రజలు సంతోసంగా ఉన్నారని అన్నారు.ఎపిఐఐసికి ఆనేక సంస్కరణలు తెస్తున్నమని అన్నారు. బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో కనేసంఒక్క అధికారి కూడ లేకపోవడం విలేకర్లుఅడిగిన ప్రశ్నకు త్వారలోవీటిని ప్రక్షాలన చేస్తామన్నారు.ఎప్పుడో 40సంవత్సరాలు క్రితం భూములు తీసుకొని ఇప్పటికి పరిశ్రమలు పెట్టనివారుపై నోటీసులు ఇచ్చివారిని తొగిస్తామని అన్నారు.

# రాజాంలో మంచినీటికి అవస్థలు!

## -ఏడు రోజులుగా మంచినీరు సరఫరా లేక పట్టణవాసులు గగ్గోలు



రాజాం, జనవరి 7 ప్రభాతవార్త

రాజాం పట్టణంలో ఏదో ఒక సమస్యతో ఏడు రోజులుగా మంచినీటి సరఫరా కాకపోవడంతో పట్టణవాసులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. త్రాగడానికి నీరు లేక వాటర్ ప్లాంట్లు చుట్టూ తిరగవలసిన పరిస్థితి ఏర్పడిందని, అలాగే పట్టణంలో సరైన చేతిపంపు బోర్లు, మంచినీటి బావులు లేకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని స్థానికులు మున్సిపాలిటీ తీరుపై మండిపడుతున్నారు. గత రెండు రోజుల క్రితం కొన్ని పరిసర ప్రాంతాలకు బురదనీటితో సరఫరా జరిగింది. అసలే పండగల వేళ ఈ సమయంలో కూడా నీటి సరఫరా జరగకపోతే ప్రజలు అదోగతి చెందడం శోషనీయంగా మారింది. ఇక నుంచి మున్సిపాలిటీలో ప్రతిరోజు యధావిధిగా నీటి సరఫరా జరగకపోతే ఆందోళన చేస్తామని స్థానికులు తెగేసి చెబుతున్నారు.

# బైక్ హరిదాసులు...!

## ఏమి చిత్రమో.. ఏమి విచిత్రమో అంటున్న వృద్ధులు



కోటబొమ్మాళి, జనవరి 7 ప్రభాతవార్త

సంక్రాంతికి హరిదాసులు ఈ ఏడాది మోటారు సైకిళ్లపై కోటబొమ్మాళి మండలం చీపుర్లపాడు, లఖందిడ్డి, యలమంచిలి, గంగరాం, కోటబొమ్మాళి, హరిశ్చంద్రపురం, దంత, కురుడు, శ్రీజగన్నాథ పురం తదితర పంచాయతీలలో సంచరిస్తున్నారు. ఈ బైక్‌కే అక్షయపాత్ర హ్యాండిల్‌పై అమర్చుకుని స్వామివారి హరినామ కీర్తనలను రికార్డు చేసుకుని, వీధి వీధినా తిరుగుతూ స్వయం పాకాలను స్వీకరించారు. తద్వారా ధనుర్మాస ఆనవాయితీని భక్తులు చాటుకుంటున్నారు. అయితే ఇంత వరకు బాగానే ఉంది. సంక్రాంతి రోజుల్లో హరిదాసులు గ్రామాల్లో సంచరిస్తున్నప్పుడు తుంబుర మీటుతూ మరో చేతితో చిడతలను స్వడి చేస్తూ హరినామ సంకీర్తనలు చేస్తూ మరో పక్క కాలి గజ్జెటను మోగిస్తూ హరిదాసు వస్తున్నాడనే విధంగా సందడి జరిగేది. కాలక్రమంలో నేటి ఎలక్ట్రానిక్ యుగంలో హరిదాసులు కూడా గ్రామాల్లో తిరగలేక కారణాలు ఏమన్నది తెలియదు గాని బైక్‌పై తిరుగుతుండటంతో గ్రామాల్లో ఉండే పెద్దలు ఏమి చిత్రమో.. మరి చిత్రమో చమత్కరిస్తున్నారు. హరిదాసు నోటితో పాడటం లేదు గాని ఆయన బైక్‌కు మైక్ ఆయన పాడినట్లే పాడుతుంది. తుంబర ఆయన మీటడం లేదు గాని ఆయన మీటినట్లుగానే ఈ రికార్డులో వినిపిస్తోంది. ఇలా నూతన పోకడలతో హరిదాసులు గ్రామాలోల తిరుగుతండటం ఇది కాస్త కొత్తగా ఉండి ఆసక్తిగా పిల్లలు హరిదాసు వంక చూస్తున్నారు. కాలక్రమంలో ఈ నూతన పోకడల ఒరవడిలో మరెన్ని విచిత్రాలు మున్ముందు వేచి చూడవల్సిందే మరి..!

# పోర్టు వాహనాలతో బెంబేలెత్తుతున్న కోటబొమ్మాళి ప్రజలు



కోటబొమ్మాళి, జనవరి 7 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు నిర్మాణంకు సంబంధించిన భారీ వాహనాలతో కోటబొమ్మాళి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఇసుక, మెటల్, రాళ్ల లోడులతో జనావాసాలలో కూడా వేగం తగ్గకుండా ఇష్టారాజ్యంగా వెళ్తుండడంతో చిన్నారులు, విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా ఈ వాహనాలు వెనుక దుమ్ము దూళి అధికంగా రావడంతో కోటబొమ్మాళి, సీతన్నపేట, ఉప్పరపేట, దుర్గంపేట గ్రామాల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని పలువురు గ్రామస్తులు వాపోతున్నారు. పోర్టు వాహనాలు అధిక స్పీడ్‌తో వెళ్లడం వలన మెటల్, రాళ్లు దారిలో తుళ్లి పడుతుండడంతో వెనుక వచ్చిన ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రాళ్లు ఎప్పుడు ఎవరి మీద పడతాయోనని, ఈ భారీ వాహనాలు వల్ల రోడ్లు కూడా ధ్వంసం అయ్యాయని, దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గతంలో ఒక రాత్రి వేళ్ల పెద్ద బండరాళ్లు కోటబొమ్మాళి మెయిన్‌రోడ్డులో పడడం వల్ల తృటిలో ప్రమాదం తప్పింది. ఇదే పరిస్థితి పునరావృతం అయ్యే ప్రమాదం లేకపోలేదని అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నిత్యం జనవాసాలతో నిండి ఉన్న కోటబొమ్మాళి రహదారిలో కాకుండా వేరే మార్గంకు మళ్లించాలని ప్రజలు కోరుతున్నారు.

# బహుమతులు అందజేత



కోటబొమ్మాళి, జనవరి 7 ప్రభాతవార్త

యుటిఎఫ్ స్వర్ణోత్సవాల సందర్భంగా జనవరి 5 నుంచి 8వ తేదీ వరకు కాకినాడ పీఆర్ కాలేజ్ మైదానంలో జరుగుతున్న 17వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలో పీడీఎఫ్ ఎమ్మెయల్సీ కె.ఎస్.లక్ష్మణరావు చేతుల మీదుగా మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయులు షన్ముఖ మాస్టర్‌కు టీచర్ 2040 ఏడీ నాటికకు ప్రథమ బహుమతి, పప్పెట్రీకి ప్రథమ బహుమతి అందజేశారు. శ్రీకాకుళం జిల్లా నుంచి రాష్ట్ర పోటీలకు కోటబొమ్మాళి మండలంకు చెందిన షన్ముఖరావు టీం ప్రథమ బహుమతులు పొందడంపై యుటిఎఫ్ జిల్లా, మండలశాఖ ఉపాధ్యాయులు, సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొండు నారాయణరావు తదితరులు ఉన్నారు.

# నారీశక్తి అవార్డు గ్రహీతకు రాష్ట్రపతి భవన్ ఆహ్వానం



సీతంపేట, జనవరి 7 ప్రభాతవార్త:

నారీశక్తి అవార్డు గ్రహీత పడాల భూదేవికి రాష్ట్రపతి భవన్ నుంచి ప్రత్యేక ఆహ్వానం వచ్చిందని ఆమె స్పష్టం చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఆదివాసులతో కలిసి మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయడం. గిరిజన ప్రాంతాలలో పండించే ఉత్పత్తులకు వాల్యూ అడిషన్ చేయడం వంటి కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించినందుకు భారత గణతంత్ర వేడుకలలో పాల్గొనడానికి ఆహ్వానం అందిందన్నారు. ఎఫ్‌పిఓలు ఏర్పాటు చేసి రైతులకు మార్కెటింగ్, గ్రేడింగ్, ప్రాసెసింగ్, ఆధునిక వ్యవసాయ పద్ధతులను నేర్పించడం కృషి విజ్ఞాన కేంద్రం, ఏ.ఆర్.ఎస్. వ్యవసాయ పరిశోధన స్థానాల సహకారంతో రైతులతో కలిసి అధిక దిగుబడులు సాధించడం రైతుల ఆదాయం రెట్టింపు చేయడం తదితర కార్యక్రమాలకు గుర్తించి ఈ అవకాశం లభించిందన్నారు.

# రహదారి పనులు పరిశీలన



ఆముదాలవలస, జనవరి 7 ప్రభాతవార్త

ఆముదాలవలస-శ్రీకాకుళం ప్రధాన రహదారి పనులను దగ్గరుండి ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పర్యవేక్షించారు. సంక్రాంతిలోగా ఈ రహదారి అందుబాటులోకి వచ్చేలా చూడాలని కాంట్రాక్టర్‌ను కోరారు. దీనికి సంబంధించిన నిధులన్నీ రాబట్టామని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఈ రహదారి పరిస్థితి ఇలా తయారైందని కూన రవికుమార్ విమర్శించారు. ఇప్పటికైనా ఈ రహదారి పరిస్థితి మెరుగవుతున్నందుకు ఆనందంగా ఉందన్నారు.

# ప్రధాని సభ విజయవంతం చేయండి

కవిటి, జనవరి 7 ప్రభాతవార్త



ఈ నెల 8వ తేదీన విశాఖపట్నంలో జరగనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ కోరారు. ఈ మేరకు నియోజకవర్గ కూటమి నాయకులతో రామయ్యపుట్టుగలోని క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో సభకు హాజరవ్వాలని కోరారు. దాని కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ మురళీమోహన్, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పేదల ఇళ్లు కూల్చేయడం దారుణం : మాజీ స్పీకర్ తమ్మినేని సీతారం



ఆముదాలవలస, జనవరి 7 ప్రభాతవార్త

కోర్టు ఉత్తర్వుల పేరుతో పండగ సమీపిస్తున్న వేళ పేదల ఇళ్లను కూల్చేయడం తగదని మాజీ స్పీకర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ పరిశీలకులు తమ్మినేని సీతారం అన్నారు. ఆముదాలవలస మండలం చిన్నజొన్నవలస గ్రామంలో మొదుగుల చెరువు గట్టుపై ఉన్న ఇళ్లను సోమవారం అధికారులు కూల్చివేయడంతో బాధిత కుటుంబాలను మాజీ స్పీకర్ మంగళవారం పరామర్శించి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదుగుల చెరువు గట్టుపై 25 సెంట్లు ప్రభుత్వ స్థలంలో నిరుపేదలుగత 40 సంవత్సరాలుగా గుడిసెలు ఏర్పాటు చేసుకని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో రాజకీయ కక్షలతో ఫిర్యాదుదారులు హైకోర్టును ఆశ్రయిస్తే రెవెన్యూ అధికారులు నిరుపేద కుటుంబాలకు ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా అకారణంగా గుడిసెలు కూల్చి వేయడం దారుణమన్నారు. ఇళ్లను కూల్చి వేయాలని హైకోర్టు నుంచి తీర్పు వచ్చినప్పటికీ నిరుపేద కుటుంబాలు ఎలాంటి జీవనం సాగిస్తున్నారో, ఇల్లు లేని రోడ్డు పక్కన గుడిసెలు ఏర్పాటు చేసుకున్నారనే విషయాలను ప్రభుత్వ అధికారులు కోర్టుకు తెలియాల్సి ఉందని అన్నారు. మానవతా దృక్పదంతో ఆలోచించి అధికారులు పండగ జరుపుకునే వరకు కాస్త సమయం ఇవ్వకుండా చిన్నారులను, వృద్ధులను నిరాశ్రయులను చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పండగను కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుకునేందుకు వీలు లేక ప్రస్తుతం రోడ్డు పక్కన దీనస్థితిలో ఉన్న నిరుపేదల కుటుంబాలను చూసి అందరూ చలించిపోతున్నారని తెలిపారు. ఇళ్లు లేని నిరుపేదలకు తక్షణమే గృహాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పరిశీలనలో సర్పంచ్ గొంటి అనిల్‌కుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు కోట గోవిందరావు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ గురుగుబెల్లి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు గొంటి కృష్ణ, కూటికుప్పల సన్యాసిరావు, దన్నాన సత్యం, మానుకొండ వెంకటరమణ, మొండేటి కూర్మారావు, బొడ్డేపల్లి నిరంజన్, రెడ్డి నర్సింగరావు, పొగిరి లక్ష్మణరావు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి మోదీ సభను విజయవంతం చేయండి : ఎమ్మెల్యే



ఆముదాలవలస, జనవరి 7 ప్రభాతవార్త

ప్రధానమంత్రి మోదీ విశాఖపట్నంలో జరగనున్న బహిరంగ సభను బిజెపి, జనసేన నాయకులు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మంగళారం టీడీపీ కార్యాలయంలో బిజెపి, జనసేన, టీడీపీ నాయకులతో చర్చించారు. కూటమి పార్టీ నాయకుల సమన్వయం చేసుకుంటూ నియోజక వర్గం తరపున అన్ని గ్రామాల నుంచి భారీ సంఖ్యలో పార్టీల శ్రేణులు, కార్యకర్తలు హాజరయ్యేలా చూడాలన్నారు. తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ రామ్మోహన్‌రావు మాట్లాడుతూ నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో జనసైనికులకు అవకాశం కల్పించాలని కోరారు. అలాగే నామినేటెడ్ పదవుల్లో కూడా అవకాశం ల్పించాలని కోరారు. బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ సూరపనాయుడు, కాలింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నూకరాజు, జనసేన మండల నాయకులు వీరగొట్టపు బాల మురళి, సరుబుజ్జిలి నాయకులు పైడి మురళీమోహన్, తమ్మినేని విద్యాసాగర్, మొదలవలస రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పొట్టేలు పందాలపై పోలీసు దాడులు

## నలుగురు వ్యక్తులు అరెస్ట్

వీరఘట్టం, జనవరి 7 ప్రభాతవార్త

మండలంలోని నడిమికెల్ల గ్రామ సమీపంలోని తోటల్లో నిర్వహిస్తున్న పొట్టేలు పందేలుపై వచ్చిన సమాచారం మేరకు మంగళవారం తెల్లవారుజామున స్థానిక ఎస్సై జి.కళాధర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది దాడులు జరిపారు. ఇందులో ఒక పొట్టేలుతో పాటు పలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే ఇందుకు సంబంధించి నాలుగు బైకులు స్వాధీనం చేసుకని వారి వద్ద నుంచి 3020 రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కళాధర్ విలేకర్లకు తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలను పెంచండి

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి భాస్కరరావు



వీరఘట్టం, జనవరి 7 ప్రభాతవార్త

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలని ఇందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్.భాస్కరరావు అన్నారు. మంగళవారం మండలంలోని బిటివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పీహెచ్‌సీని తనిఖీ చేసి వైద్య సేవలు, ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. పిహెచ్‌సిలో మౌళిక సదుపాయాలు, ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రత తీరు, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిర్వహణ పరిశీలించారు. పిహెచ్‌సిలో ల్యాబ్, ప్రసవాల గది, వార్డు, ఫార్మసీ ప్రతి విభాగాన్ని నిశితంగా పరిశీలించారు. పార్చురిషన్ రిజిస్టర్ పరిశీలించి పిహెచ్‌సిల్లో సాధారణ ప్రసవాల సంఖ్య మెరుగుపడాలని, ఆరోగ్య కేంద్రాల్లో కాన్పులు జరిగిన తర్వాత జనన ధృవీకరణపత్రాలను త్వరగా అందజేయాలన్నారు. మాతా, శివు ఆరోగ్య కార్యక్రమాల వివరాలు, నివేదికలు హెచ్ఐఎంఎస్ పోర్టల్‌లో సకాలంలో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రసవం పూర్తయిన గర్భిణీ ఖాతాలో జెఎస్‌వై త్వరగా జమ అయ్యేందుకు అవసరమైన కార్యాచరణ త్వరితగతిన చేపట్టాలన్నారు. ల్యాబ్ నిర్వహణ తనిఖీ చేసి పరికరాల పనితీరుపై అడిగి తెలుసుకున్నారు. మందులు, వ్యాక్సిన్ కాలపరిమితిని గమనించారు. టీకా వయల్స్‌పై ఉపయోగించిన తేదీన వేయాలన్నారు. ఐఎల్ఆర్ నిర్వహణ ఇంకా మెరుగ్గా ఉండాలన్నారు. కుక్కకాటు, పాముకాటు మందులు లభ్యతను పరిశీలించారు. పిహెచ్‌సిల్లో అన్ని వేళలా సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలు మరింత బలోపేతం చేసే దిశగా వైద్య ఆరోగ్యశాఖ ముందడుగు వేస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఆశ వర్కర్లకు పలు సూచనలు చేశారు. జిల్లా నోడల్ అధికారి ఎం.వినోద్‌కుమార్, వైద్యాధికారులు డాక్టర్ ఎ.మానస, డాక్టర్ ఎస్.నితీషా, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# తెలుగులో ఉత్తర్వులు నిర్ణయం హర్షనీయం

సోంపేట, జనవరి 7 ప్రభాతవార్త

అన్ని ప్రభుత్వ ఉత్తర ప్రత్యుత్తరాల ఉత్తర్వులు ఇక నుంచి తెలుగులో ఇచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయిస్తూ ఆదేశాలు ఇవ్వడం హర్షనీయమని ప్రవాసాంధ్ర ప్రజానాట్య మండలి చత్తీస్‌ఘడ్ రాష్ట్ర తెలుగు అసోసియేషన్ ప్రతినిధులు ఎల్.రుద్రమూర్తి, మొరుపల్లి బాబూరావు, బైపల్లి తులసీదాసులు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఓ ప్రతిక ప్రకటనను విడుదల చేశారు. విజయవాడలో ఇటీవల ప్రపంచ తెలుగు రచయితల ఆరో మహాసభల్లో చేసిన విన్నపంను మన్నిస్తూ మహాసభలు జరిగిన మూడు రోజులకే రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం గర్వకారణంగా ఉందన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో అధికార భాష సంఘాలను ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో గతంలో వలె రచయితల పుస్తక ప్రచురణకు ఆర్థిక సాయం చేయాలన్నారు. కనీసం ప్రాథమిక పాఠశాల స్థాయిలోనైనా తెలుగు మాధ్యమాన్ని నిర్బంధం చేయాలని కోరారు. ఇంటర్మీడియెట్ వృత్తివిద్యా కోర్సులు చదువుతున్న వారందరికీ తెలుగు భాషను ఓ సబ్జెక్టుగా ప్రవేశపెట్టాలన్నారు. తెలుగు మాధ్యమంలో చదివిన విద్యార్థులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.



# విద్యార్థులకు మెరిట్ సర్టిఫికేట్లు

సంతబొమ్మాళి, జనవరి 7 ప్రభాతవార్త

సంతబొమ్మాళి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో జాతీయస్థాయి సెమ్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులకు మంగళవారం మెరిట్ సర్టిఫికేట్లు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అంగూరు రామారావు మాట్లాడుతూ ఇటువంటి పరీక్షలు విద్యార్థులు ఉన్నతికి ఎంతగానో ఉపయోగపడతాయని కొనియాడారు. సెమ్స్ ఒలింపియాడ్ కోఆర్డినేటర్ లచనాన వెంకటరమణ మాట్లాడుతూ ఇటువంటి టాలెంట్ టెస్ట్‌లు వలన విద్యార్థుల ప్రతిభ మరింత మెరుగు పడుతుందని తెలియజేశారు. ఉపాధ్యాయులు నరసింహమూర్తి, హరిప్రసాద్, ఆనందరావు, సిమ్మన్న, మయూరి, భవాని, రోజారమణి, రజిని, పిఎస్‌కె పావని, ప్రవల్లిక, కృష్ణ, పాల్గొన్నారు.

# నివగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముగిసిన రెండోరోజు క్రీడాపోటీలు



కొత్తూరు, జనవరి 7 ప్రభాతవార్త:

పాతపట్నం నియోజకవర్గంలోని కొత్తూరు మండలం నివగాం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ప్రారంభమైన నియోజకవర్గస్థాయి 14-17 ఏళ్ల బాలబాలికల క్రీడా పోటీల్లో రెండవ రోజైన మంగళవారం తిరిగి ప్రారంభమయ్యాయి. రెండోరోజు పోటీల్లో సీనియర్ బాలురు జూనియర్ బాలురు క్రీడల్లో ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచారు. ముఖ్యంగా బాలురు జూనియర్ విభాగంలో ఖోఖో విన్నర్లుగా కరజాడ, రన్నర్స్‌గా చాపర, షటిల్ బాలురు జూనియర్ విభాగంలో విన్నర్లుగా పెద్దసీది, రన్నర్స్‌గా భగీరధపురం, టెన్నికాయిట్ విన్నర్లుగా గంగువాడ, రన్నర్స్‌గా నివగాం, బాల్ బాడ్మింటన్ విన్నర్లుగా నివగాం, రన్నర్స్‌గా కొరసవాడలు విజేతలుగా నిలిచారు. అలాగే సీనియర్ బాలుర విభాగంలో ఖోఖో విన్నర్లుగా గులుమూరు, రన్నర్స్‌గా చాపర, షటిల్ విన్నర్లుగా పెద్దసీది, రన్నర్లుగా చాపర, షటిల్ విన్నర్లుగా పెద్దసీది, రన్నర్స్‌గా నివగాం టెన్నికాయిట్ విన్నర్లుగా తెంబూరు, రన్నర్స్ గంగువాడ, బాల్ బాడ్మింటన్ విన్నర్లుగా పెద్దసీది, రన్నర్స్‌గా నివగాంలు నిలిచాయి.

శ్రీకాకుళం వార్త



# మిగిలిన ధాన్యం కొనుగోలు పరిస్థితులేమిటో ప్రభుత్వం రైతులకు సమాధానం చెప్పాలి

## పీఏసీఎస్ మాజీ చైర్మన్ చింతాడ డిమాండ్



కొత్తూరు, జనవరి 7 ప్రభాతవార్త

వైకాపా ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పంట కోత పూర్తయిన వెంటనే జీయో ట్యాగింగ్ చేసి నేరుగా మిల్లులకు అనుసంధానం చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసే పరిస్థితులు ఉండేవని కొత్తూరు పీఏసీఎస్ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంట కోత పూర్తయి సుమారు మూడు నెలలు కావస్తున్నా ఇంకా 60శాతం ధాన్యం మాత్రమే రైతుల నుంచి కొనుగోలు చేసి ఆ ధాన్యానికి మాత్రమే చెల్లింపు జరగడం శోచనీయమని కూటమి ప్రభుత్వ విధానాన్ని ఆయన ఎద్దేవా చేశారు. ఇంకా 40 శాతం ధాన్యం రైతుల వద్దనే ఉండిపోవడంతో రైతులు పండుగ పూట ఏమి చేయాలో తెలియక దిగులుతో తలలు పట్టుకుంటున్నారని ఆయన విమర్శలు గుప్పించారు. మిల్లర్లతో మాట్లాడితే ఇంకా మిగిలిన ధాన్యం కొనుగోలు గురించి ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆదేశాలు తమకు రాలేదని చెబుతున్నారన్నారు. కావున రైతుల వద్ద ఉన్న మిగిలిన ధాన్యం పరిస్థితి ఏమిటని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తూ ప్రభుత్వం రైతులకు సమాధానమివ్వాలని అన్నారు. రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి వారికి వెంట వెంటనే చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే జగన్మోహన్‌రెడ్డి హయాంలో సమయానికి రైతు భరోసా నిధులు పడుతుండేవని వాటి ద్వారా రైతు సాగు అవసరాలకు వాటిని వినియోగిస్తూ హాయిగా ఉండేవాడని చింతాడ గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 8నెలలు గడుస్తున్నా ఇంకా ఎటువంటి రైతు భరోసా నిధులు వేయకుండా మీనమేషాలు లెక్కిస్తూ రైతులకు దగా చేసిందన్నారు. కావున తక్షణమే రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం చర్యల ద్వారా రైతు పక్షపాతి ప్రభుత్వం ఎవరిదో ప్రజలకు ఈపాటికే అర్థమైందని ఆయన అన్నారు. మీడియా సమావేశంలో కొత్తూరు పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణతో పాటు మెట్టూరు బిట్ 2 సర్పంచ్ యర్లంకి ధర్మారావు, ఓంద్రుజోల మాజీ ఎంపీటీసీ నిమ్మగడ్డ కృష్ణమూర్తి, నేరడి ఎంపీటీసీ ప్రతినిధి బోర ఆఫీసు, వైఎస్సార్ సీపీ కొత్తూరు మండల కార్యదర్శి మంగి నరసింహారెడ్డి, క్రిస్టియన్ జిల్లా సంఘం అధ్యక్షులు సొంత్యాన తమ్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కంచమ్మతల్లి సంబరాలు కమిటీ ఎంపిక

కంచిలి, జనవరి 7 ప్రభాతవార్త:

కంచిలి గ్రామస్తుల ఇలవేల్పు శ్రీకంచమ్మతల్లి అమ్మవారి సంబరాలు నూతన కమిటీ ఎంపిక జరిగింది. స్థానిక రైల్వేస్టేషన్ కూడలి వద్ద మంగళవారం సాయంత్రం జరిగిన సమావేశంలో గ్రామ పెద్దలంతా జూన్ నెల 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జరగబోవు సంబరాల కోసం 31 మంది కమిటీ సభ్యులను ఎంపిక చేశారు. వీరి ఆధ్వర్యంలో కంచమ్మ తల్లి సంబర మహోత్సవ కార్యక్రమం జరుగుతున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

# 19 బస్తాల రేషన్ బియ్యం సీజ్



కంచిలి, జనవరి 7 ప్రభాతవార్త

కంచిలి మండలం అరవసరియాపల్లి గ్రామం వద్ద 19 బస్తాల రేషన్ బియ్యం సీజ్ చేసినట్లు సిఎస్‌డిటి కూర్మారావు తెలిపారు. మంగళవారం ఉదయం విజిలెన్స్ ఎస్సై డివివి సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో బృందం అరవసరియాపల్లి గ్రామం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మూడు చక్రాల ఆటోలో నారాయణబట్టి గ్రామానికి చెందిన అప్పన్న అనే వ్యక్తి అక్రమంగా 19 బస్తాల రేషన్ బియ్యం తరలిస్తున్నారు. వీటిని విజిలెన్స్ సిబ్బంది పట్టుకుని సీఎస్‌డిటీ కూర్మారావుకు అప్పగించి 6ఎ కేసు నమోదు చేశారు. పట్టుకున్న రేషన్ బియ్యాన్ని ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించారు.



సెయింట్ క్లారిటీ 6వ తరగతి విద్యార్థులు హిందీలో ఉత్తమ పరీక్షలు రాసి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు హిందీ ప్రచారసభ వారు సర్టిఫికేట్లును ప్రిన్సిపాల్ బాలకుమార్ ద్వారా అందజేశారు. విద్యార్థులకు ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు అసిరయ్య, సతీష్ పాల్గొన్నారు. ప్రభాతవార్త-జలుమూరు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సోంపేట బ్రాంచ్ (00964), మెయిన్ రోడ్డు, సోంపేట, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532284

**స్వాధీనత ప్రకటన** (రూలు-8(1)) (చర మరియు స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సోంపేట బ్రాంచ్ (కోడ్ - 00964), శ్రీకాకుళం జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత మరియు హామీదారు(లు): 1. మెస్సర్స్ శ్రీ అయ్యప్ప ట్రేడర్స్, ప్రొప్రయిటర్ : శ్రీమతి సీపాన ప్రవంతి,** భర్త: నరసింహరాజు, డి.నెం.4-8, యాక వీధి, కొత్త కమలాపురం, రైల్వే స్టేషన్ దగ్గర, హరిపురం పోస్ట్, మందస మండలం, శ్రీకాకుళం జిల్లా - 532243. **హామీదారులు: 2. శ్రీమతి సీపాన ప్రవంతి,** భర్త : నరసింహరాజు, డి.నెం.4-8, యాక వీధి, కొత్త కమలాపురం, రైల్వే స్టేషన్ దగ్గర, హరిపురం పోస్ట్, మందస మండలం, శ్రీకాకుళం జిల్లా - 532243. **3. శ్రీ సీపాన నరసింహరాజు,** తండ్రి : లేటు దామోదర రావు, డి.నెం.4-8, యాక వీధి, కొత్త కమలాపురం, రైల్వే స్టేషన్ దగ్గర, హరిపురం పోస్ట్, మందస మండలం, శ్రీకాకుళం జిల్లా - 532243. **(A/C.Nos. Cash Credit- 34215052851, FITL- 40378367530)** వారు **తేది.10-10-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.9,18,948.25 పై** (అక్షరాల తొమ్మిది లక్షల పద్దెనిమిది వేల తొమ్మిది వందల నలభై ఎనిమిది రూపాయల ఇరవై ఐదు పైసలు మాత్రమే) + **తేది.11-10-2024** నుండి తదుపరి వడ్డీ, కాస్ట్సు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది. 10-10-2024**న రిజిష్టర్డు పోస్ట్ ద్వారా డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారులు మిగిలిన బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది. 02-01-2025**న నిర్మాణాత్మక స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీత మరియు హామీదారులు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.10-10-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.9,18,948.25 పై** (అక్షరాల తొమ్మిది లక్షల పద్దెనిమిది వేల తొమ్మిది వందల నలభై ఎనిమిది రూపాయల ఇరవై ఐదు పైసలు మాత్రమే) + **తేది.11-10-2024** నుండి వడ్డీ, కాస్ట్సు మరియు ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సోంపేట బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

ఆస్తుల వివరములు

**పార్ట్-1:** హైపోథికేషన్/ ప్లెడ్జ్‌లో ఉన్న ప్రస్తుత మరియు భవిష్యత్తు ప్లాంట్ & మెషినరీ, కంపెనీ యొక్క ప్రస్తుత మరియు భవిష్యత్తులోని మొత్తం గూడ్స్, చరాస్తులు, మరియు ఇతర ఆస్తులు, గూడ్స్ టైటిల్ యొక్క డాక్యుమెంట్స్‌తో సహా మరియు ఇతర ఆస్తులు అనగా బుక్-డెట్స్, రావలసిన బకాయి మొత్తములు, క్లెయిమ్స్, బిల్స్, ఇన్‌వాయిసెస్, డాక్యుమెంట్స్, కాంట్రాక్ట్స్, ఎంగేజ్‌మెంట్స్, సెక్యూరిటీస్, ఇన్వెస్ట్‌మెంట్స్ మరియు హక్కులు.

**పార్ట్-2: ఆస్తి నెం.1:** శ్రీకాకుళం జిల్లా, మందస సబ్ రిజిస్ట్రేషన్ పరిధిలో, మందస మండలం/ తహశీల్, మఖరజోల గ్రామ పంచాయితీ, అలిమెరక గ్రామం వద్ద సర్వే నెం.33/1 లోని 183.33 చ॥గు॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.11 & 12ల ఖాళీ నివాస స్థలం రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.286/2014, తేది.21.05.2014 ప్రకారం శ్రీమతి సీపాన ప్రవంతి, భర్త : నరసింహరాజు గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు :** ఖాళీ ప్లాట్ నెం.10, **దక్షిణం :** నెమలపురి శ్రీధర్ గారి ఖాళీ స్థలం, **పడమర :** లొక్కోడి శ్యామ్ మరియు ఇతరుల ఖాళీ స్థలం, **ఉత్తరం :** రోడ్డు.

**ఆస్తి నెం.2:** శ్రీకాకుళం జిల్లా, మందస సబ్ రిజిస్ట్రేషన్ పరిధిలో, మందస మండలం/ తహశీల్, కుంటికోట గ్రామ పంచాయితీ, కొత్త కమలాపురం గ్రామం, ఏకవీధి వద్ద సర్వే నెం.4/3 లోని 88.88 చ॥గు॥ల ఏరియా విస్తీర్ణంలో నిర్మించిన డోర్ నెం.4-8తో గల ఆర్‌సిసి స్లాబ్‌డ్ ఇల్లు రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1215/2011, తేది.09.12.2011 ప్రకారం శ్రీ సీపాన నరసింహరాజు, తండ్రి : లేటు దామోదరరావు గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు :** సువనపురం రాజు గారి స్లాబ్‌డ్ ఇల్లు, **దక్షిణం :** సీపాన లచ్చయ్య గారి స్లాబ్‌డ్ ఇల్లు, **పడమర :** రాజమార్గం రోడ్డు, **ఉత్తరం :** రాజమార్గం రోడ్డు.

తేది : 02-01-2025

ప్రదేశం : సోంపేట

సం/- అధీకృత అధికారి

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సోంపేట బ్రాంచ్

# 'డ్రింకర్ సాయి' నా స్థానం నిలబెట్టింది

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా డ్రింకర్ సాయి. బ్రాండ్ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మించారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందించారు. గత డిసెంబర్ 27న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చిన డ్రింకర్ సాయి సినిమా యునానమస్‌గా సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. డ్రింకర్ సాయి సినిమా యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్ ఆదరణతో విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రత్యేకప్రదర్శనను మీడియా మిత్రుల కోసం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో డైరెక్టర్ కిరణ్ తిరుమలశెట్టి మాట్లాడుతూ మా డ్రింకర్ సాయి సినిమాను ప్రేక్షకుల నుంచి ఆదరణ దక్కింది. ఫస్ట్ వీక్ సక్సెస్ ఫుల్‌గా కంప్లీట్ చేసుకుని మంచి కలెక్షన్స్‌తో సెకండ్ వీక్ మూవీ రన్ అవుతోంది. నేను అనుకున్న పాయింట్ ప్రేక్షకులకు బాగా రీచ్ అయ్యింది. హీరో ధర్మ, హీరోయిన ఐశ్వర్య తో పాటు ప్రతి క్యారెక్టర్ ను ప్రేక్షకుల ఇష్టపడుతున్నారు. ఈ సినిమాతో దాదాపు 20 మంది కొత్త వాళ్లను ఇంట్రడ్యూస్ చేశాను. మా మూవీ రిజల్ట్ పట్ల ప్రొడ్యూసర్స్ హ్యాపీగా ఉన్నారు. థియేటర్స్‌లో చిన్న సినిమాల పరిస్థితి బాగా లేదు. కానీ మా మూవీకి వసూళ్లు బాగున్నాయంటూ డిస్ట్రిబ్యూటర్స్ చెబుతున్నారు. డ్రింకర్ సాయి మూవీని సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్ అన్నారు. ప్రొడ్యూసర్ బసవరాజు లహరిధర్ మాట్లాడుతూ, డ్రింకర్‌సాయి కమర్షియల్‌గా మంచి సక్సెస్ సాధించింది. ఇప్పటిదాకా 5.75 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ వచ్చాయి. ప్రేక్షకులకు మా మూవీ రీచ్ కావడంతో మీడియా మిత్రులు ఎంతో సపోర్ట్ చేశారు. మా సక్సెస్‌లో భాగమైన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. అన్నారు. డీవోపీ ప్రశాంత్ అంకిరెడ్డి మాట్లాడుతూ, డ్రింకర్ సాయి సినిమాకు వస్తున్న రెస్పాన్స్ సంతోషంగా ఉంది. మా డైరెక్టర్ చెప్పాలనుకున్న కాన్సెప్ట్ ఆడియెన్స్‌కు బాగా రీచ్ అయ్యింది. ఈ సినిమా రిజల్ట్ పట్ల మేమంతా సంతృప్తిగా ఉన్నాం. సెకండ్ వీక్ సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. హీరోధర్మ మాట్లాడుతూ డ్రింకర్ సాయి సినిమాను ఆదరించడం ద్వారా చిత్ర పరిశ్రమలో యువ హీరోగా నాకో స్థానం కల్పించారు ప్రేక్షకులు.



# '1000 వర్డ్స్' ప్రెస్‌మీట్

అరవింద్ కృష్ణ, బిగ్ బాస్ ఫేమ్ దివి, మేఘన శ్రీనివాస్, వినయ్ కీలక పాత్రల్లో విల్లర్ట్ ప్రొడక్షన్ హౌస్ బ్యానర్‌లో '1000 వర్డ్స్' అనే సినిమా రూపొందింది. ఈ సినిమాకు రమణ విల్లర్ట్ నిర్మాతగా వ్యవహరిస్తూనే డైరెక్షన్ చేశారు. కే రవి కృష్ణా రెడ్డి కో ప్రొడ్యూసర్‌గా పని చేశారు. ఈ సినిమాకు డా.సంకల్ప్ కథ, డైలాగ్స్, స్క్రీన్ ప్లే అందించగా.. శివ కృష్ణ సంగీతం అందించారు. సినిమాటోగ్రఫర్‌గా శివ రామ్ చరణ్ పని చేశారు. స్పెషల్‌గా ఈ మూవీని ప్రదర్శించారు. ఈ చిత్రం స్పెషల్ ప్రీమియర్‌కు రేణూ దేశాయ్, ఎస్వీ కృష్ణారెడ్డి, అచ్చి రెడ్డి, మధుర శ్రీధర్, జ్యోతి పూర్వాజ్, సుకు పూర్వాజ్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. స్పెషల్ షోను వీక్షించిన అనంతరం..రేణూ దేశాయ్ మాట్లాడుతూ, రమణ ఫోటో గ్రాఫర్‌గా నాకు తెలుసు. ఆయన ఓ కథ చెప్పాడు. బాగానే అనిపించింది. కానీ ఎలా తీసి ఉంటారా? అని అనుకున్నాను. ఈ మూవీ చూశాక అద్భుతంగా అనిపించింది అన్నారు. ఎస్వీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, 1000 వర్డ్స్ అద్భుతమైన చిత్రం. అందరినీ కంటతడి పెట్టించారు. ఈ చిత్రానికి కచ్చితంగా అవార్డులు వస్తాయి. ప్రతీ ఒక్కరి హృదయాల్ని కుదిపేస్తుంది. చాలా రోజులకు ఓ చక్కటి సినిమాను చూశానని అనిపిస్తుంది అని అన్నారు. హీరో అరవింద్ కృష్ణ మాట్లాడుతూ, 1000 వర్డ్స్ ప్రాజెక్టులో నటించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. రమణతో ఓ సారి ఫోటో షూట్ చేశాను. మీరు ఎప్పుడైనా సినిమా చేస్తే నాకు చెప్పండి సర్ అని అన్నాను. నాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నానని, పాత్రను చక్కగానే పోషించానని అనుకుంటున్నాను అన్నారు.డైరెక్టర్, నిర్మాత రమణ విల్లర్ట్ మాట్లాడుతూ, గత 20 ఏళ్లుగా నేను ఓ మంచి సినిమాను చేయాలని తపిస్తూనే ఉన్నాను. నాకు కథలు రాయడం రాదు. నేను చాలా కథలు వింటూ వచ్చాను. అప్పుడే సంకల్ప్ ఈ కథతో వచ్చారు. ఓ తల్లి బిడ్డను కనేప్పుడు పడే బాధను చెప్పాలని, చూపించాలనే ఈ సినిమాను తీశాం.






# 'సంక్రాంతికి వస్తున్నాం' ట్రైలర్ లాంచ్ ఈవెంట్

విక్టరీ వెంకటేష్, హిట్ మెషీన్ అనిల్ రావిపూడి, సక్సెస్ ఫుల్ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్లాక్ బస్టర్ కాంబినేషన్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్న సంక్రాంతికి వస్తున్నాం విడుదలైన మూడు పాటలు చార్ట్ బస్టర్స్‌గా మారడంతో థియేట్రికల్ ట్రైలర్ కోసం సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా ట్రైలర్‌ను సూపర్‌స్టార్ మహేష్ బాబు లాంచ్ చేశారు. నిజామాబాద్ కలెక్టర్ గ్రౌండ్‌లో భారీగా తరలివచ్చిన అభిమానులు, ప్రేక్షకులు సమక్షంలో ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. ఈ గ్రాండ్ ఈవెంట్‌లో హీరో వెంకటేష్ స్టేజ్‌పై డ్యాన్స్ చేయడం అభిమానులు ఉర్రూతలూగించింది. ఓ ఇన్ఫ్లుయన్స్ వున్న వ్యక్తిని కిడ్నాప్ చేయడం చుట్టూ కథ తిరుగుతుంది, దాని గురించి వార్తలు బయటికి వస్తే ప్రభుత్వమే కూలిపోతుంది. దీనిని నుంచి గట్టెక్కించగల ఎక్స్‌పర్ట్‌ని ప్రభుత్వం ఆశ్రయిస్తుంది. వెంకటేష్ ఎక్స్ పోలీసు, కంప్లీట్ ఫ్యామిలీ మ్యాన్. అతని భార్య భాగ్యం (ఐశ్వర్య రాజేష్)తో ఆనందకరమైన జీవితాన్ని గడుపుతూ వుంటారు. వెంకటేష్ మాజీ ప్రియురాలు, పోలీసుగా ఉన్న మీనాక్షిచౌదరి కిడ్నాప్ కేసును ఛేదించడంలో సహాయం కోసం అతనిని సంప్రదించడంతో వారి ప్రశాంత జీవితానికి ఇబ్బంది కలుగుతుంది. వెంకటేష్ మిషన్‌ను చేపట్టడానికి అంగీకరిస్తాడు, అయితే భాగ్యం సపోర్ట్‌తో అతను ఆపరేషన్‌లో భాగం కావాలని పట్టుబటతాడు. దర్శకుడు అనిల్ రావిపూడి తన గత చిత్రం భగవంత్ కేసరిలో విలక్షణమైన ఎంటర్‌టైనర్‌తో ఆకట్టుకున్నాడు. సంక్రాంతికి వస్తున్నాంతో మరో సరికొత్త అనుభూతిని అందించారు. ట్రైలర్‌లో సూచించినట్లుగా ఈ చిత్రం ట్విస్ట్‌లు, థ్రిల్స్, యాక్షన్ డ్రామాను బ్లెండ్ చేస్తుంది. వెంకటేష్ ఎలక్ట్రిఫైయింగ్ పెర్ఫార్మెన్స్ అందించారు, కామెడీ, ఫ్యామిలీ డైనమిక్స్, హైఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్‌లలో ఆదరగొట్టారు. ఐశ్వర్య రాజేష్ ఆదర్శ భార్యగా ఆకట్టుకుంది, మీనాక్షిచౌదరి వెంకటేష్ మాజీ ప్రేయసిగా, టఫ్ పోలీసుగా కథాంశానికి డెప్త్ జోడించారు. ఈ ట్రై యాంగిల్ రిలేషన్ కథకు ఆసక్తికరమైన డైనమిక్‌ని తెస్తుంది. ట్రైలర్ ఫన్, యాక్షన్, సస్పెన్స్, ఫ్యామిలీ డ్రామా పర్ఫెక్ట్ మిక్స్. సాంకేతికంగా, విజువల్స్ అద్భుతంగా వుంది, సమీర్ రెడ్డి అసాధారణమైన సినిమాటోగ్రఫీ, భీమ్స్ సిసిరోలియో పవర్ ఫుల్ స్కోర్‌తో కట్టిపడేశారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ప్రొడక్షన్ వాల్యూస్ అత్యున్నతంగా వున్నాయి. దిల్‌రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎ.ఎస్.ప్రకాష్ ప్రొడక్షన్ డిజైన్‌ను నిర్వహిస్తుండగా, తమ్మిరాజు ఎడిటర్‌గా పనిచేస్తున్నారు, స్క్రీన్‌ప్లేను ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ. యాక్షన్ సన్నివేశాలకు రియల్ సతీష్ కొరియోగ్రఫీ అందించారు. సంక్రాంతికి వస్తున్నాం సంక్రాంతికి పర్ఫెక్ట్ ఛాయిస్, పండుగ సీజన్‌లో ఫ్యామిలీ ఆడియన్స్ ఆరోగ్యకరమైన వినోదాన్ని అందిస్తుంది. ఈచిత్రం జనవరి14, 2025న సంక్రాంతికి విడుదల కానుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మీ అందరినీ చూస్తుం టే చాలా ఆనందంగా వుందన్నారు.



# 'కింగ్‌స్టన్' ఫస్ట్ లుక్

నేషనల్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్, ట్యాలెంటెడ్ యాక్టర్ జివి ప్రకాష్ కుమార్ కంటెంట్‌బేస్డ్ మూవీ కింగ్‌స్టన్‌లో హీరోగా నటిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ని స్టార్ హీరో శివకార్తికేయన్ లాంచ్ చేశారు. ఫస్ట్ లుక్ సినిమాపై క్యూరియాసిటీని పెంచింది. జీ స్టూడియోస్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ఉమేష్ కెఆర్ బన్సాల్ మాట్లాడుతూ, ప్రేక్షకులకు ప్రత్యేకమైన, ఆకట్టుకునే కథలను అందించడంలో మా నిబద్ధతకు కింగ్‌స్టన్ నిదర్శనం. జివి ప్రకాష్‌కుమార్ అద్భుతమైన ప్రతిభ, విజన్ గల టీంతో, ఈ ఫాంటసీ అడ్వంచర్ సముద్రపు నేపథ్యాలు వీక్షకులను ఆకట్టుకునేలా వుంటుంది అన్నారు. కొత్త దర్శకుడు కమల్ ప్రకాష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో జివి ప్రకాష్, దివ్య భారతి లీడ్ రోల్స్ పోషించారు, ఇందులో 'మెర్కు తొడార్చి మలై' ఫేమ్ ఆంటోని, చేతన్, కుమారవేల్, సాబు మోహన్‌లతో పాటు పలువురు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గోకుల్ బెనోయ్ సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ చిత్రానికి జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ధివేక్ ఈచిత్రానికి డైలాగ్స్ రాశారు. ఎడిటింగ్ పనులను శాన్ లోకేష్ పర్యవేక్షిస్తుండగా, ఆర్ట్ డైరెక్టర్‌గా ఎస్.ఎస్.మూర్తి పని చేస్తున్నారు. హారర్ అడ్వెంచర్ జానర్‌కి చెందిన ఈ చిత్రానికి దిలీప్ సుబ్బరాయన్ మైండ్ బ్లోయింగ్ యాక్షన్ సీక్వెన్స్‌లకు కొరియోగ్రఫీ చేశారు, దీనిని జీ స్టూడియోస్, పారలల్ యూనివర్స్ పెద్ద కాన్వాస్‌పై నిర్మించాయి. దినేష్ గుణ క్రియేటివ్ ప్రొడ్యూసర్ జివి ప్రకాష్ కుమార్ కింగ్‌స్టన్‌లో అనేక ప్రత్యేక అంశాలలో పాలుపంచుకున్నారు. ప్యారలల్ యూనివర్స్ పిక్చర్స్ బ్యానర్ పేరుతో ఈ సినిమాతో నిర్మాతగా తన ప్రయాణాన్ని ప్రారంభించాడు. ఇది నటుడిగా అతని 25వ చిత్రం. ఇంకా, ప్రముఖ నిర్మాణ సంస్థలలో ఒకటైన జీ స్టూడియోస్‌తో అతని సహకారం అంచనాలను పెంచింది. ఈ సినిమా టీజర్‌ను జనవరి 9న విడుదల చేయనున్నట్టు నిర్మాతలు తెలియజేశారు.



# 'గేమ్ ఛేంజర్'లో బెస్ట్ క్యారెక్టర్ చేశా: అంజలి

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ మూవీ జనవరి 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. ఈ క్రమంలో చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా అంజలి మీడియాతో ముచ్చటించారు. ఆమె చెప్పిన విశేషాలివే..

**సంక్రాంతికి మీ రెండు చిత్రాలు వస్తున్నాయి? దాని గురించి చెప్పండి?**

ఏ యాక్టర్‌కి అయినా సరే సంక్రాంతికి సినిమా వస్తుందంటే ఆనందంగా ఉంటుంది. తెలుగులో గేమ్ చేంజర్, తమిళంలో విశాల్ చిత్రం రాబోతోంది. ఈ రెండు చిత్రాలకు మంచి రెస్పాన్స్ వస్తుందని ఆశిస్తున్నాను.

**గేమ్ ఛేంజర్‌లో మీ కారెక్టర్ గురించి చెప్పండి?**

గేమ్ చేంజర్‌లో నా పాత్ర పేరు పార్వతి. మా అమ్మ పేరు కూడా పార్వతి. శంకర్ కథ చెప్పినప్పుడు.. కారెక్టర్ పేరు చెప్పినప్పుడు మా అమ్మే గుర్తుకు వచ్చారు.

**మీ పాత్ర కోసం మీరు చేసుకున్న ప్రిపరేషన్స్ ఏంటి?**

పార్వతి పాత్ర కోసం నేనేమీ ప్రత్యేకంగా ప్రిపేర్ అవ్వలేదు. నా పాత్రలో సస్పెన్స్, ట్విస్ట్ ఉంటుందని శంకర్ ఆల్రెడీ చెప్పారు. కాబట్టి ఇంకా నేను ఆ కారెక్టర్ గురించి ఎక్కువగా చెప్పకూడదు. అది థియేటర్‌లో ఆడియెన్స్ చూసినప్పుడు చాలా ఫ్రెష్‌గా ఉంటుంది. సెట్స్ నుంచి వచ్చినా కూడా ఈ పాత్ర చాలా రోజులు నన్ను వెంటాడుతూనే వచ్చింది. నా కెరీర్‌లో ఇదే బెస్ట్ కారెక్టర్.

**మీ పాత్రకు నేషనల్ అవార్డు వస్తుందని అంతా అంటున్నారు?**

నేను కూడా కథ విన్నప్పుడు అలానే అనుకున్నాను. నాక్కూడా అలానే అనిపించింది. అంతా అంటున్నట్టుగా అదే నిజమైతే అంతకంటే గొప్ప విషయం, సక్సెస్ ఇంకేం ఉంటుంది. ఆ దేవుడి దయ వల్ల అది నిజం కావాలి.

**ఈ పాత్రను పోషించడంలో మీకు ఎదురైన సవాళ్లు ఏంటి?**

బయటే జరిగే సంఘటనలు, ఎదురైన అనుభవాల నుంచే ఏ యాక్టర్ అయినా కూడా తెరపై నటించేందుకు ప్రయత్నిస్తుంటారు. కానీ



ఈ సినిమాలోని కారెక్టర్, ఆ బ్యాక్ డ్రాప్ చాలా కొత్తది. నాకు ఇలాంటి ఘటనలు, మనుషులు ఎప్పుడూ ఎదురు కాలేదు. చాలా కొత్తగా అనిపించింది.

# ఏప్రిల్ 10న 'గుడ్ బ్యాడ్ అగ్లీ'

ప్రముఖ పాన్‌ఇండియా నిర్మాణ సంస్థల్లో ఒకటైన మైత్రీ మూవీ మేకర్స్, కోలీవుడ్ సూపర్ స్టార్ అజిత్ కుమార్‌తో వారి అప్ కమింగ్ మల్టీ లింగ్వెల్ వెంచర్ గుడ్ బ్యాడ్ అగ్లీని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించిన ఈ హైప్రొఫైల్ ప్రాజెక్ట్ ఇప్పటికే పోస్టర్‌లతో అభిమానులతో పాటు సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. మైత్రీ మూవీ మేకర్స్ తమిళ చిత్రసీమలోకి ప్రవేశిస్తున్నందున, ఈ స్టార్‌స్టడెడ్ ప్రాజెక్ట్ కోసం అంచనాలు భారీగా ఉన్నాయి, ఇది గ్రిప్పింగ్ యాక్షన్, ఆకట్టుకునే డ్రామా బ్లెండ్‌గా వుంటుంది. అజిత్‌ని క్రేజీ అవతార్‌లో చూడటానికి అభిమానులు ఎదురుచూస్తున్నారు. మేకర్స్ సినిమా రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ఏప్రిల్ 10, 2025న విడుదలవుతున్న ఈ చిత్రం వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా నిలిచింది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో, అజిత్ సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లో అదరగొట్టారు. చేతిలో తుపాకీతో సోఫాలో కూర్చున్న అతను, ఇంటెన్సిటీ, సస్పెన్స్‌తో కూడిన పెర్ఫార్మెన్స్ అందిస్తానని హామీ ఇచ్చారు. మార్క్ ఆంటోని విజయం తర్వాత, స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్‌లను రూపొందించడంలో నైపుణ్యం కలిగిన దర్శకుడు అధిక్ రవిచంద్రన్, అజిత్ కుమార్‌ను మల్టీ లేయర్డ్ పాత్రలో చూపించబోతున్నారు. ఈ చిత్రంలో త్రిష కృష్ణన్ ఫీమేల్ లీడ్‌గా నటిస్తున్నారు.ప్రభు, ప్రసన్న, అర్జున్ దాస్ సునీల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. నవీన్ యెర్నేని, వై రవి శంకర్ హై బజెట్ తోనిర్మిస్తున్న గుడ్ బ్యాడ్ అగ్లీ భారతీయ చలనచిత్రంలో ఒక మైలు రాయి చిత్రంగా నిలుస్తుందని హామీ ఇచ్చింది. ఈ చిత్రానికి జి.వి.ప్రకాష్ కుమార్ సౌండ్ ట్రాక్ అందించగా, అభినందన్ రామానుజం సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు.ఎడిటింగ్‌ను విజయ్ వేలుకుట్టి నిర్వహిస్తుండగా, ప్రొడక్షన్ డిజైన్‌ను జి ఎం శేఖర్ పర్యవేక్షిస్తున్నారు. మేకర్స్ విడుదల తేదీని ప్రకటించినందున, త్వరలో ప్రమోషన్స్‌ని కిక్ స్టార్ట్ చేస్తారు. తారాగణం: అజిత్ కుమార్, త్రిష కృష్ణన్, ప్రభు, ప్రసన్న, అర్జున్ దాస్, సునీల్ సాంకేతిక సిబ్బంది, రచన, దర్శకత్వం: అధిక్ రవిచంద్రన్, సంగీతం: జివి ప్రకాష్ కుమార్ ఎడిటర్: విజయ్ వేలుకుట్టి, ప్రొడక్షన్ డిజైనర్: జి ఎం శేఖర్, స్టంట్స్: సుప్రీం సుందర్, కలోయన్ వోడెనిచరోవ్, స్టైలిస్ట్: అనువర్ధన్/ రాజేష్‌కమర్పు.




# 'గాలి ఊయలలో' ఫస్ట్ సింగిల్

ఫాంటసీ హారర్ థ్రిల్లర్ విజువల్ మాస్టర్ పీస్ అగాతియా ఫస్ట్ సింగిల్ గాలి ఊయలలో రిలీజ్ చేశారు మేకర్స్. ఇది సంగీత, సినీ ప్రేమికులకు మరపురాని అనుభూతిని కలిగిస్తుంది. మాస్ట్రో యువన్ శంకర్ రాజా స్వరపరిచిన ఈ ట్రాక్ అద్భుతమైన విజువల్స్‌తో పాటు 2025లో బిగ్గెస్ట్ చిత్రాలలో ఒకటిగా నిలుస్తుందని వాగ్దానంచేసే మెలోడీలను బ్లెండ్ చేసింది. గాలి ఊయలల్లో మిస్టరీ, ఎమోషన్స్ ఎసెన్స్‌ని అందిస్తోంది. ఇళయరాజా సిగ్నేచర్ పియానో పీస్‌తో ప్రారంభమైన ఈ పాట, మరుపురాని అనుభూతిని అందిస్తూ, ఒక సోల్ ఫుల్ మెలోడీగా అలరిస్తోంది. యువన్ శంకర్ రాజా, మెలోడీలలో మాస్టర్, శ్రోతలను లోతుగా ఆకట్టుకునే పాటని రూపొందించారు. శ్రీధర్ మాస్టర్ కొరియోగ్రఫీ, దీపక్ కుమార్ పాడి అందించిన ఉత్కంఠభరితమైన సినిమాటోగ్రఫీ ఈ పాటను విజువల్ ట్రీట్‌గా నిలిపాయి. దర్శకుడు, పాటల రచయిత పా.విజయ్ మాట్లాడుతూ ఈ పాట కేవలం మెలోడీ కాదు ఇది ఒక ప్రయాణం. ఇది ఇళయరాజామ బీథోవెన్‌ల ప్రతిభను కలిగి ఉండాలని నేను కోరుకున్నాను. నేను ఈ ఐడియాను యువన్‌కి అందించగా, అతను కేవలం 10 నిమిషాల్లో మ్యాజిక్ సృష్టించాడు. ఇది టైమ్‌లెస్ ట్యూన్‌లు, మోడ్రన్ సెన్సి బిలిటీల సమ్మేళనం అన్నారు. యువన్ శంకర్ రాజా తన అనుభవం గురించి చెబుతూ.. పా.విజయ్‌తో కలిసి పని చేయడం ఎప్పుడూ ప్రత్యేకమే. మేము కలిసి 300 పాటలకు పైగా పని చేసాము. గాలి ఊయలలో మా నాన్నగారి పియానో పీస్, బీథోవెన్ ట్యూన్‌ను చేర్చడం గురించి అతను చెప్పినప్పుడు, నేను థ్రిల్ అయ్యాను. ఇది నా అత్యుత్తమ మెలోడీలలో ఒకటి అని నేను నిజంగా నమ్ముతున్నాను అన్నారు. వేల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ ఛైర్మన్ డాక్టర్. ఇషారి కె.గణేష్ తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. అఘటియా ఒక ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్, ప్రతి అంశం ప్రపంచ స్థాయి అనుభవాన్ని అందించేలా జాగ్రత్తగా రూపొందించబడింది. గాలి ఊయలలో ఈ ప్రాజెక్ట్ బిగ్ ఎసెట్ యువన్ అసాధారణమైన సంగీతం ప్రత్యేక ఆకర్షణ. ఈ పాట ఈ సినిమా నిర్మాణంలో ఉన్న అంకిత భావం, అభిరుచికి నిదర్శనం.



# 'హత్య' ఫస్ట్ లుక్ విడుదల

మహాకాళ్ పిక్చర్స్ పై ఎస్ ప్రశాంత్ రెడ్డి నిర్మాణంలో శ్రీ విద్యా బసవ తెరకెక్కిస్తున్న 'హత్య' ఫస్ట్ లుక్ విడుదల ప్రస్తుతం థ్రిల్లర్ జానర్ చిత్రాలకు మంచి డిమాండ్ ఉందన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే 'మధ' అంటూ సైకలాజికల్ థ్రిల్లర్‌తో అందరినీ మెప్పించిన శ్రీ విద్యా బసవ 'హత్య' అనే మరో థ్రిల్లర్ మూవీతో రానున్నారు. ఈ సినిమాను మహాకాల్ పిక్చర్స్ పతాకంపై ఎస్ ప్రశాంత్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ధన్య బాలకృష్ణ, పూజా రామచంద్రన్, రవి వర్మ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో రవి వర్మ కనిపిస్తున్న తీరు.. రక్తంతో కనిపిస్తున్న ఈ పోస్టర్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచుతోంది. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఈ థ్రిల్లర్ మూవీ రాబోతోన్నట్టుగా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చూస్తే అర్థం అవుతోంది. ఈ చిత్రానికి అభిరాజ్ రాజేంద్రన్ నాయర్ సినిమాటోగ్రఫర్‌గా, నరేష్ కుమారన్ పి సంగీత దర్శకుడిగా పని చేస్తున్నారు. అనిల్ కుమార్ పి ఈచిత్రానికి ఎడిటర్‌గా, ఎస్ ప్రశాంత్ రెడ్డి ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించి మరిన్ని అప్డేట్లు ఇవ్వనున్నట్టుగా టీం ప్రకటించింది. నటీనటులు: ధన్య బాలకృష్ణ, రవివర్మ, పూజా రామచంద్రన్ తదితరులు సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: శ్రీ విద్యా బసవా నిర్మాత: ఎస్ ప్రశాంత్ రెడ్డి డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: అభిరాజ్ రాజేంద్రన్ నాయర్ సంగీత దర్శకుడు: నరేష్ కుమారన్ పి ఎడిటర్: అనిల్ కుమార్ పి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్ శ్రీకాంత్ రెడ్డి ఆర్ట్ డైరెక్టర్: ఎస్ ప్రశాంత్ రెడ్డి సౌండ్ డిజైన్: సింక్ సినిమా సచిన్ సుధాకరన్, హరిహరన్ సౌండ్ మిక్స్: అరవింద్ మీనన్.



08-01pg10exHMNWJQEBPRCKLT.qxd:08-01pg10exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 7:02 AM Page 1




Government of India





# భారతదేశ ఆర్థిక వృద్ధి
## ఇంజిన్‌గా ఆంధ్రప్రదేశ్

**రూ॥ 2 లక్షల కోట్ల పైగా విలువైన**

**ఇంధనం, రైల్వే, రోడ్లు, ఫార్మాస్యూటికల్స్ & ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్‌ల శంకుస్థాపన, ప్రారంభోత్సవం మరియు దేశానికి అంకితం చేయనున్న**

గౌరవ భారత ప్రధాన మంత్రి

## శ్రీ నరేంద్ర మోదీ

**బుధవారం, 8 జనవరి, 2025 | సా. గం॥ 17:30 | విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్**

### శంకుస్థాపన

ఎన్‌టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ గ్రీన్ హైడ్రోజన్ హబ్, పూడిమడక
ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ హైడ్రోజన్ పర్యావరణానికి కేంద్రంగా ఏర్పరుచుకుంటూ, సుస్థిర పరిశ్రమల వృద్ధిని ప్రోత్సహించడం

సౌత్ కోస్ట్ రైల్వే (ఎస్‌సీఓఆర్) ప్రధాన కార్యాలయం
ఆంధ్రప్రదేశ్ మరియు పొరుగు రాష్ట్రాలకు కేంద్రీకృత పరిపాలనతో మెరుగైన రైల్వే ఇన్ఫ్రా

రైల్వే లైన్ల డబ్లింగ్ - 3 ప్రాజెక్ట్‌లు - మొత్తం 465 కి.మీ.
రైల్వే లైన్ల నిర్మాణం - 3 ప్రాజెక్ట్‌లు - మొత్తం 48 కి.మీ.
రోడ్డు విస్తరణ 2-లేన్ & 4-లేన్ - 7 ప్రాజెక్ట్‌లు - మొత్తం 294 కి.మీ.
గ్రీన్‌ఫీల్డ్ బైపాస్ నిర్మాణం - 3 ప్రాజెక్ట్‌లు - మొత్తం 26 కి.మీ.
ఆంధ్రప్రదేశ్ మరియు పొరుగు రాష్ట్రాల్లో ప్రాంతీయ అనుసంధానానికి ప్రోత్సాహం

నక్కపల్లి, అనకాపల్లి వద్ద బల్క్ డ్రగ్ పార్క్ అభివృద్ధి
సరసమైన, అధిక నాణ్యత గల మందులను అందించడం మరియు ఈ రంగంలో భారతదేశాన్ని స్వావలంబనగా మార్చడం

కృష్ణపట్నం ఇండస్ట్రియల్ ఏరియా - క్రిస్ సిటీ
ఉపాధి అవకాశాలు మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా ప్రాంతీయ ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం

### ప్రారంభోత్సవం

రోడ్డు విస్తరణ 2-లేన్ & 4-లేన్ - 5 ప్రాజెక్ట్‌లు - మొత్తం 210 కి.మీ.
గ్రీన్‌ఫీల్డ్ బైపాస్ నిర్మాణం - 2 ప్రాజెక్ట్‌లు - మొత్తం 24 కి.మీ.

### దేశానికి అంకితం

రైల్వే లైన్ల డబ్లింగ్ - 3 ప్రాజెక్ట్‌లు - మొత్తం 323 కి.మీ.

బలమైన ప్రాంతీయ అనుసంధానం | సామాజిక ఆర్థిక అభివృద్ధి పెంపొందించడం | యువతకు ఉపాధి కల్పన

### గౌరవప్రదమైన వీరి సమక్షంలో

**శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్**
గవర్నర్, ఆంధ్రప్రదేశ్

**శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు**
ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్

**శ్రీ కె. పవన్ కళ్యాణ్**
ఉప ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్

**శ్రీ నితిన్ జైరామ్ గడ్కరీ**
కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి

**శ్రీ జగత్ ప్రకాష్ నడ్డా**
కేంద్ర రసాయనాలు, ఎరువులు, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి

**శ్రీ మనోహర్ లాల్**
కేంద్ర విద్యుత్, హౌసింగ్ మరియు అర్బన్ అఫైర్స్ మంత్రి

**శ్రీ పీయూష్ గోయల్**
కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రి

**శ్రీ ప్రహ్లాద్ జోషి**
కేంద్ర నూతన పునరుత్పాదక ఇంధన, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ మంత్రి

**శ్రీ అశ్విని వైష్ణవ్**
కేంద్ర రైల్వే, సమాచార, బ్రాడ్‌కాస్టింగ్, ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి

**శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు**
కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి

**డా. చంద్ర శేఖర్ పెమ్మసాని**
కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు సమాచార ప్రసారాల శాఖ సహాయ మంత్రి

**శ్రీ భూపతిరాజు శ్రీనివాస వర్మ**
కేంద్ర భారీ పరిశ్రమలు మరియు ఉక్కు శాఖ సహాయ మంత్రి

DD NEWS DD న్యూస్ లో ప్రత్యక్ష ప్రసారం వీక్షించండి


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.